ANN తెలుగు

Follow: @ANNTELUGU

22-03-2025

# మహా పత్రిక

శనివారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 110 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



## చెన్నైకు ఏడుగురు ముఖ్యమంత్రులు

### సీఎం రేవంత్ రెడ్డికి ఘనస్వాగతం

డీలిమిటేషన్ అంశంపై సౌత్ నగారా

స్టాలిన్ ఆధ్వర్యంలో దక్షిణ రాష్ట్రాల ఐక్యత భేటీ

**మహా:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి డీలిమిటేషన్ అంశంపై చర్చించేందుకు తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఆధ్వర్యంలో జరిగే అఖిలపక్ష సమావేశంలో పాల్గొనడానికి చెన్నై వెళ్లారు. చెన్నైలో సీఎం రేవంత్ రెడ్డిని ఘనంగా స్వాగతించారు. మిగతా 2లో

టాప్ న్యూస్

### ఫ్యూచర్ సిటీలో తైవాన్ పారిశ్రామిక పార్క్

- రూ.2వేల కోట్ల పెట్టుబడికి ఎలీజియన్స్ గ్రూప్ రెడీ
- ఫలించిన ఐటీమంత్రి శ్రీధర్ బాబు కృషి
- తైవాన్ రాజధాని తైపీలో రాష్ట్ర ప్రతినిధి బృందం

02

### చేతినిండా సంపాదిస్తున్నారు

- ఇంకా ఎందుకీ పాడుపని
- సినీనటులపై సీపీఐ నారాయణ ఫైర్

03

### శ్యామలకు షాక్

- విచారణకు ఓకే
- హై కోర్టు కీలక ఆదేశాలు

02

# ఉగాది నుండి సన్నబియ్యం



### ఉత్తమ్ ఇలాకాలో ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి

### రేషన్ షాపుల్లో ఇక సూపర్ ఫైన్ బియ్యం పంపిణీ

### అదేరోజు మఠంపల్లి పంచాంగశ్రవణంలో పాల్గొననున్న సీఎం

తెలంగాణ రాష్ట్రంలోని తెల్ల రేషన్ కార్డు దారులకు ప్రభుత్వం పండుగ కానుక ప్రకటించింది. ఉగాది నుంచి రేషన్ షాపులలో సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు శుభవార్త చెప్పింది. ఉగాది రోజున హుజూర్ నగర్ నియోజకవర్గంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఉగాది రోజు ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీసమేతంగా మటంపల్లి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో పూజ అనంతరం సన్నబియ్యం పంపిణీ ప్రారంభిస్తారు. మటంపల్లి ఆలయంలో పంచాంగ శ్రావణ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు. కాగా రాష్ట్రంలోని అన్ని రేషన్ షాపుల్లో ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీని చేస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. - మహా, హైదరాబాద్

వివరాలు 2లో



## సీఎం రేవంత్ రెడ్డితో హరీష్ రావు భేటీ

### అరగంట పాటు చర్చలు

పొలిటికల్ సర్కిల్స్ లో హాట్ టాపిక్.. పెండింగ్ పనుల కోసం కలిశాం హరీష్

**హైదరాబాద్, మహా:** సీఎం రేవంత్‌రెడ్డితో మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు భేటీ అయ్యారు. ఆయన వెంట పద్మారావు, మాజీ మంత్రి మల్లారెడ్డి ఉన్నారు. సీఎంతో అరగంటకు పైగా హరీష్‌రావు మాట్లాడారు. నియోజకవర్గాల్లో ప్రొటోకాల్ పాటించడం లేదని ఫిర్యాదు చేసినట్లు సమాచారం. నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ఎదురవుతున్న ఇబ్బందులను సీఎంకు వివరించారు. సీఎంతో హరీష్ రావు భేటీ కావడం రాజకీయవర్గాల్లో సంచలనానికి దారితీసింది. మిగతా 3లో

## రేవంత్ - హరీష్ రావు మధ్య రహస్య ఒప్పందం

బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వరరెడ్డి విమర్శలు

వివరాలు 3లో

## మజా షురూ

### మరికొద్దిగంటల్లో ఐపీఎల్ 2025

ఈడెన్ లో డాన్ ఎవరు?

**మహా:** మరికొద్ది గంటల్లో ఐపీఎల్ 2025 సీజన్ ప్రారంభం కాబోతోంది. శనివారం సాయంత్రం కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరిగే వేడుకలతో ఐపీఎల్ 2025 అట్టహాసంగా క్రికెట్ మజా ఆరంభం కాబోతోంది. శ్రేయా ఘోషల్, కరణ్ ఔజ్లా, నటి దిశా పటానీ ప్రదర్శనలతో అభిమానులకు ఫుల్ మజా ఇవ్వబోతున్నారు. ఆ తర్వాత డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్ రైడర్స్‌తో బెంగళూరు రాయల్ ఛాలెంజర్స్ జట్టు తలపడబోతోంది. ఈ రెండు జట్లు కలిసి ఓ సీజన్ తొలి మ్యాచ్ ఆడడం ఇదే ప్రథమం. కేకేఆర్‌కు అజింక్య రహానే నాయకత్వం వహిస్తుండగా, ఆర్సీబీకి రజిత్ పటీదార్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు.

### టుడే ఐపీఎల్ మ్యాచ్

డే-1/ మ్యాచ్-1

కోల్‌కత్తా నైట్ రైడర్స్

X

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు


సమయం: రాత్రి 7.30 ని.

## హరీష్ x భట్టి

### అసెంబ్లీలో రచ్చరచ్చ

భట్టి బడ్జెట్.. ఒట్టి బడ్జెటే హరీష్ రావు

బీఆర్ఎస్ వల్ల ఒక జనరేషన్ ఖతం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్, మహా:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో బడ్జెట్‌పై చర్చ తొలిరోజు హాట్ హాట్ గా సాగింది. మాజీమంత్రి హరీష్ రావు, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మధ్య మాటలతూటాలు పేలాయి. ఇది ఒట్టి బడ్జెట్ అని హరీష్ రావు అంటే.. తమది హామీలు నెరవేర్చిన గట్టి బడ్జెట్ అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బదులిచ్చారు. బీఆర్ఎస్ వల్ల ఒక జనరేషన్ నాశనం అయిందన్నారు. బడ్జెట్ పై చర్చలో భాగంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ... శాసనసభకు బడ్జెట్ చాలా ముఖ్యమన్నారు. సభలో బడ్జెట్ ఆమోదం ముఖ్యమైన కార్యక్రమమని తెలిపారు. ప్రభుత్వానికి సహనశీలత, ఓపిక ఉండాలన్నారు. ప్రసంగం మధ్యలో మంత్రులు జోక్యం చేసుకోకుండా చూడాలని కోరారు. సభలో ఏం మాట్లాడాలో చెబితే అదే మాట్లాడతామన్నారు. మిగతా 2లో

## తెలంగాణ పరువు తీసిందెవరు?

### కవితపై సీతక్క ఫైర్.. కరప్షన్‌కి కేరాఫ్ అడ్రస్ బీఆర్ఎస్



**హైదరాబాద్, మహా:** సీఎం రాష్ట్రం పరువు తీస్తున్నారంటూ శాసనమండలిలో కవిత చేసిన వ్యాఖ్యలపై మంత్రి సీతక్క ఘాటుగా స్పందించారు. మీ కుటుంబమే పరువు తీసిందంటూ కవితపై మండిపడ్డారు. మాకు ఢిల్లీ వ్యాపారాలు తెలియవు. ఢిల్లీ వ్యాపారాలతో రాష్ట్రం పరువు తీసింది.. మీ కుటుంబమే.. కాంగ్రెస్ పార్టీది త్యాగాల చరిత్ర. కరప్షన్‌కి కేరాఫ్ అడ్రస్ బీఆర్ఎస్.. మహిళలకు అడుగడుగున అన్యాయం చేసింది బీఆర్ఎస్సే'' అంటూ సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. ''మొదటి ఐదు సంవత్సరాల్లో మంత్రి పదవిలో మహిళలు లేరు. మహిళా కమిషన్‌కి సభ్యులు లేరు. మహిళలు పొదుపు చేసుకున్న రూ.1800 కోట్ల అభయ హస్తం నిధులు ఇవ్వలేదు. మిగతా 2లో

## పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌కు కవిత రిక్వెస్ట్



02



## బాలయ్య షో వల్ల రూ.80 లక్షలు పోగొట్టుకున్నా...

### అన్ స్టాపబుల్‌తో మా జీవితాలు స్టాప్

బాధితుడి ఆవేదన

02

# ఉగాది నుండి సన్నబియ్యం



హైదరాబాద్, మహా: తెలంగాణ రాష్ట్రంలోని తెల్ల రేషన్ కార్డు దారులకు ప్రభుత్వం పండుగ కానుక ప్రకటించింది. ఉగాది నుంచి రేషన్ షాపులలో సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు శుభవార్త చెప్పింది. ఉగాది రోజున హుజూర్ నగర్ నియోజకవర్గంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఉగాది రోజు ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీసమేతంగా మటంపల్లి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో పూజ అనంతరం సన్నబియ్యం పంపిణీ ప్రారంభిస్తారు. మటంపల్లి ఆలయంలో పంచాంగ శ్రావణ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు. కాగా రాష్ట్రంలోని అన్ని రేషన్ షాపుల్లో ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీని చేస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీని మటంపల్లి లో నే సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించేలా ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. ఇందుకోసం స్థల ఎంపికకు చర్యలు తీసుకున్నామని, అన్ని వివరాలను త్వరలోనే అధికారికంగా ప్రకటిస్తామని చెప్పారు.

## సన్నబియ్యానికి డిమాండ్

రాష్ట్రంలోని పేద, దిగువ మధ్య తరగతి వర్గాల కోసం చారిత్రక నిర్ణయం తీసుకునే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రాష్ట్రంలో ఆహార భద్రత కార్డులు కలిగిన ప్రతి ఒక్కరికీ ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు ప్రకటించింది. కుటుంబంలో ఎంత మంది ఉంటే ఒకొక్కరికీ 6 కిలోల చొప్పున అందజేస్తారు. అయితే, ప్రస్తుతం పంపిణీ చేస్తున్న దొడ్డు బియ్యం తినడానికి అనువుగా ఉండడం లేదు. రేషన్‌కార్డుదారుల్లో దాదాపు 85 శాతం మంది ఆ బియ్యాన్ని కిలోకు రూ.10 చొప్పున బహిరంగ మార్కెట్ లో అమ్ముకుని, సన్న బియ్యం కొనుక్కుంటున్నారు. ఆ బియ్యాన్ని మరింతగా పాలిష్ చేసి, సన్న బియ్యంగా మార్చడం ద్వారా దళారులు భారీగా లాభపడుతున్నారు. దీంతో రేషన్‌కార్డుదారులకు దొడ్డు బియ్యం బదులుగా సన్న బియ్యం ఇస్తే.. నూటికి నూరు శాతం మంది తినడానికి వినియోగించుకుంటారని ప్రభుత్వం భావిస్తోంది. అది కూడా ఉచితంగా ఇస్తే పేదలకు ఉపయోగకరంగా ఉండడంతోపాటు సర్కార్‌కు మంచి పేరు వస్తుందన్న ఆలోచన చేసింది. ఈ నిర్ణయంతో బహిరంగ మార్కెట్ లో మేలిమి రకం సన్న బియ్యం ధరలు సైతం దిగొస్తాయని అంచనా వేస్తోంది. ప్రస్తుత వానాకాలంలో పండిన సూపర్ ఫైన్ బియ్యాన్నే రేషన్ షాపుల్లో పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.





# ఫ్యూచర్ సిటీలో తైవాన్ పారిశ్రామిక పార్క్

**రూ.2వేల కోట్ల పెట్టుబడికి ఎలీజియన్స్ గ్రూప్ రెడీ**

**ఫలించిన ఐటీమంత్రి శ్రీధర్ బాబు కృషి**

**తైవాన్ రాజధాని తైపీలో రాష్ట్ర ప్రతినిధి బృందం**

హైదరాబాద్, మహా: తైవాన్‌కు చెందిన అగ్రశ్రేణి పారిశ్రామికవేత్తల సమూహం (ఎలీజియన్స్ గ్రూప్) హైదరాబాద్ నగరంలోని ఫ్యూచర్ సిటీలో రూ.2,000 కోట్ల భారీ పెట్టుబడితో మొట్టమొదటి ప్రపంచస్థాయి సాంకేతిక, పారిశ్రామిక పార్క్ (ఐటీఐపీ)ను ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చింది. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు నిర్దిష్ట కార్యాచరణతో రాష్ట్ర ప్రతినిధి బృందం ప్రస్తుతం తైవాన్ రాజధాని తైపీలో పర్యటిస్తోంది. పెట్టుబడులతో ఫ్యూచర్ సిటీకి ఊతం లభిస్తోంది.

**పెట్టుబడులు పెట్టేందుకు అవగాహన ఒప్పందాలు**

తైవాన్‌భారత ఆర్థిక సంబంధాల పురోగతి కార్యక్రమంలో భాగంగా గురువారం 11 సంస్థలు హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. 'ఐటీఐపీకి రాష్ట్ర ప్రభుత్వం కొంగరకలాన్‌లోని ఎలక్ట్రానిక్స్ పార్కులో ఇప్పటికే 15 ఎకరాల స్థలాన్ని కేటాయించింది. పూర్తి స్థాయిలో ఇండస్ట్రీల ఏర్పాటుకు మరో 250 ఎకరాలను కేటాయించాలని తైవాన్ కంపెనీలు అభ్యర్థించాయి. భూ కేటాయింపులు పూర్తయిన వెంటనే పారిశ్రామికవాడ పనులను ప్రారంభిస్తామని తైవాన్ ప్రతినిధులు స్పష్టంచేశారు. 'రానున్న 3 ఏళ్లలో మొదటి దశలో రూ.2,000 కోట్ల పెట్టుబడితో పరిశ్రమల నిర్మాణం పూర్తయి, ఉత్పాదన (ప్రొడక్షన్) ప్రారంభమవుతుంది. ఈ పార్కులో ఎలక్ట్రానిక్స్, సోలార్ సంబంధిత పరికరాలను ఉత్పత్తి చేస్తారు. ఆయా పరిశ్రమలకు యంగ్ ఇండియా స్కిల్స్ వర్సిటీ ద్వారా నిపుణులను అందుబాటులో ఉంచుతామంటూ' మంత్రి శ్రీధర్‌బాబు పంపించిన సందేశాన్ని రాష్ట్ర ఎలక్ట్రానిక్స్ విభాగం డైరెక్టర్ వింగ్ కమాండర్ డా.సూర్యకాంత్ శర్మ తైవాన్ ప్రతినిధులకు వివరించారు.

## తెలంగాణలో అనుకూల పారిశ్రామిక వాతావరణం

తెలంగాణ రాష్ట్రంలో ప్రతిభావంతులైన మానవ వనరుల లభ్యతతోపాటు అత్యంత అనుకూల పారిశ్రామిక వాతావారణం(ఇకో సిస్టం) ఉందని తైవాన్ ప్రతినిధుల గ్రూప్ ఛైర్మన్ సైమోన్ లీ వివరించారు. అక్కడ పనిచేయనున్న తైవాన్ నిపుణుల కోసం 'ఫర్మోసా టౌన్'ను నిర్మిస్తామని ఆయన వెల్లడించారు. త్వరలో తెలంగాణలో పర్యటించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, శ్రీధర్‌బాబులకు మా ప్రణాళికలను వివరిస్తామని తెలిపారు. ఒప్పంద కార్యక్రమంలో తైవాన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధి హో చు-న్సిన్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఇండియా తైపీ అసోసియేషన్ మన్హర్‌సింగ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పరువు తీసిందెవరు?





(మొదటిపేజీ తరువాయి)

పావలా వడ్డీ ఇవ్వలేదు. మహిళ సంఘాలకు ఇవ్వాల్సిన రూ. 3700 కోట్ల వడ్డీలు చెల్లించలేదు. తెలంగాణను మీరు సస్యశ్యామలం చేస్తే.. రైతులు ఎందుకు ఇబ్బందులు పడ్డారు'' అంటూ సీతక్క ప్రశ్నించారు. ''మేము పంట కాలువలు మూసివేసినట్లుగా బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోంది. బీఆర్ఎస్ పార్టీ డీఎన్ఏలోనే కరప్షన్ ఉంది. ఇష్టానుసారంగా ఎస్టిమేషన్స్ పెంచి దోచుకుతున్నారు. మీరు నోటిఫికేషన్లు ఇస్తే నియామకాలను ఎవరు అడ్డుకున్నారు?. మీరు చేయలేని ఉద్యోగాల భర్తీ మేం చేస్తున్నాం. 59 వేల ఉద్యోగాలను భర్తీ చేశాం. మీరు అన్ని చేస్తే ప్రజలు ఎందుకు ఓడిస్తారు. బీఆర్ఎస్ పెద్దలు ఆత్మ పరిశీలన చేసుకోవాలి. మీరు బంపర్ మెజారిటీతో అధికారంలోకి రాలేదు. మీరు మొదటి సారి అధికారంలోకి వచ్చినప్పుడు 63 సీట్లతో వచ్చారు. మేము 65 సీట్లతో అధికారులకు వచ్చాము. పదేళ్లలో ఎన్ని ఇండ్లు ఇచ్చారు?'' అంటూ సీతక్క నిలదీశారు.

**ప్రజలకు ఇళ్లు ఇవ్వలేదు కాబట్టి .. మిమ్మల్ని ఇంట్లో కూర్చోబెట్టారు**

''ప్రజలకు ఇళ్లు ఇవ్వలేదు కాబట్టి మిమ్మల్ని ప్రజలు ఇంట్లో కూర్చోబెట్టారు. మేము వచ్చి 15 నెలలు అయింది.. అప్పుడే అన్ని కావాలన్నట్టుగా అక్కసు వెళ్లగక్కుతున్నారు. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలు అర్పించారు.. వారి పేరు పథకాలకు పెడితే ఎందుకంత కడుపు మంట?, మీరు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఇవ్వలేదు. ఎన్నో హామీలు తుంగలో తొక్కారు. రాష్ట్రం పరువు తీసింది మీరే.. తప్పుడు ప్రచారం చేయొద్దు. ఎఫ్ఆర్‌బీఎం నిబంధనలకు విరుద్ధంగా అప్పల కోసమే కార్పొరేషన్లను ఏర్పాటు చేశారు. మీరు ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది'' అని సీతక్క హితవు పలికారు.



# ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను అలర్ట్ చేసిన సీఎం

- ఆదిలాబాద్ , కరీంనగర్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- భారీవర్షా లు, ఈదురుగాలులకు ఛాన్స్

హైదరాబాద్, మహా: ఉమ్మడి ఆదిలాబాద్, ఉమ్మడి కరీంనగర్ జిల్లాల్లో ఈదురు గాలులు, వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేయడంతో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను అప్రమత్తం చేశారు. అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఇబ్బంది తలెత్తకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రాణ నష్టం, ఆస్తి నష్టం లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముందస్తు చర్యలు చేపట్టాలని అప్రమత్తం చేశారు. వెంటనే సంబంధిత జిల్లాల కలెక్టర్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ని ఆదేశించారు.



# పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌కు కవిత రిక్వెస్ట్

హైదరాబాద్, మహా: టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కౌన్సిల్ లో పలు సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రాలు అందజేశారు. మెప్మా పరిధిలో పనిచేస్తున్న ఆర్పీల నాలుగు నెలల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని, అధికారుల ఒత్తిడి, వెట్టిచాకిరీ అరికట్టాలని ఆర్పీల సంక్షేమ సంఘం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది. ఆర్పీల గౌరవ వేతన పెంపు, పీఆర్ సీ అమలు, ఉద్యోగ భద్రత కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరుతూ టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కు వినతిపత్రం సమర్పించారు. ఉద్యోగసంఘం నేతలతో పాటు కవిత ఈ కార్యక్రమంలో పాల్గొని, న్యాయం చేయాలని కోరారు.


# శ్యామలకు షాక్

- విచారణకు ఓకే
- హై కోర్టు కీలక ఆదేశాలు

హైదరాబాద్, మహా: బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ కేసు నేపథ్యంలో తెలంగాణ హైకోర్టులో యాంకర్ శ్యామలకు ఊరట లభించింది. శ్యామలను అరెస్ట్ చేయవద్దంటూ పోలీసులను న్యాయస్థానం ఆదేశించింది. అయితే నోటీసులు జారీ చేసి విచారణ కొనసాగించ వచ్చని పోలీసులకు సూచించింది. సోమవారం నుంచి విచారణలో భాగంగా పోలీసుల ఎదుట హాజరు కావాలని.. వారికి సహకరించాలని శ్యామలను ఆదేశించింది. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ కేసులో యాంకర్ శ్యామలపై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌కు కేసు నమోదు అయింది. ఈ కేసులో సుమారు 11 మందిపై కేసులు నమోదు అయితే.. వారందరిని పోలీసులు విచారణకు పిలుస్తున్నారు. దీంతో శ్యామల సైతం విచారణకు హాజరుకావాల్సి ఉంది. కానీ ఈ విచారణకు యాంకర్ శ్యామల గైర్హాజరయ్యారు. ఈ నేపథ్యంలో యాంకర్ శ్యామల హైకోర్టును ఆశ్రయించారు. బెట్టింగ్ కేసులో తనపై నమోదైన ఎఫ్ ఐఆర్ ను క్వాష్ చేయాలని శ్యామల ఆ పిటిషన్‌లో కోరారు. ఈ నేపథ్యంలో ఈ పిటిషన్‌ను హైకోర్టు శుక్రవారం విచారించింది. అనంతరం పైవిధంగా యాంకర్ శ్యామలకు తెలంగాణ హైకోర్టు కీలక సూచన చేసింది. మరోవైపు బెట్టింగ్ యాప్స్‌కు ప్రమోషన్స్ చేసిన చాలా మంది ప్రముఖులను పోలీసులు విచారణకు పిలుస్తున్న సంగతి తెలిసిందే

# హరీష్ x భట్టి

## అసెంబ్లీలో రచ్చరచ్చ



(మొదటిపేజీ తరువాయి)

ఆర్థిక మంత్రి భట్టి ప్రవేశపెట్టింది ఇది గట్టి బడ్జెట్టా... ఒట్టి బడ్జెట్టా చెప్పాలన్నారు. గతేడాది బడ్జెట్‌ను సమీక్షించుకోవాల్సి ఉందని అన్నారు. ఎన్నికలకు ముందు నో ఎల్ఆర్ఎస్.. నో బీఆర్ఎస్ అన్నారని.. ఎన్నికలకు ముందు ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేస్తామన్నారని గుర్తుచేశారు. ఇవాళ ఎల్ఆర్ఎస్ కోసం ముక్కుపిండి వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. రూ.30వేల కోట్ల విలువైన భూములు అమ్మకానికి పెట్టారన్నారు. రుణమాఫీ రూ.31వేల కోట్లు సమీకరించుకున్నట్లు గత బడ్జెట్‌లో చెప్పారన్నారు. ఎన్నికల ముందు మార్పు పేరిట వాగ్దానాలు ఇచ్చారని.. ఎన్నికల తర్వాత వాగ్దానాలను ఏమార్చారని విమర్శించారు.

**మాట తప్పిందెవరు**

గతంలో ఫార్మా సిటీకి భూములు సేకరిస్తే కాంగ్రెస్ నిరసనలు చేసిందని.. కాంగ్రెస్ వచ్చాక ఫార్మా సిటీ భూములు వెనక్కి ఇస్తామన్నారని తెలిపారు. కాంగ్రెస్ వచ్చాక వెనక్కి ఇచ్చేది పోయి మళ్లీ లాక్కుంటామని చెబుతున్నారన్నారు. ఫార్మా సిటీ పేరును ఫ్యూచర్ సిటీగా మార్చి తిరిగి భూములు లాక్కుంటున్నారని ఆరోపించారు. గతంలో నిర్ధరక ఆస్తులు అమ్మితే ఎలా విక్రయిస్తారన్నారని అన్నారు. రుణమాఫీలో విఫలమైనవారు..తమ చిత్తశుద్ధిని శంకిస్తున్నారని గతంలో భట్టి చెప్పారని.. అయితే ఇవాళ చేతగానివారెవరు, మాట తప్పిందెవరు.. చిత్తశుద్ధిలేని వారెవరో తేలిపోయిందని మాజీ మంత్రి వెల్లడించారు.

**పెట్టుబడులు ఆగిపోయాయ్**

ఈసారి బడ్జెట్ లో కౌలు రైతుల ప్రస్తావనే లేదన్నారు. మహిళా సంఘాలకు స్కూల్ యూనిఫామ్స్ కుట్టుకూలీ పెంచినట్లు చెప్పారని.. కుట్టుకూలీ రూ.50 నుంచి రూ.75కి పెంచినట్లు చెప్పారన్నారు. రూ.20 వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేసినట్లు ఒప్పుకున్నారని తెలిపారు. రైతు బంధు కింద ఎకరానికి రూ.15 వేలు చెల్లిస్తామన్న సంకల్పం ఏమైందని ప్రశ్నించారు. గత బడ్జెట్‌లో పథకం కింద రైతుబంధు నిధులు ఇస్తామని చెప్పారని.. రైతులు, కౌలు రైతులకు రైతు భరోసా, రైతు బీమా ఇస్తామని చెప్పారని.. కౌలు రైతులను రైతులే చూసుకోవాలని చెబుతున్నారని మండిపడ్డారు. ఇందిరమ్మ ఇళ్లకు బడ్జెట్‌లో నిధులు కేటాయించినట్లు చెప్పారన్నారు. కాంగ్రెస్ పాలనలో 4.5 లక్షల ఇళ్లు కాదు కదా.. 4 ఇళ్లు కూడా కట్టలేదని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీలు ఇళ్లు కట్టుకుంటే రూ.6 లక్షలు ఇస్తామని గొప్పగా చెప్పారని.. ఈసారి ప్రసంగంలో రూ.లక్ష మాయమైందని ఎద్దేవా చేశారు. దళిత, గిరిజనులను ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ పాలనలో వాహనాల అమ్మకాలు జోరుగా జరిగాయన్నారు. తెలంగాణలో వాహనాల విక్రయాలు పడిపోయాయని తెలిపారు. దివ్యంగా ఉన్న రాష్ట్రాన్ని దివాళా అని ప్రచారం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రైజింగ్ అని సీఎం రేవంత్ గొప్పలు చెప్పారని.. సీఎం ప్రచారంతో తెలంగాణకు పెట్టుబడులు ఆగిపోయాయంటూ హరీష్‌రావు ఫైర్ అయ్యారు.

**అన్నింటిలో తగ్గుదలే**

'అందినకాడికి అప్పులు చేసుడు, విచ్చలవిడిగా భూములు అమ్ముడు. ఇదే రేవంత్ మార్కు పాలన. తన పరిపాలన నెగిటివ్ ఎఫెక్ట్ వల్ల రాష్ట్ర ఆర్థిక వృద్ధి రేటు తగ్గిపోతుంటే తన వైఫల్యాన్ని కప్పిపుచ్చడానికి సీఎం ఈ మధ్య కొత్త వాదన షురూ చేసిండు. దేశమంతా ఆర్థిక మాంద్యం ఉంది, అందుకే ఆదాయం తగ్గిందని సెలవిస్తున్నాడు. కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, ఏపీ సహా దేశంలో ఎక్కడా కనిపించని ఆర్థిక మాంద్యం తెలంగాణలోనే ఎందుకు ఉందో మరి. అంతా నాకే తెలుసు అనుకునే సీఎం అజ్ఞానం అహంకారం, అనాలోచిత నిర్ణయాల వల్ల రాష్ట్ర ఆదాయం కుంటుపడింది. తన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి ఆర్థిక మాంద్యం వచ్చిందని, ప్రపంచమే స్లో డౌన్ అయ్యిందని ప్రవచనాలు ప్రారంభించారు. ఏ రాష్ట్రానికి లేని ఆర్థిక మాంద్యం మనకే వచ్చిందా? మీ నెగిటివ్ పాలసీలు, మీ నెగిటివ్ పాలిటిక్స్ మూలంగా ఆదాయం కుంటుపడింది. రేవంత్ పాదం మోపిన వేళా విశేషం ఏమో గానీ, ఆర్థిక వృద్ధి నేల చూపులు చూస్తున్నది. జీఎస్టీ వృద్ధి రేటులో తగ్గుదల, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఆదాయంలో తగ్గుదల, వాహనాల అమ్మకాల్లో తగ్గుదల. దీనికి కారణం ఆర్థిక మాంద్యమా. పక్క రాష్ట్రాలకు లేని ఆర్థిక మాంద్యం మన ఒక్క రాష్ట్రానికే ఉన్నదా. ఈ తగ్గుదలకు కారణం ఆర్థిక మాంద్యం కాదు అధ్యక్షా.. ప్రభుత్వ మాంద్యం, ప్రభుత్వ వైఫల్యం. నేను చాలా బాధగా చెబుతున్నాను. ముఖ్యమంత్రి ఇస్తున్న నినాదం. తెలంగాణ రైజింగ్ అంటున్నారు, ఐ యాం ఆస్కింగ్ వేర్ ఈజ్ ఇట్ రైజింగ్. జీఎస్టీ గ్రోత్ రేట్ డౌన్.. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ రెవెన్యూ డౌన్.. వెహికిల్ సేల్స్ డౌన్' అంటూ హరీష్ రావు వ్యాఖ్యలు చేశారు.

## తెలంగాణను నెంబర్ వన్‌గా నిలిపాం

గతంలో దివాళా తీసింది రాష్ట్రం కాదని.. తమరి ఆలోచనా విధానమన్నారు. కాంగ్రెస్ విధానాలు, పరిపాలనలో దివాళాతనం కనిపిస్తోందన్నారు. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం దివాళా తీయలేదని గమనించాలన్నారు. కాంగ్రెస్ 6 గ్యారెంటీలు ఆవిరయ్యాయని వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో కోటి మంది ఉపాధి హామీ కూలీలు ఉన్నారని తెలిపారు. లక్షలోపు మందికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇచ్చారన్నారు. ప్రధాన ప్రతిపక్షం సూచనలు తీసుకుంటే ప్రభుత్వానికి మేలు జరుగుతుందన్నారు. 2014లో రూ.62వేల కోట్ల నుంచి 2023 నాటికి రూ.2.31 లక్షల కోట్లకు పెంచామని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో ప్రభుత్వ ఆదాయం 4 రెట్లు పెంచామని చెప్పకొచ్చారు. ఆదాయ వనరుల వృద్ధిలో తెలంగాణను నెంబర్‌వన్‌గా నిలిపామన్నారు. బీఆర్ఎస్ కృషితో తెలంగాణలో సాగు విస్తీర్ణం వృద్ధి చెందిందన్నారు. ప్రభుత్వ అసమర్థతతో లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్న పరిస్థితి అని అన్నారు. చేతి గుర్తు చేతకాని పాలనలో రైతు మళ్లీ అప్ప కోసం చేయి చాచాల్సి వస్తోందంటూ వ్యాఖ్యలు చేశారు. సంపూర్ణ రుణమాఫీ కోసం రూ.49,500 కోట్లు కావాలని మాజీ మంత్రి అన్నారు.

# మూడేళ్లలో రూ.258 కోట్లు

## ప్రధాని మోదీ 38 విదేశీ పర్యటనల ఖర్చు

### రాజ్యసభలో ప్రకటించిన కేంద్రం.. ప్రతీ పర్యటన లెక్కలు పక్కా

**మహా:** భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విదేశీ పర్యటనల ఖర్చుపై కేంద్ర ప్రభుత్వం రాజ్యసభలో వివరాలను వెల్లడించింది. మే 2022 నుంచి డిసెంబర్ 2024 వరకూ ప్రధాని మోదీ విదేశీ పర్యటనల నిమిత్తం 258 కోట్ల రూపాయలు ఖర్చయిందని కేంద్రం ప్రకటించింది. ప్రధాని మోదీ విదేశీ పర్యటనల్లో 2023 జూన్‌లో వెళ్లిన అమెరికా పర్యటనకు అత్యధికంగా 22 కోట్లు ఖర్చయినట్లు పేర్కొంది. మే 2022 నుంచి డిసెంబర్ 2024 మధ్య ప్రధాని మోదీ మొత్తం 38 విదేశీ పర్యటనలకు వెళ్లొచ్చినట్లు కేంద్రం తెలిపింది. గత మూడేళ్లలో ప్రధాని మోదీ విదేశీ పర్యటనల ఖర్చు వివరాలను వెల్లడించాలని రాజ్యసభలో విపక్ష నేత మల్లిఖార్జున్ ఖర్గే డిమాండ్ చేశారు. మల్లిఖార్జున్ ఖర్గే ప్రశ్నకు సమాధానంగా కేంద్ర మంత్రి పబిత్ర మార్గరెటా ప్రధాని మోదీ విదేశీ పర్యటనల ఖర్చుపై వివరాలను వెల్లడించారు. ప్రధాని మోదీ ఏఏ దేశం వెళ్లినప్పుడు ఎంత ఖర్చయిందో కేంద్రం సవివరంగా డేటాను బయటపెట్టింది.

**ప్రధాని మోదీ విదేశీ పర్యటనల ఖర్చు వివరాలు:**



- జూన్ 2023అమెరికా 22 కోట్ల 89 లక్షల 68వేల 509 రూపాయలు
- సెప్టెంబర్ 2024అమెరికా 15 కోట్ల 33 లక్షల 76 వేల 348 రూపాయలు
- మే 2022జపాన్ 17 కోట్ల 19 లక్షల 33 వేల 356 రూపాయలు
- మే 2022నేపాల్ 80 లక్షల 14 వందల 483 రూపాయలు
- 2024పోలాండ్ 10 కోట్ల 10 లక్షల 18 వేల 686 రూపాయలు
- 2024ఉక్రెయిన్ 2 కోట్ల 52 లక్షల 11 వందల 69 రూపాయలు
- 2024రష్యా 5 కోట్ల 34 లక్షల 71 వేల 726 రూపాయలు
- 2024ఇటలీ 14 కోట్ల 36 లక్షల 55 వేల 289 రూపాయలు
- 2024బ్రెజిల్ 5 కోట్ల 51 లక్షల 86 వేల 592 రూపాయలు
- 2024గయానా 5 కోట్ల 45 లక్షల 91 వేల 495 రూపాయలు

ఈ దేశాలు కాక మే 2022 నుంచి డిసెంబర్ 2024 మధ్య కాలంలో డెన్మార్క్, ఫ్రాన్స్, యూఏఈ, ఉజ్బెకిస్తాన్, ఇండోనేషియా, ఆస్ట్రేలియా, ఈజిప్ట్, దక్షిణాఫ్రికా, గ్రీస్ ఇతర దేశాల్లో ప్రధాని మోదీ పర్యటించినట్లు కేంద్ర ప్రభుత్వం రాజ్యసభలో వెల్లడించింది. మోదీ 2019 నుంచి 2022 వరకు 21 విదేశీ ప్రయాణాలు చేశారని.. వీటికి గానూ రూ.22.76కోట్లు ఖర్చు అయిందని 2023 ఫిబ్రవరిలో కేంద్రం రాజ్యసభలో ప్రకటించింది.

# సీఎం రేవంత్ రెడ్డితో హరీష్ రావు భేటీ

(మొదటిపేజీ తరువాయి)

మాజీ సీఎం కేసీఆర్ కు సమాచారమిచ్చే.. సీఎంతో హరీష్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో డెవలప్ మెంట్ ను నిర్లక్ష్యం చేయొద్దని కోరినట్లు సమాచారం. అంతకు ముందు.. సీఎం రేవంత్‌ను మల్లారెడ్డి కుటుంబ సభ్యులు కలిశారు. మెడికల్ కళాశాల సీట్ల పెంపు కోసం సీఎంను కలిసినట్లు మర్రి రాజశేఖరరెడ్డి చెప్పారు.





**సీతాఫల్ మండి పెండింగ్ పనుల కోసం కలిశాం**

సీతాఫల్ మండిలో పెండింగ్ లో ఉన్నటువంటి ఎస్డీఎఫ్ నిధుల కోసం నేను, పద్మారావు గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినీ కలిశాం. సీతాఫల్ మండిలో హై స్కూల్, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల ఒకే చోటా ఏర్పాటు చేసేందుకు బిఆర్ఎస్ హయంలో 32 కోట్లు విడుదల చేశారు. ఎన్నికల కోడ్ రాగానే నిధులు ఆగిపోయాయి. ఎస్ డిఎఫ్ నిధులు విడుదల చెయ్యమని అడిగేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరకు పద్మారావు గౌడ్ నన్ను తీసుకొని వెళ్లారు. ఈ విషయంపై వారికి రిప్రజంటేషన్ ఇవ్వడం జరిగింది. అని భేటీ అనంతరం బీఆర్ఎస్ నేత, మాజీమంత్రి హరీష్‌రావు మీడియా చిట్ చాట్ లో చెప్పారు.

**బిజెపి-కాంగ్రెస్ కుమ్మక్కయ్యాయి**

బడే భాయ్.. చోటే భాయ్ బంధం అసెంబ్లీ సాక్షిగా బయటపడిందని, కేంద్రం రాష్ట్రానికి నిధులివ్వకపోయినా భట్టి బడ్జెట్ ప్రసంగంలో పల్లెత్తు మాట కూడా అనలేదని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో చిట్ చాట్ చేశారు. కేంద్రం నిధుల విడుదలలో తెలంగాణ రాష్ట్రానికి మొండిచేయి చూపిందని, అయినా ఏమీ అనకుండా బడేభాయ్ తో ఉన్న బంధాన్ని అసెంబ్లీ సాక్షిగా చెప్పారన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఇటు బీజేపీతోనైనా, అటు కాంగ్రెస్ తో నైనా సమానమైన దూరంలో ఉంటదని, రెండు పార్టీలతోనూ పోరాటం చేస్తది. తెలంగాణ ప్రజల పక్షాన నిలబడుతదని అన్నారు. బీజేపీ తెలంగాణకు తీవ్రమైన అన్యాయం చేసింది. కానీ, రేవంత్ రెడ్డి బీజేపీని పల్లెత్తు మాట అంటలేడన్నారు. బీజేపీ మహేశ్వర్ రెడ్డి కూడా బడ్జెట్ చర్చలో కాంగ్రెస్ మీద మాట్లాడిన దానికంటే బీఆర్ఎస్ మీదనే ఎక్కువ మాట్లాడిండని, బీజేపీ కాంగ్రెస్ కుమ్మక్కై బీఆర్ఎస్ మీద బురద చల్లే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. ఎవరెన్ని బురద చల్లినా ప్రజలకు వాస్తవాలు తెలుసన్నారు. బడ్జెట్ చర్చలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద నేను మాట్లాడినంత గట్టిగా మరెవరూ మాట్లాడలేదని, నా ప్రసంగం మహేశ్వర్ రెడ్డి ప్రసంగం చూశారు కదా. మేం రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలపై బట్టలిప్పే ప్రయత్నం చేసినం. బీజేపీ మహేశ్వర్ రెడ్డి మాత్రం ప్రభుత్వాన్ని కవర్ చేసే ప్రయత్నం చేసిండు. అయినా, ప్రజలందరికీ తెలుసు ఎవరేమిటో వారే చూస్తున్నారు. అని హరీష్‌రావు అన్నారు.



# చేతినిండా సంపాదిస్తున్నారు

## ఇంకా ఎందుకీ పాడుపని

### సినీనటులపై సీపీఐ నారాయణ ఫైర్

**హైదరాబాద్, మహా:** సినీనటులపై బెట్టింగ్ యాప్ ల ప్రమోషన్ కేసు నమోదు కావడంపై సీపీఐ నారాయణ స్పందించారు. కళామతల్లి ఇచ్చిన గుర్తింపును ఆర్టిస్ట్ లు తప్పుడు పనులకు దుర్వినియోగం చేస్తున్నారని మండి పడ్డారు. సినీ నటులను ప్రజలు అనుసరిస్తారంటూ... వారు చేతినిండా సంపాదిస్తున్నారని.. . సినిమాలు కాకపోతే OTT సహా ఎన్నో రకాలుగా అవకాశాలు ఉన్నా.. ఈ పాడు పనితో ఎందుకు సంపాదిస్తున్నారని ప్రశ్నించారు. గతంలో చిరంజీవి కోకో కోలా కంపెనీ యాడ్ ఇచ్చినప్పుడు .. ఓవైపు రక్తదానం చేస్తూ... మరోవైపు రక్తాన్ని దెబ్బతీసే డ్రింక్ లను ఎలా ప్రమోట్ చేస్తారని ప్రశ్నిస్తూ లేఖ రాయడంతో ఆ కంపెనీతో ఒప్పంద గడువు ముగిసిన తరువాత మళ్లీ చేయనని చిరంజీవి చెప్పారని.. సీపీఐ నారాయణ అన్నారు. గుట్కా విషయంలో ఒక పనికిమాలిన తీర్పు రావడంతో .. దాన్ని ఆసరా చేసుకుని... పాన్ పరాగ్.. పేరుతో కొంతమంది అనైతిక వ్యాపారం చేస్తున్నారని సీపీఐ నారాయణ విమర్శించారు.

# మిషన్ భగీరథలో 24 గంటలు పనిచేసేలా కాల్ సెంటర్

## నిధులున్నా.. నీరున్నా..

### ఎందుకు సమస్యలొస్తున్నాయ్

- మిషన్ భగీరథ అధికారులపై మంత్రి సీతక్క ఫైర్
- తప్పుడు ప్రచారాలు ఖండించండి.. మంచినీరు సక్రమంగా అందించండి



**హైదరాబాద్, మహా:** ఈ వేసవిలో ఉష్ణోగ్రతల పెరుగుతున్న నేపథ్యంలో రిజర్వాయర్లలో నీటి లభ్యత, తాగు నీటి సమస్యలు రాకుండా తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి సీతక్క అధికారులతో భేటీ అయ్యారు. ఈ మేరకు హైదరాబాద్ఎర్ర మంజిల్ లోని మిషన్ భగీరథ కార్యాలయంలో మంత్రి సీతక్క శుక్రవారం ఉదయం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ది సెక్రటరీ డీఎస్ లోకేష్ కుమార్, మిషన్ భగీరథ ఈఎన్సీ కృపాకర్ రెడ్డి, సీఈలు, డీఈ లు హాజరైనారు. చర్చించారు. తాగు నీటి సమస్యలు , నీటి కటకటా అంటూ ఈ మధ్య వార్త పత్రికల్లో వచ్చిన కథనాల పట్ల మంత్రి సీతక్క సీరియస్ అయ్యారు. ఆయా కథనాల పై అధికారుల వివరణ తీసుకున్న మంత్రి సీతక్క మిషన్ భగీరథ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. బీఆర్ఎస్ అధికారం పోగానే తాగు నీరు రావడం లేదనే దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రస్తుతం రిజర్వాయర్లలో తాగు నీటి కి తగినంత నీటి నిలువలు ఉన్నాయన్నారు. గతంలో తాగునీరు అందని గ్రామాలకు కూడా ఈసారి తాగునీరు సరఫరా చేస్తున్నామన్నారు.

**పనిగట్టుకుని తప్పుడు ప్రచారం**

ఆదిలాబాద్ వంటి జిల్లాల్లో ఏజెన్సీ గ్రామాల్లో బోర్లు వేసి తాగు నీరు అందిస్తున్నామని, అయినా కొందరు పని గట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. మిషన్ భగీరథలో అప్పటి అధికారులు, సిబ్బందే పనిచేస్తున్నారని, సమస్యలు తలెత్తే పరిస్థితే లేదన్నారు. అయినా కొందరు ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేసే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. ఏదైనా సాంకేతిక కారణాలతో అవాంతరాలు ఏర్పడితే ప్రత్యామ్నాయ ఏర్పాటు చేస్తున్నామని, తాగునీటి అవసరాలకు ఇచ్చేందుకు ప్రతి జిల్లా కలెక్టర్ వద్ద రెండు కోట్ల రూపాయల నిధులను అందుబాటులో ఉంచుతున్నామన్నారు. మిషన్ భగీరథ హెడ్ ఆఫీస్ లో 24 గంటల పాటు పని చేసేలా కాల్ సెంటర్ ఏర్పాటు చేశామన్నారు. మిషన్ భగీరథ కొత్త పనుల కోసం వేయి కోట్లకు పైగా నిధులు మంజూరు చేసామని, క్షేత్ర స్థాయిలో సమస్యలకు తక్షణం పరిష్కార మార్గం చూపేలా గ్రామాల్లో మంచి నీటి సహాయకులను నియమించామని సీతక్క వెల్లడించారు. మిషన్ భగీరథ అధికారులతో జిల్లా కలెక్టర్లు, శాసన సభ్యులు ఆయా జిల్లాల వారిగా సమావేశాలు నిర్వహించుకుంటూ అప్రమత్తంగా ఉండండని మంత్రి సీతక్క సూచించారు.

# బాలయ్య షో వల్ల రూ.80 లక్షలు పోగొట్టుకున్నా

## అన్ స్టాపబుల్ తో మా జీవితాలు స్టాప్: బాధితుడి ఆవేదన





**హైదరాబాద్, మహా:** బెట్టింగ్ భూతానికి బలైన ఓ సామాన్యుడు పంజాగుట్ట పీఎస్‌కు వచ్చారు. తనకు న్యాయం చేయాలంటూ హైదరాబాద్‌కు వచ్చిన వ్యక్తిని మీడియా ప్రశ్నించింది. తాను ఈ యాప్‌ను ఉపయోగించడానికి కారణం ఆహాలో ప్రారంభమైన అన్ స్టాపబుల్ షోనే కారణమని చెప్పారు. టాలీవుడ్ హీరో బాలకృష్ణ హోస్ట్ చేస్తున్న షో వల్లే తాను బెట్టింగ్ యాప్‌ను ఉపయోగించానని నెల్లూరు చెందిన రాంబాబు వాపోయారు. బాలయ్య షోకు అతిథులుగా వచ్చిన గోపీచంద్, ప్రభాస్‌కు బాలకృష్ణ కొన్ని బహుమతులిస్తారు.. ఈ గేమ్ ఆడండి.. గిఫ్ట్‌లు గెలుచుకోండి అని చూపించారని అన్నారు. నేను మొదటి నుంచి ప్రభాస్ అన్నకు ఫ్యాన్ అని.. అందువల్లే తాను కూడా ఆ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నట్లు తెలిపాడు. ఆ తర్వాత ట్రాప్‌లో పడి దాదాపు రూ.80 లక్షలు కోల్పోయినట్లు సదరు వ్యక్తి వివరించాడు. ఆ యాప్ వాళ్లు మోసం చేయడం వల్లే తాను అప్పుల పాలైనట్లు ఆవేదన వ్యక్తం చేశారు. అప్పుల భారంతో ఎనిమిది నెలలుగా ఇంటికి దూరంగా ఉంటున్నట్లు బాధితుడు రాంబాబు చెప్పుకొచ్చారు.

# ఐటీ ఎగుమతుల్లో తెలంగాణ రయ్ రయ్

### రూ. 2.68 లక్షలకు చేరిన ఎగుమతులు.. జిల్లాకో ఎక్స్ పోర్ట్ హబ్

### ఐటీ సెక్టార్ లో ఉపాధి పొందుతున్న9.5 లక్షల మంది

**మహా :** ఏ రాష్ట్రంలోనైనా ఎగుమతులు అధికంగా ఉంటేనే రాష్ట్ర ఆదాయం మెరుగవుతుంది. ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం ఎగుమతుల్లో దూసుకెళ్తోంది. 2014 తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి అంచలంచెలుగా ఆర్థిక వ్యవస్థ పరుగులు పెడుతోంది. రాష్ట్ర ఐటీ వ్యవస్థ వృద్ధి పథంలో నడుస్తోంది. 202324 ఆర్థిక సంవత్సరానికి ఐటీ ఎగుమతుల విలువ రూ. 2.68 లక్షల కోట్లకు చేరింది. దీన్ని బట్టి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో ఐటీ సెక్టార్ కు ఎంత ప్రాధాన్యత ఉందో అర్థమవుతోంది. అంతేకాక అధనంగా రాష్ట్ర ప్రభుత్వం రూ. 1.16 లక్షల కోట్ల విలువైన పరికరాలను ఎగుమతి చేయడంతో ప్రపంచ మార్కెట్ లో తెలంగాణ సుస్థిర స్థానం ఏర్పరుచుకుంది.

**జిల్లాకో ఎక్స్ పోర్ట్ హబ్**

ఎగుమతులను కొనసాగించి ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా తెలంగాణ సర్కార్ అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో ప్రతి జిల్లాలో ఎక్స్ పోర్ట్ హబ్ ఏర్పాటు చేసి స్థానికంగా లభ్యమయ్యే ఉత్పత్తులను ఎగుమతి చేయాలని ప్రణాళికలు రచిస్తోంది. ఈ విధానం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగం తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని భావిస్తోంది. అంతేకాక ఆర్థిక ప్రగతిలో గ్రామీణ ప్రాంతాలూ బలోపేతం అవుతాయని ఆశిస్తోంది. ప్రస్తుతం ఐటీ సెక్టార్ లో 9.5 లక్షల మంది ఉద్యోగులు ఉన్నారు. అత్యాధునిక వ్యవస్థలైన ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, గేమింగ్, విజువల్ ఎఫెక్ట్స్, యానిమేషన్ తదితర రంగాలనూ ప్రోత్సహిస్తోంది. ఈ అత్యాధునిక రంగాల్లో ప్రస్తుతం 30,000 మందికి పైగా ఉద్యోగులు ఉన్నారు. ఈ ఉద్యోగాలను భవిష్యత్తులో లక్ష వరకు తీసుకెళ్లాలన్న యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. ఫ్యూచర్ సిటీ ఏఐ సిటీ ఇప్పటికే రూపుదిద్దుకుంటోంది. అలాగే తెలంగాణ రీసెర్చ్ ఇన్నోవేషన్ సెల్, తెలంగాణ రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ సర్కిల్ ఆఫ్ హైదరాబాద్ లాంటి పలు పాలసీలనూ తీసుకొచ్చింది. అంతేకాక రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పెంచేందుకు స్టార్టప్ ఇంక్యుబేటర్లు, స్కిల్ డెవలప్ మెంట్ యూనివర్సిటీని ప్రారంభిస్తోంది.



# 18 బీజేపీ ఎమ్మెల్యేల సస్పెన్షన్

### అసెంబ్లీని వేడెక్కించిన హనీ ట్రాప్ ఇష్యూ

**ఆరు మాసాల పాటు బహిష్కరించిన కర్నాటక స్పీకర్**

**సీబీఐ విచారణకు పట్టుబట్టిన బీజేపీ ఎమ్మెల్యేలు**

**మహా :** కర్ణాటకలో 18 మంది బీజేపీ ఎమ్మెల్యేలపై సస్పెన్షన్ వేటు పడింది. ఆరు నెలల పాటు వారిపై సస్పెన్షన్ విధిస్తూ తీర్మానం చేశారు. సభా కార్యక్రమాలను అడ్డుకున్నందుకు, అధ్యక్ష స్థానాన్ని కించపరిచినందుకే వారిని సస్పెండ్ చేసినట్లు స్పీకర్ తెలిపారు. మంత్రులు సహా అనేక మంది 'హనీ ట్రాప్'లో ఇరుక్కుపోవడం కర్ణాటక రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతున్న విషయం తెలిసిందే. ఈ విషయాన్ని శుక్రవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రతిపక్ష బీజేపీ నేతలు లేవనెత్తడంతో గందరగోళం నెలకొంది. సీబీఐ దర్యాప్తు చేయాలని బీజేపీ నేతలు డిమాండ్ చేశారు. హనీ ట్రాప్‌పై విచారణను పక్కనపెట్టి ప్రభుత్వం ముస్లిం కోటా బిల్లును పాస్ చేయడాన్ని విమర్శిస్తూ, స్పీకర్ చుట్టూ చేరి నిరసన తెలిపారు. బీజేపీ నేతల తీరుపై రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒకసారి కేసు నమోదై, దర్యాప్తు ప్రారంభం అయితే హనీట్రాప్‌లో ఎవరి ప్రమేయం ఉన్నట్లు తేలినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. తమ ప్రభుత్వానికి ఎవరినీ రక్షించే ఉద్దేశం లేదని, చట్టప్రకారం దోషులకు తప్పకుండా శిక్ష పడుతుందని సిద్ధరామయ్య స్పష్టం చేశారు. ఉన్నతస్థాయి కమిటీతో విచారణ జరిపిస్తామని హోంమంత్రి జి.పరమేశ్వర హామీ ఇచ్చినప్పటికీ, అసెంబ్లీలో బీజేపీ నేతలు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని సీఎం విమర్శించారు. రాష్ట్రానికి చెందిన అనేక మంది రాజకీయ నేతలు హనీ ట్రాప్‌లో చిక్కుకుపోయారని కర్ణాటక సహకార శాఖ మంత్రి కేఎన్ రాజన్న ఇటీవల అసెంబ్లీలో చెప్పడం తీవ్ర చర్చనీయాంశమైంది. తనకు తెలిసినంత వరకు కనీసం 48 మంది ఇందులో ఉన్నారని మంత్రి పేర్కొన్నారు. సీడీలు, పెన్‌డ్రైవ్‌లలో వారి అసభ్య వీడియోలు ఉన్నాయన్నారు. ఇది ఏ ఒక్క పార్టీకో పరిమితమైన విషయం కాదని స్పష్టం చేశారు. అధికారపక్షం సహా విపక్షానికి చెందినవారు కూడా వీరిలో ఉన్నారని స్పష్టం చేశారు. అంతకు ముందు ఇదే అంశంపై మంత్రి సతీశ్ జార్కిహోళీ మాట్లాడుతూ, ఒక మంత్రిపై రెండుసార్లు హనీ ట్రాప్ యత్నం జరిగిన విషయం వాస్తవమేనని తెలిపారు. అయితే, ఇది రాష్ట్రానికి కొత్త కాదని, రాజకీయ ప్రయోజనాల కోసం కొంత మంది వీటిని వాడుకుంటున్నారని చెప్పారు.

# బీఆర్ఎస్ వల్ల ఒక జనరేషన్ ఖతం

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఫైర్

**హైదరాబాద్, మహా:** బీఆర్ఎస్ వల్ల ఒక జనరేషన్ నాశనం అయిందని బీఆర్ఎస్ పై భట్టి విక్రమార్క తీవ్ర ఆరోపణలు చేశారు. గత పదేళ్ళ పాలనలో రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీ చేయకుండా ఒక జనరేషన్ మొత్తాన్ని నాశనం చేశారని ఆరోపించారు. పదేళ్ళ పాటు కీలక విభాగాల్లో ఉద్యోగాల భర్తీ చేపట్టక పోవడం వలన ఇటు నిరుద్యోగులు, అటు మ్యాన్ పవర్ లేక సంబంధిత విభాగాలు తీవ్రంగా నష్టపోయాయని అన్నారు. గత ప్రభుత్వం భారీగా బడ్జెట్ ప్రవేశ పెట్టినప్పటికీ నిధులు మాత్రం ఖర్చు చేయలేదని అన్నారు. అసెంబ్లీ ఆమోదం లేకుండానే రూ. 2.30 లక్షల కోట్లు ఖర్చు పెట్టినట్టు లెక్కల్లో చూపారని ఆరోపించారు. ఈ విషయాలు స్వయంగా కాగ్ బయట పెట్టిందని అన్నారు. ఆర్థిక క్రమశిక్షణ లేకుండా అడ్డగోలుగా అప్పులు చేశారని మండిపడ్డారు. పదేళ్ళ కాలంలో రూ.16.70 లక్షల కోట్లతో ఏం చేశారో చెప్పాలని నిలదీశారు. దొడ్డిదారిన ఓఆర్ఆర్, ప్రభుత్వ అమ్ముకున్నారని, ప్రభుత్వానికి వచ్చే ఆదాయాన్ని కూడా ముందే లాక్కున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



# రేవంత్ - హరీష్ రావు మధ్య రహస్య ఒప్పందం


### బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వరరెడ్డి విమర్శలు

**హైదరాబాద్, మహా:** ముఖ్యమంత్రి రేవంత్, బీఆర్ఎస్ నేత హరీష్ రావు మధ్య రహస్య ఒప్పందం ఉందని, ఆ ఇద్దరి భేటీ మతలబు ఏంటో బహిర్గతం చేయాలని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వరరెడ్డి డిమాండ్ చేశారు. అసెంబ్లీ లాబీల్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ లక్ష కోట్ల కాళేశ్వరం కుంభకోణంలో రేవంత్ రెడ్డితో హరీష్ రావు ఏమైనా ఒప్పందం చేసుకుంటున్నారా? కాళేశ్వరంపై రేపో మాపో జస్టిస్ ఘోష్ నివేదిక వస్తున్న తరుణంలో ముఖ్యమంత్రితో హరీష్ రావు కలవడంపై తమకు అనుమానాలు కలుగుతున్నాయని, డీలిమిటేషన్ పై కాంగ్రెస్, బీఆర్ఎస్ ల చీకటి ఒప్పందం బయటపడిందన్నారు. ఒప్పందం ప్రకారమే అఖిల పక్షం మీటింగ్ లో కాంగ్రెస్, బీఆర్ఎస్ లు పాల్గొంటున్నాయన్నారు.

# ఉగ్రవాదం పట్ల కఠిన వైఖరి అవలంబిస్తున్నాం

### 2026 మార్చి 31 కల్లా వామపక్ష తీవ్రవాదం అంతమవుతుంది.. రాజ్యసభలో అమిత్ షా

**మహా :** ఉగ్రవాదం పట్ల గత ప్రభుత్వాలు మెతకవైఖరిని అనుసరించాయని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆరోపించారు. నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదం పట్ల కఠిన వైఖరిని అవలంబిస్తోందని పేర్కొన్నారు. కశ్మీర్‌లో ఇప్పుడు సాధారణ పరిస్థితులు నెలకొన్నాయన్న కేంద్ర హోం మంత్రి యువత ఉద్యోగాలు చేసుకుంటోంది, సినిమా హాళ్లు నిండుతున్నాయని వ్యాఖ్యానించారు. కశ్మీర్‌లో ప్రస్తుతం సాధారణ పరిస్థితులు నెలకొన్నాయని ఆయన తెలిపారు. శుక్రవారం రాజ్యసభలో ఆయన ప్రసంగిస్తూ, యువత ఉద్యోగాలు చేసుకుంటున్నారని, సినిమా హాళ్లు కూడా నిండుతున్నాయన్నారు. జమ్ము కశ్మీర్, ఈశాన్య భారతంలోని ఉగ్రవాదం, తీవ్రవాదం దేశ వృద్ధికి ఆటంకాలని, వాటి వల్ల 92 వేల మంది ప్రాణాలు కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్డీయే పాలనలో కశ్మీర్‌లో ఉగ్రవాద మరణాలు 70 శాతం తగ్గాయని తెలిపారు. ఆర్టికల్ 370ని రద్దు చేయడం ద్వారా 'ఒకే రాజ్యాంగం ఒకే జెండా' అనే రాజ్యాంగ నిర్మాతల కలను మోదీ ప్రభుత్వం నెరవేర్చిందని అన్నారు. 2019 నుంచి 2024 వరకు అక్కడి యువతకు 40 వేల ప్రభుత్వ ఉద్యోగాలు లభించాయన్నారు. యురి, పుల్వామా ఘటనలు జరిగిన కొద్ది రోజుల వ్యవధిలోనే మెరుపు దాడులు, వైమానిక దాడులతో ఎన్డీయే ప్రభుత్వం పాకిస్థాన్‌కు గట్టిగా బదులిచ్చిందని ఆయన అన్నారు.




# వివేకానందరెడ్డి హత్య కేసు రోజు వారి విచారణకు ఆదేశించండి

### తెలంగాణ హైకోర్టులో కూతురు సునీత పిటిషన్

**నాలుగేళ్లుగా విచారణ జరుగుతున్నా పురోగతి లేదని పిటిషన్‌లో పేర్కొన్న సునీత**

**విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసిన కోర్టు**

**మహా :** వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు విచారణపై తెలంగాణ హైకోర్టులో ఆయన కూతురు సునీత పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌లో ఆమె సీబీఐని ప్రతివాదిగా చేర్చారు. సీబీఐ కోర్టులో తన తండ్రి హత్య కేసును రోజువారీగా విచారించేలా ఆదేశించాలని పిటిషన్‌లో కోరారు. ఈ పిటిషన్‌పై హైకోర్టు ప్రత్యేక ధర్మాసనం విచారణ చేపట్టింది. ఇప్పటికే దాదాపు నాలుగేళ్లుగా ఈ కేసు విచారణ కొనసాగుతున్నప్పటికీ పురోగతి ఏమీ లేదని, సునీత ఈ పిటిషన్‌లో పేర్కొన్నారు. హైకోర్టులో విచారణ సందర్భంగా సునీత తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. 2019 మార్చి 14వ తేదీ అర్ధరాత్రి హత్య జరిగిందని, విచారణ జరిపిన సీబీఐ అధికారులు ఇప్పటికే రెండు ఛార్జిషీట్లు దాఖలు చేశారని పేర్కొన్నారు. సీబీఐ కోర్టులో విచారణ కొనసాగుతోందని, దీనిని ఆరు నెలల్లో ముగించేలా కోర్టును ఆదేశించాలని కోరారు. సీబీఐ అధికారులు హార్డ్ డిస్క్‌లను ప్రతివాదులకు ఇచ్చారని, అవి తెరుచుకోవడం లేదని, దీంతో పదిహేను నెలలుగా విచారణ ముందుకు సాగడం లేదని హైకోర్టుకు తెలిపారు. సునీత ప్రధానంగా సీబీఐ అధికారులతో పాటు తన తండ్రి హత్య కేసులో నిందితులుగా ఉన్నవారందరినీ ప్రతివాదులుగా చేర్చారు. ఈ అంశంపై విచారణ జరిపిన ప్రత్యేక ధర్మాసనం సీబీఐతో పాటు ఈ కేసులో నిందితులందరికీ నోటీసులు వ్యక్తిగతంగా ఇచ్చేందుకు సునీత న్యాయవాదికి అనుమతి ఇచ్చింది. తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.



EDITORIAL
సంపాదకీయం

# సెలబ్రిటీలు బాధ్యత ఉండక్కర్లా?



- గడ్డం క్రిష్ణమూర్తి,
సీనియర్ జర్నలిస్ట్, అసోసియేట్ ఎడిటర్



ప్రజల అభిమానంతోనే.. సామన్యులు సెలబ్రిటీలు అవుతారు. ఎవరైనా పాపులర్ అయ్యారంటే ప్రజలు గుర్తించబట్టే. అలా అభిమానం పెంచుకున్న వారిని, నమ్మిన వారిని మోసగించడం ఎంత పెద్ద అపరాధం. సమాజం పట్ల వారు మరింత బాధ్యతగా ఉండాలి కదా. తెలిసి చేసినా తెలియక చేసినా నేరం నేరమే అవుతుంది. కానీ కొంత మంది సెలబ్రిటీలు ఈ విషయాన్ని విస్మరించి ప్రస్తుతం నీతి వాక్యాలు వల్లించడం, జరిగిందేదో జరిగింది, ఇక నుంచి జాగ్రత్తగా ఉంటామంటూ సన్నాయి నొక్కులు నొక్కడం ప్రస్తుతం ట్రెండ్ గా మారింది. బెట్టింగ్ యాప్ ల ప్రమోషన్ల కోసం లక్షల్లో డబ్బులు తీసుకుని ప్రమోషన్స్ చేసిన సెలబ్రిటీలపై పోలీసులు చర్యలకు ఉపక్రమించడంతో ఎవరికి వారుగా తప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. డబ్బులకు ఆశ పడి చట్ట విరుద్ధమైన పనులను ప్రోత్సహించేందుకు ఉత్సహాం చూపిన వారంతా ఇప్పుడు ఎలా తప్పించుకుందామా అని దారులు వెతుక్కుంటున్నారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో బెట్టింగ్ యాప్ లు, వాటి వల్ల కలుగుతున్న దుష్పరిణామాలు, బెట్టింగ్ యాప్ లతో నష్టపోతున్న వైనం, బలవన్మరణాల పాలైన ఘటనలపై జోరుగా చర్చ మొదలైంది. గత కొంత కాలంగా శమాజానికి చీడ పురుగుల్లా మారిన బెట్టింగ్ యాప్ ల దారుణాలే ఇందుకు ప్రధానం. వాస్తవానికి బెట్టింగ్ యాప్ లనేవి ఒక్క తెలంగాణ రాష్ట్రానికో, లేక భారత దేశానికో కాదు ప్రపంచమంతా ఉన్నాయి. కానీ దురదృష్టం ఏమంటే బెట్టింగ్ యాప్ లనే జీవనాధారంగా చేసుకోవాలనే విధంగా సెలబ్రిటీలు యాప్ లను ప్రమోట్ చేయడం, తద్వారా అనేక మంది అమాయకులు వాటికి ఆకర్షితులై సర్వస్వం పోగొట్టుకుని చివరకు ప్రాణాలను సైతం వదులుకోవడం మనదగ్గరే అధికం కావడం బాధాకరం. ఎన్నో ఏళ్ళుగా సమాజాన్ని చీడపురుగుల్లా ఫట్టి పీడిస్తున్న ఈ యాప్ లపై పోలీసు శాఖ కళ్ళు తెరవక పోవడం కూడా మరో కారణం. బెట్టింగ్ యాప్ లపై పోలీసులు ఉదాసీనంగా వ్యవహరించడం, రోజురోజుకూ యాప్ లకు యువత బానిసలుగా మారడంతో పుట్టగొడుగుల్లా కొత్త కొత్త యాప్ లు పుట్టుకొచ్చాయి.

> బెట్టింగ్ యాప్ లనేవి ఒక్క తెలంగాణ రాష్ట్రానికో, లేక భారత దేశానికో కాదు ప్రపంచమంతా ఉన్నాయి. కానీ దురదృష్టం ఏమంటే బెట్టింగ్ యాప్ లనే జీవనాధారంగా చేసుకోవాలనే విధంగా సెలబ్రిటీలు యాప్ లను ప్రమోట్ చేయడం, తద్వారా అనేక మంది అమాయకులు వాటికి ఆకర్షితులై సర్వస్వం పోగొట్టుకుని చివరకు ప్రాణాలను సైతం వదులుకోవడం మనదగ్గరే అధికం కావడం బాధాకరం.

బెట్టింగ్ యాప్స్‌లో ఒరిజినల్ గేమ్స్ కంటే వర్చువల్ గేమ్స్ దందా ఎక్కువుగా నడుస్తోంది. ఒరిజినల్ గేమ్ అంటే రెండు జట్లు రియల్‌గా తలపడతాయి. ఈ గేమ్స్‌లో గెలుపోటములు జట్టు ప్రదర్శనపై ఆధార పడి ఉంటాయి. కానీ వర్చువల్ గేమ్స్‌లో మాత్రం గెలుపోటములను కొందరు వ్యక్తులు ప్రభావితం చేసే అవకాశం ఉంటుంది. బెట్టింగ్ సొమ్ము ఆధారంగా.. లాభ, నష్టాలను అంచనా వేసుకుని కొందరు గెలుపోటమును నిర్ణయించే అవకాశం ఉండొచ్చు. అలాగే రమ్మీ, నంబర్ గేమ్, కార్డు గేమ్స్‌లో గ్యాబ్లింగ్ జరిగేందుకు అవకాశాలు ఉన్నాయి. ముఖ్యంగా బెట్టింగ్ యాప్స్ నిర్వాహకులకు ఎక్కువ లాభాలు తెచ్చిపెట్టేది వర్చువల్ గేమ్స్ అనడంలో ఎలాంటి సందేహం అవసరం లేదు.

> **తెలంగాణ ప్రభుత్వం మొదటినుండీ ఆర్థిక నేరాలు, డ్రగ్స్ , సైబర్ క్రైమ్స్ పై ఉక్కుపాదం మోపుతోంది. ఓవైపు ప్రభుత్వం సెలబ్రిటీ-లకు, సామాన్యులకు ఒకే న్యాయమంటూ కఠినంగా వ్యవహరిస్తున్నా.. దొరికితే దొంగ అన్నట్లుగా దొరికేదాకా దందాలు చేస్తూ రెండుచేతులా వెనకేస్తున్నారు. దొరకగానే.. అయ్యో అలా అనుకోలేదు అంటూ స్టేట్ మెంట్లు ఇచ్చేస్తున్నారు.**

కార్డు గేమ్స్‌లో రమ్మీ, 7అప్ 7 డౌన్, తీన్‌పతి, అందర్ బహార్, పూల్ రమ్మీ, ఏకే 47, డ్రాగన్ అండ టైగర్, పప్పు, విన్ డ్రాప్ వంటి గేమ్స్‌ను ఎవరు ఆపరేట్ చేస్తారనే విషయం తెలియదు. ఈ గేమ్స్ ఫలితాలను ఎవరైనా వ్యక్తులు ప్రభావితం చేసే అవకాశం లేకపోలేదు. ఉదాహరణకు 7 అప్ 7 డౌన్ గేమ్‌లో ఒకసారి 7 అప్ మీద మొత్తం బెట్ రూ.10 వేలు, 7 డౌన్ మీద మొత్తం బెట్ రూ.11వేలు వచ్చి.. 7 మీద రూ. వెయ్యి వస్తే సాధారణంగా ఆ గేమ్‌లో ఫలితం 7 రావొచ్చు. అప్పుడు అప్, డౌన్‌పై బెట్ వేసినవాళ్లు డబ్బులు నష్టపోతారు. ఒకసారి 7 వచ్చింది కాబట్టి తరువాత అప్, డౌన్ రావొచ్చనే ఆశతో మళ్లీ అప్, డౌన్‌పై వేస్తే వరుసగా కొన్నిసార్లు 7 రావొచ్చు. అంటే బెట్టింగ్ నిర్వహకుడు తనకు అనుకూలంగా ఫలితం ఉండేలా చూసుకుంటారనడంలో ఎలాంటి అనుమానం అవసరం లేదు. అందుకే ఇలాంటి వర్చువల్ గేమ్స్ ఆడితే ఆర్థికంగ నష్టపోవడమే తప్పా ఎలాంటి ప్రయోజనం ఉండదనే విషయాన్ని గ్రహించాల్సి ఉంటుంది.

> **డ్రగ్స్ పై ప్రభుత్వం ఉక్కుపాదం మోపగా, అనేకమంది ప్రముఖుల డొంకలు కదిలాయి. కొంత కట్టడి జరిగినా.. ఇంకా పెద్ద ఎత్తున వినియోగం జరుగుతోంది. సైబర్ క్రైమ్స్ అదుపులో తెలంగాణ మొదటిస్థానంలో ఉన్నా.. ఇవి పెద్ద ఎత్తున ఇంకాఇంకా జరుగుతూనే ఉన్నాయి. ఇక బెట్టింగ్ యాప్ ల మోసానికి లెక్కే లేదు. గతంలో గుట్టుచప్పడు కాకుండా.. పందేలు కాసిన యువత, ఈజీమనీకి అలవాటు పడిన వారు ఈ ప్రమోషన్లు చూసి అప్పలు చేసి మరీ రెచ్చిపోయారు.**

తెలంగాణ ప్రభుత్వం మొదటినుండీ ఆర్థిక నేరాలు, డ్రగ్స్ , సైబర్ క్రైమ్స్ పై ఉక్కుపాదం మోపుతోంది. ఓవైపు ప్రభుత్వం సెలబ్రిటీలకు, సామాన్యులకు ఒకే న్యాయమంటూ కఠినంగా వ్యవహరిస్తున్నా.. దొరికితే దొంగ అన్నట్లుగా దొరికేదాకా దందాలు చేస్తూ రెండుచేతులా వెనకేస్తున్నారు. దొరకగానే.. అయ్యో అలా అనుకోలేదు అంటూ స్టేట్ మెంట్లు ఇచ్చేస్తున్నారు. డ్రగ్స్ పై ప్రభుత్వం ఉక్కుపాదం మోపగా, అనేకమంది ప్రముఖుల డొంకలు కదిలాయి. కొంత కట్టడి జరిగినా.. ఇంకా పెద్ద ఎత్తున వినియోగం జరుగుతోంది. సైబర్ క్రైమ్స్ అదుపులో తెలంగాణ మొదటిస్థానంలో ఉన్నా.. ఇవి పెద్ద ఎత్తున ఇంకాఇంకా జరుగుతూనే ఉన్నాయి. ఇక బెట్టింగ్ యాప్ ల మోసానికి లెక్కే లేదు. గతంలో గుట్టుచప్పుడు కాకుండా.. పందేలు కాసిన యువత, ఈజీమనీకి అలవాటు పడిన వారు ఈ ప్రమోషన్లు చూసి అప్పులు చేసి మరీ రెచ్చిపోయారు. బాలయ్య అన్ స్టాపబుల్ లో తమ అభిమాననటుడు ప్రభాస్ ను చూసి.. బెట్టింగ్ యాప్ యాడ్ ను చూసి ఏకంగా 80లక్షలు అప్పులు చేసి పోగొట్టుకున్నానని ఓ బాధితుడు పంజాగుట్ట పీఎస్ ను ఆశ్రయించాడంటే వీరి దుర్మార్గం ఊహకు అందనిది. కుటుంబాలకు కుటుంబాలు.. ఈప్రమోషన్ల మత్తులో చిక్కి ఉరితాళ్ళకు వేలాడాయి. విషం మందుల్లో విగతజీవులయ్యారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం ఈ అంశంలో గట్టిగా స్పందించడం అభినందనీయం. ఇది తూతూ మంత్రం కాకుండా యాప్స్ ను నిషేదించాలి.

నిజానికి మన దేశంలో బెట్టింగ్ సంబంధిత చట్టాలు ఒక్కో రాష్ట్రానికి ఒక్కో రకంగా ఉన్నాయి. పలు రాష్ట్రాల్లో ఆన్లైన్ బెట్టింగ్ నేరంగా పరిగణిస్తారు. మరికొన్ని రాష్ట్రాల్లో నియంత్రిత బెట్టింగ్ అమల్లో ఉంది. కేంద్ర ప్రభుత్వం కూడా దీనిపైన కొన్ని చట్టాలు చేసింది. ఇక ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ పైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడులో పూర్తిగా నిషేధం అమలులో ఉంది. అయితే సిక్కిం గోవా నాగాలాండ్ వంటి రాష్ట్రాల్లో మాత్రం నియంత్రిత బెట్టింగ్ సేవలు అమలులో ఉన్నాయి. తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్ తెలంగాణలో ఆన్లైన్ బెట్టింగ్ నేరం. బెట్టింగ్ లో పాల్గొన్న నిర్వహించిన జరిమానాతో పాటు జైలు శిక్షలు అమలులో ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం ఈ ఆన్లైన్ అక్రమ బెట్టింగ్లను అడ్డుకునేందుకు ఐటీ చట్టం 2000, ప్రివెన్షన్ ఆఫ్ మనీలాండరింగ్ యాక్ట్ (పీఎంఎల్ఏ) నిబంధనల ద్వారా కేసులు నమోదు చేస్తోంది. ఐటీ యాక్ట్, 2000 ఈ చట్టం కింద ఆన్లైన్ బెట్టింగ్ అక్రమ జూదం నిర్వహించే వెబ్ సైట్లు నడిపే వారికి మూడు సంవత్సరాల జైలు శిక్ష 1,00,000 జరిమానా ఉంటుంది. ఇక ఆన్ లైన్ లో పాల్గొంటే ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు 50 వేల రూపాయల జరిమానా ఉంటుంది. ప్రివెన్షన్ ఆఫ్ మనీలాండరింగ్ యాక్ట్ (పీఎంఎల్ఎ), 2002 చట్టం ప్రకారం బెట్టింగ్ ద్వారా మనీ లాండరింగ్ చేస్తే ఏడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు, స్వాధీనం చేసుకున్న డబ్బు మొత్తం సీజ్ అవుతుంది. పబ్లిక్ గ్యాంబ్లింగ్ యాక్ట్, 1867 చట్టం ప్రకారం అక్రమ బెట్టింగ్ నిర్వహణ చేస్తే ఒక నెల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంది. అలాగే జరిమానా కూడా ఉంటుంది.

> ఎన్నో ఏళ్ళుగా సమాజాన్ని చీడపురుగుల్లా ఫట్టి పీడిస్తున్న ఈ యాప్ లపై పోలీసు శాఖ కళ్ళు తెరవక పోవడం కూడా మరో కారణం. బెట్టింగ్ యాప్ లపై పోలీసులు ఉదాసీనంగా వ్యవహరించడం, రోజురోజుకూ యాప్ లకు యువత బానిసలుగా మారడంతో పుట్టగొడుగుల్లా కొత్త కొత్త యాప్ లు పుట్టుకొచ్చాయి. బెట్టింగ్ యాప్స్‌లో ఒరిజినల్ గేమ్స్ కంటే వర్చువల్ గేమ్స్ దందా ఎక్కువుగా నడుస్తోంది. ఒరిజినల్ గేమ్ అంటే రెండు జట్లు రియల్‌గా తలపడతాయి. ఈ గేమ్స్‌లో గెలుపోటములు జట్టు ప్రదర్శనపై ఆధారపడి ఉంటాయి. కానీ వర్చువల్ గేమ్స్‌లో మాత్రం గెలుపోటములను కొందరు వ్యక్తులు ప్రభావితం చేసే అవకాశం ఉంటుంది. బెట్టింగ్ సొమ్ము ఆధారంగా.. లాభ, నష్టాలను అంచనా వేసుకుని కొందరు గెలుపోటమును నిర్ణయించే అవకాశం ఉండొచ్చు. అలాగే రమ్మీ, నంబర్ గేమ్, కార్డు గేమ్స్‌లో గ్యాబ్లింగ్ జరిగేందుకు అవకాశాలు ఉన్నాయి.

తెలుగు రాష్ట్రాల్లో ఆన్లైన్ బెట్టింగ్ యాప్ నిర్వహించడం లేదా ఆన్లైన్ బెట్టింగ్ లో పాల్గొంటే శిక్షలు అమల్లో ఉన్నాయి వీటి కోసం ప్రత్యేకంగా చట్టాలు ఉన్నాయి. తెలంగాణ గేమింగ్ (అమెండ్‌మెంట్) యాక్ట్, 2017, ఆంధ్రప్రదేశ్ గేమింగ్ (అమెండ్‌మెంట్) యాక్ట్, 2020 ద్వారా ఆన్లైన్ బెట్టింగ్ లో పాల్గొంటే ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు ఐదు వేల రూపాయల జరిమానా ఉంటుంది. ఇక ఆన్లైన్ బెట్టింగ్ యాప్ నడిపినట్లు అయితే మాత్రం రెండు సంవత్సరాల జైలు శిక్షతో పాటు పదివేల రూపాయల జరిమానా ఉంటుంది. చట్టాలు, శిక్షలు, ఉల్లంఘనల వల్ల కలిగే నష్టం తదితర అంశాలన్నింటిపై పూర్తి స్థాయి అవగాహన కలిగినప్పటికీ తప్పులు చేసి చేతులు కాల్చుకున్న వారు ఇప్పుడు తమను వదిలేయండంటూ ప్రాదేయపడటం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. చట్ట విరుద్ధమైన కార్యకలాపాలను ప్రోత్సహించి యువతను చెడు మార్గంలోకి తీసుకు వెళ్ళి సామాన్యులను నిలువునా దోపిడీ చేసిన సంస్థలను ప్రోత్సహించేలా యాక్టింగ్ చేసి లక్షల్లో డబ్బులు తీసుకున్న వారు ప్రస్తుతం ఒక విషయాన్ని విస్మరించి ప్రవర్తిస్తున్నారు. యాప్ ల వల్ల సర్వస్వం కోల్పోయి చివరకు దిక్కులేక బలవన్మరణం పాలయ్యారు. అలా ఆత్మహత్యలకు పాల్పడ్డ వారి కుటుంబాలకు ఏ రకంగా న్యాయం చేస్తారనేది చెప్పాల్సిన బాధ్యత ఉందన్న విషయాన్ని విస్మరించడం బాధాకరం.

> నిజానికి మన దేశంలో బెట్టింగ్ సంబంధిత చట్టాలు ఒక్కో రాష్ట్రానికి ఒక్కో రకంగా ఉన్నాయి. పలు రాష్ట్రాల్లో ఆన్లైన్ బెట్టింగ్ నేరంగా పరిగణిస్తారు. తెలుగు రాష్ట్రాల్లో ఆన్లైన్ బెట్టింగ్ యాప్ నిర్వహించడం లేదా ఆన్లైన్ బెట్టింగ్ లో పాల్గొంటే శిక్షలు అమల్లో ఉన్నాయి. వీటి కోసం ప్రత్యేకంగా చట్టాలు ఉన్నాయి. తెలంగాణ గేమింగ్ (అమెండ్‌మెంట్) యాక్ట్, 2017, ఆంధ్రప్రదేశ్ గేమింగ్ (అమెండ్‌మెంట్) యాక్ట్, 2020 ద్వారా ఆన్లైన్ బెట్టింగ్ లో పాల్గొంటే ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు ఐదు వేల రూపాయల జరిమానా ఉంటుంది. ఇక ఆన్లైన్ బెట్టింగ్ యాప్ నడిపినట్లు అయితే మాత్రం రెండు సంవత్సరాల జైలు శిక్షతో పాటు పదివేల రూపాయల జరిమానా ఉంటుంది.

> బాలయ్య అన్ స్టాపబుల్ లో తమ అభిమాననటుడు ప్రభాస్ ను చూసి.. బెట్టింగ్ యాప్ యాడ్ ను చూసి ఏకంగా 80లక్షలు అప్పలు చేసి పోగొట్టుకున్నానని ఓ బాధితుడు పంజాగుట్ట పీఎస్ ను ఆశ్రయించాడంటే వీరి దుర్మార్గం ఊహకు అందనిది. కుటుంబాలకు కుటుంబాలు.. ఈప్రమోషన్ల మత్తులో చిక్కి ఉరితాళ్ళకు వేలాడాయి

**రచనలకు ఆహ్వానం**

ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.

మీ రచనలు పంపాల్సిన చిరునామా:
mahaapatrika@gmail.com
whatsapp-
74369 39999

# ఈ ఏడాది ఉగాది సంవత్సరం కొత్త పేరేంటో తెలుసా?

ఉగాది మన తొలి తెలుగు పండుగ. తెలుగు కొత్త సంవత్సరం ఆరంభమయ్యే రోజు హిందూ క్యాలెండర్ ప్రకారం చైత్రమాసంలో మొదటి రోజు ఉగాదిని నిర్వహించుకుంటాం. ఈసారి మార్చి 30న ఉగాది వచ్చింది. సాధారణంగా మార్చి లేదా ఏప్రిల్ నెలలోనే ఉగాది ఏర్పడుతుంది. 2025లో మార్చి 30న మనం ఉగాది పండుగ రోజు నిర్వహించుకోబోతున్నాము.

**ఒక్కోరాష్ట్రంలో ఒక్కోలా**

మహారాష్ట్రలో ఉగాదిని గుడిపడ్వా బాగా నిర్వహించుకుంటారు. ఇది అక్కడ అతిపెద్ద పండుగ. ఎంతోమంది గ్రామాలకు వెళ్లి ఈ పూజలు నిర్వహించుకుని వస్తారు. అలాగే కేరళ, బెంగాల్, కేరళ రాష్ట్రాల్లో కూడా ఉగాదిని నిర్వహించుకుంటారు.సిక్కులు 'వైశాఖి' పండుగకు ఎంతో ప్రాధాన్యత ఇస్తారు. ఇక బెంగాలీలు 'పోయిలా బైశాఖి' అనే పేరుతో ఉగాదిని నిర్వహించుకుంటారు. మలయాళీలు విషు అనే పేరుతో ఉగాది పండుగను జరుపుకుంటారు. దేశవ్యాప్తంగా ఉన్న ఎంతోమంది ఉగాదిని రకరకాల పేరుతో పిలుచుకొని నిర్వహించుకుంటారు. ఉగాది వస్తుందంటే వారం రోజులు ముందు నుంచే ఇంట్లో పనులు మొదలైపోతాయి. ఇల్లును పరిశుభ్రంగా చేసుకుంటారు. రంగవల్లులు ఇంటి ముందు కళకళలాడిపోతాయి. మామిడి ఆకుల తోరణాలు కడతారు. దానధర్మాలు చేస్తారు. పిండి వంటలు చేస్తారు. పూజలు పునస్కారాలు ఆరోజు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా ఉగాది పచ్చడి ఎంతో ముఖ్యమైనది. ఆరోజు ఉగాది పచ్చడి తిన్నాకే ఇంకేదైనా ఆహారం తింటారు. తలకు స్నానం చేసి కొత్త బట్టలు ధరించి పిండి వంటలతో ఇష్టదైవాన్ని పూజిస్తారు. ఆరోజు పులిహోర, బొబ్బట్లు కచ్చితంగా ఉండాల్సిందే. ఉగాది రోజు చేసే పూజ ఆ ఏడాదంతా శుభాలు అందిస్తుందని చెప్పుకుంటారు. ఏడాదంతా ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలని కోరుకునేవారు. ఉగాది పండుగ రోజు ఆ దైవాన్ని ప్రార్థిస్తారు. ఉగాది పచ్చడిని బెల్లం, పులుపు, కారం, చేదు, తీపి, వగరు... ఇలా షడ్రుచులతో తయారుచేస్తారు. ఇందులో ముఖ్యమైనది వగరు. ఇది ఉగాదికి వచ్చే మామిడి పంట ద్వారా వస్తుంది. ఈ రోజు మీరు ఏ పనిని మొదలుపెట్టినా విజయవంతమవుతుందని కూడా చెప్పకుంటారు. అందుకే ఎంతోమంది ఉగాది రోజు కొత్త వాహనాలను కూడా కొంటూ ఉంటారు. ఉగాది రోజు చేసే మరొక పని పంచాంగ శ్రవణం. ఆ ఏడాదంతా జీవితం ఎలా ఉంటుందో తెలుసుకునేందుకు పంచాంగ శ్రవణం చెప్పుకుంటారు. రాశి ఫలాలు తెలుసుకొని ఎలాంటి పరిహారాలు దేవతలకు చేయాలో కూడా ఉంటారు.

**ఉగాది పదం పుట్టుక**

యుగాది అనే పదం నుంచి ఉగాది పుట్టిందని చెప్పకుంటారు. యుగానికి ఆది అంటే ఏడాది ప్రారంభాన్ని ఈ పదం సూచిస్తుంది. మన పంచాంగం ప్రకారం ఒక్కో తెలుగు సంవత్సరానికి ఒక్కో పేరు ఉంటుంది. గత ఏడాది ఉగాదిని క్రోధినామ సంవత్సరంతో నిర్వహించుకున్నాం. ఈసారి విశ్వావసు నామ సంవత్సరంగా ఉగాది పండుగను నిర్వహించుకుంటాం. కేవలం తెలుగు వారికే కాదు భారతదేశంలో ఎన్నో రాష్ట్రాల వారికి ఉగాది ప్రత్యేకమైన పండుగ.



## రాజేంద్రనగర్ ఉప ఎన్నికలో బిజెపి జెండా ఎగరవేస్తాం

**రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు పంతంకి రాజ్ భూపాల్ గౌడ్**



**రంగారెడ్డి జిల్లా, మహా :** రాజేంద్రనగర్లో ఉప ఎన్నికలు వస్తే బిజెపి జెండా ఎగరాలని రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు పంతంకి రాజ్ భూపాల్ గౌడ్ అన్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డర్ రాష్ట్ర మాజీ సభ్యులు, బిజెపి నాయకులు కోలన్ ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం వందమంది బిజెపి నాయకులు, కార్యకర్తలతో భారీ ర్యాలీగా తరలి వెళ్లి, నూతన బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడుగా ఎన్నికైన పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ను ఘనంగా గజమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కొత్త పాత అని తేడా లేకుండా బిజెపి నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పని చేయాలన్నారు. గ్రామస్థాయి నుండి పార్టీబలోపేతానికి కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక కార్యక్రమాలు ప్రజలు వద్దకు తీసుకెళ్లి ప్రజలను చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా బిజెపి అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. బూత్ స్థాయి నుంచి ప్రతి ఒక్కరు కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని ప్రజలు బిజెపి ఎమ్మెల్యే గెలవడానికి కృషి చేశారు. కానీ స్వల్ప మెజార్టీతో సీటు కోల్పోవాల్సి వచ్చిందన్నారు. ఇప్పుడు ఉప ఎన్నికవస్తే రాజేంద్రనగర్ నియోజకవర్గంపై బీజేపీ జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు రాష్ట్ర మాజీ సభ్యులు, బిజెపి నాయకులు ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ, బిజెపి జిల్లా అధ్యక్షులుగా పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ను నియమించడం చాలా సంతోషమని, జిల్లాలో బిజెపి తిరుగులేని శక్తిగా ఎదుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. జరగబోయే స్థానిక ఎన్నికల్లోకూడా శంషాబాద్ మండలం, మున్సిపాలిటీలో బిజెపి జెండా ఎగరవేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నాయకుడు వంశీ యాదవ్, గోవర్ధన్ రెడ్డి, కమలమ్మ, సుధాకర్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, రమేష్, మల్లికార్జున్ గౌడ్, రాహుల్, శివ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ నగరపాలక సంస్థపై కాషాయ జెండా రెపరెపలాడాలి బీజేపీ జిల్లా శాఖ

- కేంద్రమిచ్చిన స్మార్ట్ సిటీ నిధులతోనే కరీంనగర్ పట్టణ ముఖచిత్రం మారింది
- 800 కోట్ల తో కరీంనగర్ ని అభివృద్ధి చేసిన ఘనత కేంద్ర ప్రభుత్వానిదే
- కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలేప్పుడువచ్చినఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి



**కరీంనగర్, మహా:** కేంద్రమిచ్చిన స్మార్ట్ సిటీ హోదాతో కరీంనగర్ రూపురేఖలు, ముఖచిత్రం మారిపోయిందని, దాదాపు 800 కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులతో పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని , కరీంనగర్ ని అభివృద్ధి చేసిన ఘనత కేంద్ర ప్రభుత్వానికి, పార్లమెంటు సభ్యులు, కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ కే దక్కుతుందని బిజెపి నేతలు వ్యాఖ్యానించారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రోజున కరీంనగర్లోని ఎస్ బి ఎస్ ఫంక్షన్ హాల్ లో కరీంనగర్ పట్టణ నాయకుల కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, డి శంకర్ , మాజీ జిల్లా అధ్యక్షులు బాసర సత్యనారాయణ రావు మాజీ డిప్యూటీ మేయర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిలపు రమేష్, కోమల ఆంజనేయులు, బంగారు రాజేంద్రప్రసాద్, మాజీ ఎంపీపీ వాసాల రమేష్, పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదెలు, మహిళా మోర్చా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ లు మాట్లాడి, కరీంనగర్ పట్టణ బిజెపి శ్రేణులకు నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ముఖ్యంగా కరీంనగర్ కార్పొరేషన్ ఎలక్షన్లు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. కరీంనగర్ పట్టణంలోని ప్రధాన రహదారులు, పలు ప్రాంతాల్లోని అంతర్గత రోడ్లు , డ్రైనేజీలు , నూతన నిర్మాణాలను స్మార్ట్ సిటీ కింద చెప్పటం జరిగిందని, పదేళ్లుగా కరీంనగర్ లో జరిగిన అభివృద్ధి అంతా కేంద్రం ఇచ్చిన నిధులతోనేనని, ఈ నిధులను సాధించడం కోసం కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ఎంతో కృషి చేశారన్నారు. కరీంనగర్ పట్టణ అభివృద్ధి కోసం బిజెపి కట్టుబడి ఉందన్నారు. ప్రధానంగా కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందని తెలిపారు. ఇటీవలే కేంద్ర మంత్రి కట్టర్ చేతుల మీదుగా అమృత్ పథకం కింద కరీంనగర్ హౌసింగ్ బోర్డ్ లో 24 గంటల మంచినీటి సదుపాయాన్ని ప్రారంభించుకోవడం జరిగిందని, త్వరలో కరీంనగర్ పట్టణ వ్యాప్తంగా ప్రజలకు 24 గంటల మంచినీటి సౌకర్యాన్ని అందించడం కోసం కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ తగిన కృషి చేస్తున్నారన్నారు. ఇన్నేళ్లుగా కరీంనగర్ పట్టణ అభివృద్ధి బిజెపి కంకణం కట్టుకుని పనిచేస్తుంటే గత బిఆర్ఎస్ ప్రభుత్వం , నేటి ప్రభుత్వం చేతులు ముడుచుకొని కూర్చుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలైనా కరీంనగర్ పట్టణ అభివృద్ధి కోసం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఘాటుగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు విశ్వసించడం లేదని , ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలతో ఇది తేటతెల్లమైందని, రోజురోజుకీ కాంగ్రెస్ గ్రాఫ్ దారుణంగా పడిపోతుందన్నారు. అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ అడ్డగోలు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేయడంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర ప్రజా వ్యతిరేకత మొదలైందన్నారు . ఇక బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో పోటీ చేయడానికే భయపడుతుందని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయలేక తోక ముడిచిందన్నారు. ప్రస్తుతం బిఆర్ఎస్ ఓ ఔటెటెడ్ పార్టీగా మారిందన్నారు. ప్రజలంతా బిజెపి మోడీ నాయకత్వాన్ని, పాలనను కోరుకుంటున్నారన్నారు. కరీంనగర్లో బిజెపి బలంగా ఉందని, స్థానికంగా కేంద్ర మంత్రి ఉన్నారని , జరగబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎలక్షన్ లో బిజెపి శక్తి చాటి చెప్పడానికి పార్టీ నాయకులు కార్యకర్తలు సిద్ధం కావాలన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ పై కాషాయ జెండా రెపరెపలాడే లక్ష్యంతో బిజెపి శ్రేణులంతా పనిచేయాలన్నారు. ఇట్టి సమావేశంలో బిజెపి జిల్లా నాయకులు, వివిధ మోర్చాల అధ్యక్షులు , తాజా మాజీ కార్పొరేటర్లు, కరీంనగర్ జోన్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్చార్జులు, పోలింగ్ బూత్ బాధ్యులు , పట్టణ ముఖ్య నేతలు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### భార్యను దారుణంగా
## హతమార్చిన భర్త

- గొడ్డలితో గొంతు నరికి చంపిన భర్త
- పోలీసుల అదుపులో నిందితుడు



**రంగారెడ్డి జిల్లా, షాద్నగర్ మహా :** తాగడానికి డబ్బులు ఇవ్వలేదని అతి దారుణంగా భార్యను గొడ్డలితో నరికి చంపిన సంఘటన ఫారుక్ నగర్ మండలం, అయ్యవారిపల్లిలో చోటుచేసుకుంది. షాద్ నగర్ పట్టణ సిఐ విజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం, ఫరుక్ నగర్ మండలం, అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన, పరుశరాములు కుటుంబ బాధ్యతలు పట్టించుకోకుండా జులాయిగా తిరుగుతూ, మద్యానికి బానిసైన పరశురాములు, మద్యం డబ్బుల కోసం తన భార్యను డిమాండు చేయగా ఆమె ఇవ్వలేదనే కోపంతో భార్య జానమ్మను గురువారం రాత్రి గొడ్డలితో గొంతు పై నరికి హతమార్చినట్టు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రి తరలించినట్లు తెలిపారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు వెల్లడించారు.

## సాహసోపేతమైన నిర్ణయాలు కాంగ్రెస్తోనే సాధ్యం

- ఎస్సీ వర్గీకరణ బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం
- రాష్ట్ర చరిత్రలో మునుపెన్నడూ లేని నిర్ణయం
- యువ వికాసంతో యువతకు అండగా ప్రభుత్వం
- సీఎం ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



**రంగారెడ్డి జిల్లా, మహా :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణపై చట్టబద్ధత, బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం మరియు తెలంగాణ నిరుద్యోగులకు అండగా యువ వికాసం పథకం తీసుకువచ్చిన సందర్భంగా మంచాల మండల కేంద్రంలో, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, రాఘవ కురుమ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సికిందర్ రెడ్డి పాల్గొని, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా సికిందర్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ బిల్లు చారిత్రాత్మకమని కొనియాడారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు అనుగుణంగా పాలన కొనసాగిస్తూ, ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ, యువ వికాసంతో యువత, ప్రజల ప్రశంసలు పొందుతూ ప్రజా పాలన సాగిస్తున్న, రాష్ట్ర ముఖ్యమంత్రికి, స్థానిక ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజలపై చిత్తశుద్ధి నమ్మకంతో ప్రజలకు అందాల్సిన ఫలాలను, భవిష్యత్ తరాలవారు పొందేలా చారిత్రాత్మకమైన, రాష్ట్ర చరిత్రలో మునుపెన్నడు లేని విధంగా సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకోవడం ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీ నిబద్ధతను తెలియజేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం తోనే పేద ప్రజలకు, యువతకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వింజమూరి రాంరెడ్డి, రాష్ట్ర మహిళ కాంగ్రెస్ నాయకురాలు గుండమోని జయమ్మ మల్లేష్, మాజీ ఎంపీటీసీలు ఎద్మ నరేందర్ రెడ్డి, జయనందం, మాజీ సర్పంచులు రమాకాంత్ రెడ్డి, సదానందం, సత్తయ్య, మంగశ్రీనివస్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏర్పుల రాజు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శులు రావుల నాగరాజ్, చేతల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షన్ 2024 ఫీడ్ బ్యాక్ అందించేలా అవగాహన కల్పించండి

**బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజి వాకడే**



**వరంగల్, మహా :** స్వచ్ఛ సర్వేక్షన్2024 యందు ఫీడ్ బ్యాక్ (ప్రజాభిప్రాయం) అందించేలా అవగాహన కల్పించాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజి వాకడే అధికారులను ఆదేశించారు. శుక్రవారం మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్ల (సి ఓ)తో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్2024 యందు సిటిజన్ ఫీడ్ బ్యాక్ లో నగరానికి ఎక్కువ మార్కులు సాధించడానికి ప్రజలను భాగస్వాములను చేసి సమాచారం అందజేయడం వల్ల నగరానికి మంచి స్కోరు లభిస్తుందని అ దిశగా సీవోలు రిసోర్స్ పర్సనల్ ద్వారా ఫీడ్ బ్యాక్ అందించేలా చూడాలని ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఈనెల 31 తో 25% రిబేట్ ముగుస్తున్నందున పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా ఆర్పి లు ఫోన్లు ద్వారా సమాచారం అందించేలా చూడాలని ఈనెల చివరకు ఆర్థిక సం. ముగుస్తున్నందున బల్దియా కు బకాయి పడి ఉన్న ఇప్పటివరకు ఆస్తి నల్లా పన్నుల కు చెల్లించని వారికి మెప్మా విభాగం ద్వారా ఆర్పీలు రెడ్ నోటీసులు అందజేసి పన్నులు చెల్లించేలా కృషి చేయాలని ఈ సందర్భంగా కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ (అడ్మిన్) రాజేశ్వరరావు, టి ఎం సి రమేష్, సి ఓ లు సఫియా, శ్రీలత, సకినాల రమేష్, స్వాతి, అలీ, తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి హాస్టల్ భవన నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

- గత కొంతకాలంగా నిలిచిన పనులు.. త్వరగా పూర్తి చేయాలి అధికారులకు ఆదేశాలు

**జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి**





**రంగారెడ్డి జిల్లా, మహా :** బుద్వేల్ గ్రామ పరిధిలో కేటాయించిన 15 ఎకరాల స్థలంలో రాజ బహదూర్ వెంకట్రామిరెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న రెడ్డి హాస్టల్, విద్యాసంస్థల భవన సముదాయాల పనులను వేగవంతం చేయాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాజేంద్రనగర్ మండలం, బుద్వేల్ లో 13.63 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న భవన నిర్మాణాల పనులను జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...10 కోట్ల రూపాయలను ఓడిఎఫ్ నిధుల కింద మంజూరు చేయడం జరిగిందని, మిగతా మూడు కోట్ల 63 లక్షలు సొసైటీ తమ వాటాగా నిధులు విడుదల చేసిందని తెలిపారు. పనులు గత కొంత కాలంగా నిలిచిపోవడానికి గల కారణాలను సంబంధిత కాంట్రాక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. తదుపరి కాంట్రాక్టర్ పనులు చేయకుండా నిలుపుదల ఎందుకు చేశారో తెలపాలని కలెక్టర్ అన్నారు. ఇప్పటికైన పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులకు కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాజ బహదూర్ వెంకట్రాంరెడ్డి, ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు వెంకట్ రంగారెడ్డి, సెక్రటరీ మోహన్ రెడ్డి, ఈ.ఈ పంచాయతీరాజ్ రామకృష్ణ, డి.ఈ ఖలీముద్దీన్ తదితర రెడ్డి సంఘ సభ్యులు, రాజేంద్రనగర్ ఎమ్మార్వో రాములు తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

**కాటారం, మహా :** విద్యార్థుల భవిష్యత్తుకు తొలిమెట్టుగా భావించే పదవ తరగతి పరీక్షలు శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పరీక్షలు ఏప్రిల్ 4వ తేదీతో ముగుస్తాయి. జిల్లాలో 20 పరీక్షా కేంద్రాలలో 3449 విద్యార్థులకు 3441 మంది విద్యార్థులు హాజరైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ తెలిపారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సింగరేణి పాఠశాల, ఆశ్రమ పాఠశాల పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కాటారం సబ్ డివిజన్ కేంద్రంలో గల ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాల, ఆదర్శ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మూడు పరీక్ష కేంద్రాలను జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి తనిఖీ చేశారు. జిల్లాలోని పరీక్ష కేంద్రాలలో వైద్యము, కరెంటు, రవాణా సౌకర్యము తదితర మౌలిక వసతులు ఏర్పాటు చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రాల వద్ద 144వ శిక్షను విధించినట్లు పోలీసు శాఖ వారు బందోబస్తు నిర్వహించినట్లు తెలిపారు. కాటారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజు, పరీక్షా కేంద్రాల హెచ్చోడీలు పాల్గొన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఎస్ టి పిల ఏర్పాటుకు స్థలాల పరిశీలన చేయండి

**నగర మేయర్ గుండు సుధారాణి**



**వరంగల్ మహా :** అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యు జీ డి) ఏర్పాటు లో భాగంగా ఏర్పాటు చేయనున్న సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ (ఎస్ టి పి) లకు స్థలాల పరిశీలన చేయాలని నగరం మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. ఎస్ టి పి ల ఏర్పాటు కోసం నగర పరిధి ఆరేపల్లి ప్రాంతం లో గల అగ్రికల్చర్ కేంద్రం వారి వ్యవసాయ క్షేత్రం, బొల్లి కుంట ప్రాంతాల్లో మేయర్ క్షేత్ర స్థాయి లో పర్యటించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఎస్ టి పి ల ఏర్పాటుకు గుర్తించబడిన జోన్ లలో ఇప్పటికే కొన్ని స్థలాలను ఎంపిక చేయడం జరిగిందని మిగితా ఎస్ టి పి ల ఏర్పాటుకు స్థలాల గుర్తింపు చేపట్టాల్సి ఉన్నందున అన్ని అంశాలను దృష్టిలో ఉంచుకొని అనువైన స్థలాలను ఎంపిక చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఏ సి పి శ్రీనివాస్ రెడ్డి, ఈ ఈ లు శ్రీనివాస్, మహేందర్, డి ఈ లు రంగారావు, కృష్ణ మూర్తి, కన్సల్టెంట్ ప్రతినిధి, తదితరులు పాల్గొన్నారు.

## నిర్దేశిత లక్ష్యాలను బ్యాంకర్లు సాధించాలి

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**




**జనగామ, మహా :** ప్రాధాన్యత కలిగిన రంగాలకు అధిక మొత్తంలో రుణాలు మంజూరు చేసి జిల్లా అభివృద్ధికి బ్యాంకులు తోడ్పాటు నందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శుక్రవారం , జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో బ్యాంకర్ లతో (డీసీసీ/డీఎల్ఆర్సీ) జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని రూరల్, సెమీ అర్బన్, అర్బన్ లలో మొత్తం వివిధ బ్యాంకుల వారీగా 63 బ్రాంచులు ఉండగా, వాటిల్లోని వివిధ రుణాల వారీగా క్షుణ్ణంగా కలెక్టర్ సమీక్షించారు. ఈ క్రమంలో వార్షిక ప్రణాళికకు సంబంధించి ఉన్న 202425 సంవత్సరానికి లక్ష్యం రూ. 4569.48 కోట్లు కాగా, మూడవ త్రైమాసికానికి రూ.3040.59 కోట్లతో 66.54 శాతం లక్ష్యాలను సాధించామని, వ్యవసాయ రుణాలకు గాను 70.89%, దీర్ఘకాలిక వ్యవసాయ రుణాలకు 71.35%, ప్రాధాన్యత రంగాలకు 59.31% మంజూరు చేశామని, ఈ సంవత్సరం లక్ష్యం రూ. 4045.72 కోట్లకు గాను 2399.62కోట్లు ప్రాధాన్యత రంగాలకు మంజూరు చేయగా, ఆ ప్రాధాన్యత రంగాల లక్ష్యం రూ. 523.76కోట్లు కాగా, రూ.640.97 కోట్లు 122.38 శాతం మంజూరు చేశామని ఎల్డీఎం కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ రుణాలపై విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఆయా రంగాలకు రుణాల పంపిణీలో నిర్దేశిత లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించేందుకు బ్యాంకర్లు కృషి చేయాలన్నారు మైక్రో, స్మాల్ తోపాటు మీడియం ఎంటర్ప్రైజెస్ వ్యాపార విస్తరణ లేదా కొత్త ఎంటర్ప్రైజెస్ ఏర్పాటు కోసం రుణాలను అందించేందుకు మేళా లను ఏర్పాటు చేయాలన్నారు వీధి వ్యాపారులకు విరివిగా ముద్రరుణాలతో పాటు స్టాండ్ అప్ ఇండియా కింద రుణాలు అందించాలన్నారు. రోజు రోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రతీ బ్యాంకు వద్ద చలివేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. చివరగా నాబార్డు వారి 2025 26 సంవత్సరంకి సంబందించిన పోటేన్షియల్ లింకేడ్ క్రెడిట్ ప్లాన్ పుస్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు ఈ సమన్వయ సమావేశంలో ఆర్బీఐ ఏజీఎం శ్రావ్య, నాబార్డ్ ఏజీఎం చంద్రశేఖర్, ఎల్డీఎం శ్రీధర్, డీఏఓ రామారావు నాయక్, వివిధ శాఖల అధికారులు, వివిధ బ్యాంకుల కంట్రోలర్స్, మేనేజర్ లు, తదితరులు పాల్గొన్నారు.




### డ్రంక్ అండ్ డ్రైవ్ నిందితులకు
## కమ్యూనిటీ సర్వీస్ ప్రోగ్రాం

**ములుగు, మహా :** ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారికి కమ్యూనిటీ సర్వీస్ ప్రోగ్రాం లో భాగంగా సామాజిక సేవ చేయించినట్లు ఎస్సై వెంకటేశ్వర్ రావు తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుండిన వారిని ములుగులోని కోర్టులో ప్రవేశపెట్టగా సీనియర్ సివిల్ జడ్జి కన్నయ్యలాల్ వారిని నాలుగు గంటలపాటు సేవ చేయించాలని ఆదేశించారు. దీంతో ఎస్సై వెంకటేశ్వర్ రావు ములుగులోని ఏరియా ఆస్పత్రి ఆవరనలో పిచ్చిమొక్కల తొలగింపు, చెత్త ఏరివేయడం లాంటి పనులు చేయించారు. మద్యం తాగి వాహనాలు నడపొద్దని, ప్రమాదాల నివారణకు గాను ఈ చర్యలు చేపట్టినట్లు ఎస్సై వివరించారు. జరిమానా, కమ్యూనిటీ సర్వీసెస్ తో మార్పు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

### సెంట్రల్ యూనివర్సిటీలో వచ్చే ఏడాది
## కొత్త కోర్సులు ప్రారంభిస్తాం

**287ఎకరాలకు కాంపౌండ్ వాల్ త్వరలో నిర్మిస్తాం**

- సీపీడబ్ల్యూ ఆధ్వర్యంలో స్థల పరిశీలన జరిగింది
- పూర్తిస్థాయి ఇన్ఫ్రాస్ట్రక్చర్పై దృష్టిసారిస్తున్నాం
- సమ్మక్క, సారలమ్మ జాతీయ గిరిజన యూనివర్సిటీ వీసీ వైఎల్ శ్రీనివాస్






**ములుగు, మహా :** సమ్మక్క, సారలమ్మ జాతీయ గిరిజన విశ్వవిద్యాలయంలో వచ్చే ఏడాది నుంచి విద్యార్థులకు కావాల్సిన కొత్త కోర్సులను అందుబాటులోకి తీసుకువస్తామని, అందుకు గాను మొదట పూర్తిస్థాయి ఇన్ఫ్రాస్ట్రక్చర్ నిర్మాణంపై దృష్టిసారించామని యూనివర్సిటీ మొట్టమొదటి వైస్ ఛాన్సలర్ వైఎల్ శ్రీనివాస్ స్పష్టం చేశారు. సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్మెంట్ వరంగల్ ప్రతినిధి మనీష్ వర్మ తదితర బృందం సభ్యులతో కలిసి యూనివర్సిటీకి సంబంధించిన ప్రాంతాన్ని కలియతిరిగి చేపట్టాల్సిన పనులపై చర్చించామని వెల్లడించారు. శుక్రవారం ములుగు మండలం జాకారంలోని యూనివర్సిటీ తాత్కాలిక తరగుతులు నిర్వహిస్తున్న వైటీసీలో నోడల్ ఆఫీసర్ వంశీతో కలిసి వీసీ వైఎల్ శ్రీనివాస్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీపీడబ్ల్యూ అధికారులతో కలిసి క్యాంపస్ తిరిగి ఏం పనులు చేయాలి, ప్లానింగ్ ఏంటి, భూమి విస్తీర్ణం, తదితర అంశాలపై చర్చించామన్నారు. ఇంటర్నేషనల్ ప్రమాణాలు అందుబాటులోకి తీసుకువచ్చి విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి చేస్తామన్నారు. యూనివర్సిటీ కోసం ప్రభుత్వం నుంచి 287ఎకరాల భూమి కేటాయించడం జరిగిందని, 50ఎకరాలు అటవీ ప్రాంతం కలిగి ఉందన్నారు. మొదట క్యాంపస్ ల్యాండ్ చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించేందుకు గాను రూ.24కోట్ల ప్రతిపాదనలు సిద్ధం చేశారన్నారు. 287ఎకరాల చుట్టూ శాశ్వత ప్రాతిపదికన కాంపౌండ్ వాల్ తోపాటు 50ఎకరాల అటవీ భూమి చుట్టూ బయో ఫెన్సింగ్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. 10రోజుల్లో టెండర్ వేసి ప్రక్రియ పూర్తవుతుందన్నారు. అదేవిధంగా క్యాంపస్ పరిధిలో నల్లరేగడి, కొండ, మొరం స్వభావమున్న మట్టి ఉందని, దానిని టోపో గ్రాఫికల్ సర్వే నిర్వహిస్తారని తెలిపారు. ఈ క్రమంలో మాస్టర్ ప్లాన్ తయారు చేస్తామన్నారు.

**ట్రైబల్ స్టడీ సెంటర్ ఏర్పాటు**

ములుగు ప్రాంతం గిరిజన, ఆదివాసీలతో కూడుకున్నదని, వారి స్థితిగతులు, కల్చర్, వేఆఫ్ లివింగ్, ఎకానమీ తదితర అంవాలపై రీసర్చ్ చేసేందుకు గాను ట్రైబల్ స్టడీ సెంటర్ ను ఏర్పాటు చేస్తామన్నారు. పూర్తిస్థాయిలో ఈ ప్రాంతంలో అధ్యయనం జరిపి నివేదికను భారత ప్రభుత్వానికి సబ్మిట్ చేస్తామన్నారు. ఇక్కడి ప్రజల జీవన విధానాన్ని పరిశీలిస్తూ అవగాహన పెంచుకునేందుకు ఈ రీసెర్చ్ ఉపయోగపడుతుందన్నారు. త్వరలోనే పూర్తిస్థాయిలో బాధ్యతలు స్వీకరించి సమ్మక్క, సారలమ్మ జాతీయ గిరిజన విశ్వవిద్యాలయాన్ని అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి యూనివర్సిటీ అభివృద్ధి, విద్యార్థుల ఎదుగుదలకు కృషి చేస్తానని వీసీ వైఎల్శ్రీనివాస్ వెల్లడించారు. ఆయన వెంట హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్, సమ్మక్క సారలమ్మ గిరిజన యూనివర్సిటీ ఓఎస్డీ వంశీ ఉన్నారు.

## వరుసగా 4 రోజులు నిలిచిపోనున్న బ్యాంకు సేవలు

**వరంగల్ మహా :** వరుసగా బ్యాంకులకు నాలుగు రోజులు సెలవులు వచ్చాయి. ఈనెల 22 (నాలుగో శనివారం) 23 (ఆదివారం) 24, 25 బ్యాంకుల సమ్మె బ్యాంక్ ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారం కోసం ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ ఐబీఏ తో జరిగిన చర్చలు విఫలం కావడంతో బ్యాంక్ యూనియన్లు సమ్మెకు పిలుపునిచ్చారు. రెండు రోజుల పాటు బ్యాంకుల సమ్మెతో భారత ఆర్థిక రంగం స్తంభించిపోనుంది ఈ సమ్మెలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకులతో పాటు ప్రాంతీయ, గ్రామీణ బ్యాంకు సిబ్బంది కూడా పాల్గొననున్నారు. అయితే వచ్చే వారంలో బ్యాంకుల సమ్మె అయినప్పటికీ ముందు నుంచే అనగా మార్చి 22 నుంచే బ్యాంకు సేవలు నిలిచిపోనున్నాయి. మార్చి 22న నాల్గవ శనివారం, తరువాత ఆదివారం బ్యాంకులకు సెలవులు. ఆపై మార్చి 24, 25 (సోమ, మంగళవారం) బ్యాంకుల సమ్మె నేపథ్యంలో దాదాపు నాలుగు రోజుల పాటు బ్యాంకు సేవలకు అంతరాయం కలుగనుంది.



## లావుని పట్టా భూములకు రుణాలు ఇవ్వాలి

### సింగిల్ విండో సర్వసభ్య సమావేశంలో రైతుల విజ్ఞప్తి

**కాటారం, మహా :** వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వం పంపిణీ చేసిన భూములు, లావని పట్టా కలిగిన భూములకు రుణాలు ఇవ్వాలని రైతులు విజ్ఞప్తి చేశారు. గారేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సర్వసభ్య సమావేశానికి చైర్మన్ తోట ప్రశాంత్ అధ్యక్షతన శుక్రవారం కార్యాలయంలో జరిగింది. వాణిజ్య బ్యాంకులలో లావుని పట్టా భూములకు రుణాలు ఇస్తున్నారని ప్రభుత్వానికి చెందిన సింగిల్ విండోలో రుణాలు ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని రైతులు సమావేశంలో ఆరోపించారు. లావొని పట్టా భూములకు రుణాలు ఇచ్చేలా జిల్లా సహకార బ్యాంకుకు అనుమతి కోసం ఏకగ్రీవ తీర్మానాన్ని చేశారు. రెండు లక్షలకు పైగా అప్పులు ఉన్న రుణాలు మాఫీ కావడం లేదని మాఫీ జరిగేలా చూడాలని రైతులు కోరారు. సన్నవరి ధాన్యం విక్రయించి నెలలు గడుస్తున్న బోనస్ ఇంకా అందలేదని రైతులు సమావేశంలో పేర్కొన్నారు. సింగల్ విండో లో ఏడాది కాలంలో జరిగిన లావాదేవీలను, ఆఫీసులో రిపేర్లు, అసంపూర్తిగా ఉన్న గోదాం నిర్మాణాన్ని పూర్తి చేయాలని సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, డైరెక్టర్లు ఐలి రాజబాబు,చీమల సత్యం, జక్కుల అజయ్ కుమార్,మరపాక రాజేశ్వరి,బాసని హిమాకర్,వేమునూరు ప్రభాకర్ రెడ్డి, బండి రమేష్,దండ్రు రాజయ్య రైతులు వెంకట్రాజం, బూపెల్లి రాజు,కుంభం రమేష్, సమ్మయ్య,రాజయ్య పురుషోత్తం,సిఈఓ ఎడ్ల సతీష్ పాల్గొన్నారు.

## పది పరీక్షల్లో ఆదిలోనే హంస పాదు

- మంచిర్యాల జిల్లా విద్యాశాఖాధికారుల నిర్లక్ష్యం
- మంచిర్యాల జడ్పీ బాలుర హైస్కూల్ సెంటర్ లో గందరగోళం
- పదవ తరగతి తెలుగు ప్రశ్న పత్రం కు బదులు హింది పేపర్




**ఆదిలాబాద్ మహా :** నేటి నుండి పదోతరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభమయ్యాయి.అయితే ఆదిలోనే హంస పాదు అన్నట్టు అధికారుల నిర్లక్ష్యం కారణంగా తెలుగు పేపర్ కు బదులు హిందీ ప్రశ్నా పత్రం ఇవ్వడంతో మంచిర్యాల జిల్లా కేంద్రంలోని జడ్పీ బాలుర హైస్కూల్ పరీక్షా కేంద్రంలోని 240 మంది విద్యార్థులు ఆలస్యంగా పరీక్ష రాయవలసి వచ్చింది. ఉదయం 930 కు విద్యార్థులకిచ్చిన క్వశ్చన్ పేపర్ లో గందరగోళం చోటు చేసుకోవడంతో రెండు గంటలు అదనంగా విద్యార్థులు ఆ పరీక్షా కేంద్రంలోనే ఉండాల్సి వచ్చింది.అధికారుల తప్పిదం విద్యార్థుల కు శాపమైంది. తొలిసారి పబ్లిక్ ఎగ్జామ్ రాస్తున్న విద్యార్థులు గంటముందే సెంటర్ కు చేరుకున్నారు.ప్రశాంతంగా పరీక్ష రాసి 1230 కు బయటకు రావలసిన వారు రెండు గంటలు ఆలస్యంగా బయటకు రావడంతో ఆకలితో నకనకలాడినట్టు కొందరు విద్యార్థులు వెల్లడించారు. ఒక ప్రశ్నపత్రానికి బదులు మరో ప్రశ్నపత్రం ఇవ్వడంతో విద్యార్థులు గమనించి ఇన్విజిలేటర్లకు విషయం చెప్పారు. చేసిన తప్పు గమనించిన అధికారులు డీఈవోకు సమాచారం ఇవ్వడం తప్పుగా ఇచ్చిన పేపర్ తిరిగి తీసుకుని మళ్లీ పోలీస్ స్టేషన్ నుండి సరియైన ప్రశ్నా పత్రం తెచ్చి విద్యార్థులకివ్వడంతో రెండు గంటల పుణ్యకాలం కాస్తా గడిచిపోయింది. అధికారుల నిర్లక్ష్యంపై మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సీరియస్ అయ్యారు. జరిగిన పొరపాటు పై విచారణకు ఆదేశించారు.ఘటనపై పూర్తి నివేదిక ఇవ్వాలని డీఈవోకు సూచించారు. అటు మధ్యాహ్నం 1230 కు పరీక్ష రాసి బయటికొచ్చే తమ పిల్లలను తీసుకెళ్లేందుకు సెంటర్ కొచ్చిన తల్లిదండ్రులలో ఆందోళన మొదలైంది. పరీక్షా సమయం ముగిసినా సెంటర్ నుండి ఒక్కరు కూడా బయటకు రాక పోవడంతో కంగారు పడ్డారు.చివరికి విషయం తెలిసి అధికారుల తీరుపై మండి పడ్డారు.



## ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

**మోత్కూర్, మహా:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని పదో తరగతి పరీక్షలు,ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మోత్కూర్ మండలంలోని 468 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా, 100% హాజరు నమోదైంది. అధికారులు మొత్తం మూడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. మున్సిపాలిటీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 183, సేక్రేడ్ హార్ట్ స్కూల్లో 230, దాచారం గ్రామ పరీక్షా కేంద్రంలో 55 మంది విద్యార్థులు హాజరయ్యారు.విద్యార్థుల సౌకర్యార్థం తాగునీరు, ఫ్యాన్స్, లైట్లు వంటి అన్ని వసతులు అందుబాటులోకి తెచ్చారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు భద్రత ఏర్పాటు చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను పరీక్షా కేంద్రాల వద్ద శుభాకాంక్షలు తెలుపుతూ ప్రోత్సహించారు. పరీక్షా అనంతరం విద్యార్థులు ప్రశ్నాపత్రం సులభంగా ఉందని, మరికొందరు ఆశించిన విధంగా వచ్చిందని తెలిపారు. అధికారులు పరీక్షలు సజావుగా సాగేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని, విద్యార్థులు ఒత్తిడి లేకుండా రాయడానికి పూర్తి ఏర్పాట్లు చేశామని తెలిపారు,

## ప్రజా చైతన్య యాత్రను జయప్రదం చెయ్యాలి



**మోత్కూరు, మహా:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని పాటిమట్ల గ్రామంలో జరిగే ప్రజా చైతన్య కళా యాత్రను రాజకీయాలకు అతీతంగా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చెయ్యాలని, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీ సభ్యులు కురిమేటి యాదయ్య కోరినారు. పాటిమట్లలో జరిగిన గ్రామ శాఖ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ. ప్రజా నాట్యమండలి, కళ కళ కోసంకాదు, కళ ప్రగతి కోసం, ప్రజల మార్పు కోసం, ప్రజల బాధలను, కష్టాలను కళా రూపాల్లో అనునిత్యం ప్రదర్శిస్తూ ప్రజలను చైతన్యం చేస్తూ, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభించే పాలక వర్గాలకు పాటనే పోరాట ఆయుదంగా మలచి, ముందుకు సాగుతుందని అన్నారు. ప్రజల్లో ఉన్న అంద విశ్వాలను సామాజిక అసమానతలను రూపుమాపుతూ, నిత్యం పాటే ప్రజలగొంతుకై ముందుకు సాగుతున్నదని, రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజలు నిస్వార్థంగా నిజాయితీగా ప్రజలకు సేవ చేసే ప్రజా నాయకులను ఎన్నుకోవాలని, ధన బలంతో ఓట్లను కొనుగోలు చేసి, గెలచి గద్దెనెక్కి మనల్ని దోచుకునే స్వార్థపరులను ఓడించెందుకు గ్రామీణ ప్రజలను చైతన్యం చేసేందుకు యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా 17 మండలాలలో ప్రజా చైతన్య కళా యాత్ర నిర్వహించడం జరుగుతుందని, తెలిపారు అందులో భాగంగానే మోత్కూర్ మండలం పాటిమట్ల గ్రామానికి ప్రజా చైతన్య యాత్ర వస్తున్న సందర్భంగా ఈ యాత్ర జయప్రదానికి అభ్యుదయ వాదులు, కళాభిమానులు, రాజకీయాలకు అతీతంగా ప్రజలు పాల్గొని జయప్రదం చెయ్యాలని కోరారు,ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు రాచకొండ కనకయ్య, దొండ నాగరాజు, మెతుకు సాయిలు, కురిమేటి సోమయ్య, అన్నవరం నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టులు అమర్చిన ప్రెజర్ బాంబు బ్లాస్ట్

- యువకుడికి తీవ్రగాయాలు.. తప్పిన ప్రాణాపాయం

**ములుగు, మహా :** ములుగు జిల్లా వెంకటాపురంలో ప్రెజర్ బాంబు పేలుడుతో ఉలిక్కి పడ్డారు. మండలంలోని వీరభద్రవరం, ఇప్పగూడెం అటవీ ప్రాంతంలో శుక్రవారం ఉదయం అదే ప్రాంతానికి చెందిన బొగ్గుల కృష్ణమూర్తి అనే యువకుడు వంటచేరుకు కోసం అడవికి వెళ్లాడు. అయితే అప్పటికే మావోయిస్టులు అమర్చి ఉంచిన ప్రెజర్ బాంబు పై అడుగు వేయడంతో ఒక్కసారిగా పేలుడు సంభవించింది. ఈ పేలుడుకు ఎగిరి కింద పడ్డ కృష్ణమూర్తి కాలు నుజ్జు కాగా, తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రుడిని హుటాహుటిన వెంకటా పురం ప్రభుత్వ వైద్యశాలకు 108 అంబులెన్సులో తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ములుగు, అక్కడి నుంచి ఎంజీఎం వరంగల్ తరలించి నట్లు సమాచారం.



ప్రెజర్ బాంబు పేలుడుతో వెంకటాపురం పోలీస్ శాఖ అప్రమత్త మైంది. గ్రామాల్లో, అటవీ ప్రాంతాల్లో తనిఖీలను ముమ్మరం చేశారు.

## అకాల వర్షం..అపార నష్టం



**కాటారం, మహా :** ద్రోని ప్రభావంతో శుక్రవారం రాత్రి జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో వర్షం కురిసింది. అకాల వర్షంతో రైతులు ఆగమాగం అవుతున్నారు. మహాదేవపూర్ మలహర్ కాటారం మహాముత్తారం మండలంలో రైతులు ప్రధానంగా మిర్చి పంటను సాగు చేస్తున్నారు. మిర్చిని సేకరించిన రైతులు కల్లాలో ఆరబోశారు. అకాలంగా కురుస్తున్న వర్షానికి ఎండబోసిన మిర్చిని వర్షం బాగా నుండి ఎలా కాపాడుకోవాలో సతమతమవుతున్నారు. ఇతర దేశాలకు ఎగుమతి చేసే మిర్చిని ఈ ప్రాంతంలో రైతులు అధికంగా పండిస్తున్నారు. చెట్లనుండి పంట నుండి సేకరించిన మిర్చిని నాణ్యంగా తీసేందుకు పంట చేనులలో, గోదావరి,మానేరు నదిలో ఇసుకపై ఆర పోశారు. శుక్రవారం సాయంత్రం ఆకాశమంత అన్నయ్యగారితమై ఉండడంతో పాటు రోజంతా గాళ్లు వేస్తూ ఉండడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు శుక్రవారం సాయంత్రం వర్షం పడింది కొన్ని చోట్ల మిర్చి తో పాటు ఇతర పంటలు కొంతమేరకు దెబ్బతిన్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

## కరీంనగర్ విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి





**కరీంనగర్, మహా:** నిరంతర సాధన తో కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాల విద్యార్థులు రాణించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కలెక్టర్ ప్రత్యేక చొరవతో అంబేద్కర్ స్టేడియంలోని స్విమ్మింగ్ పూల్, ప్రాంతీయ క్రీడా పాఠశాలలోని స్విమ్మింగ్ పూల్ ఆధునికరించారు. క్రీడా పాఠశాలలో యోగా కేంద్రం నిర్మించారు. జిమ్నాస్టిక్స్, యోగ, అథ్లెటిక్స్, జూడో వంటి క్రీడల కోసం అవసరమైన పరికరాలను సమకూర్చారు. క్రీడాకారులకు వసతులు, సౌకర్యాలు కల్పించారు. ఆధునికరించిన తర్వాత స్విమ్మింగ్ పూల్, క్రీడా పాఠశాలను జిల్లా కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. ఇక్కడ సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్విమ్మింగ్ పూల్ వద్ద ఖాళీ ప్రదేశంలో మొక్కలు నాటాలని సూచించారు. స్పోర్ట్స్ స్కూల్ వద్ద విద్యార్థుల కోసం ఎటువంటి సౌకర్యాలు అవసరం ఉన్నా సమకూర్చాలని ఆదేశించారు. యోగ, జిమ్నాస్టిక్స్, అథ్లెటిక్స్, జూడో వంటి క్రీడల కోసం అవసరమైన పరికరాలను ప్రాంతీయ క్రీడా పాఠశాలలో సమకూర్చామని, విద్యార్థులు ఈ సదుపాయాలను వినియోగించుకొని క్రీడారంగంలో మరింత రాణించాలని సూచించారు. ఈ సందర్భంగా కరీంనగర్ ప్రాంతీయ పాఠశాల విద్యార్థుల అథ్లెటిక్స్, యోగ, జూడో, జిమ్నాస్టిక్స్ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## వ్యర్థాలు ఉత్పత్తి అయ్యే చోటనే ప్రాసెసింగ్ పద్ధతులు

**కరీంనగర్, మహా :** వ్యర్థాలు ఉత్పత్తి అయ్యే చోటనే ప్రాసెసింగ్ పద్ధతులు, విధానాలు చేపడితేనే స్వచ్ఛ కరీంనగర్ గా మారుతుందని నగరపాలక సంస్థ కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ అన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ 2024 లో భాగంగా శుక్రవారం రోజు కరీంనగర్ నగరపాలక సంస్థ కళాభారతిలో పారిశుద్ధ్య విభాగం ఆద్వర్యంలో ఆధునాతన సేంద్రీయ వ్యర్థాల నిర్వహణ పై అవగాహన సదస్సు జరిగింది. నగరంలోని పలు హోటళ్ళు, రెస్టారెంట్లు, ఫంక్షన్ హాల్, హాస్టల్స్, గెటెడ్ కమ్యూనిటీ తదితర యజమానులకు ఆస్కి వారి సహకారంతో కరీంనగర్ నగరపాలక సంస్థ అధునాతన సేంద్రీయ వ్యర్థాల నిర్వహణ (బల్క్ ఆర్గానిక్ వేస్ట్ మేనేజ్మెంట్ టెక్నాలజీ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ఏసిఎల్ బి అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాష్, కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. బల్క్ ఆర్గానిక్ వేస్ట్ మేనేజ్మెంట్ టెక్నాలజీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రారంభం చేసి... అధునాతన సేంద్రీయ వ్యర్థాల నిర్వహణ పై వివిధ సంస్థలు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ స్టాల్స్ ను సందర్శించారు. స్టాల్స్ వారిగా వ్యర్థాల ప్రాసెసింగ్ పద్ధతులను అడిగి తెలుసుకొని... కళాభారతిలో చేపట్టిన ప్రజెంటేషన్ లో పాల్గొన్నారు. సేంద్రీయ వ్యర్థాల ద్వారా ఉత్పత్తి అయిన చోటే వివిధ టెక్నాలజీ పద్ధతులు, విధానాలతో ప్రాసెసింగ్ చేసేందుకు దిశా నిర్ధేశం చేశారు. అధునాతన సేంద్రీయ వ్యర్థాల నిర్వహణ పద్ధతుల పై 8 సంస్థలు వివిధ పరికరాల ద్వారా ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు. డ్రై వేస్ట్, వెట్ వేస్టుల మద్యా తేడాలను వివరిస్తూ... వాటి ద్వారా ప్రజా ప్రయోజనాల కోసం చేసే



రీ సైక్లింగ్ విధానాలు, పర్యావరణంకు కలిగే నష్టాలు, వాతావరణ కాలుష్యం నివారణ తదితర విషయాల పై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. ఆధునాతన సేంద్రీయ వ్యర్థాల నిర్వాహన పద్ధతుల ద్వారా కంపోస్టింగ్, వర్మికంపోస్టిగ్ తయారీ, వనరుల పునరుద్దరణ, మిథేన్ బయోగ్యాస్ ఉత్పత్తి, వ్యర్థాలతో శక్తి ఉత్పత్తి తదితర అంశాల పై సలహాలు, సూచనలు చేశారు. బల్క్ ఆర్గానిక్ వేస్ట్ మేనేజ్మెంట్ టెక్నాలజీ ద్వారా చేయాల్నిన పద్ధతులు, విధి విధానాల పై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. వ్యర్థాలు ఉత్పత్తి అయిన చోటనే ప్రాసెస్ చేసేలా సంబంధిత సంస్థల యజమాను చర్యలు తీస్కోవాలని సూచించారు. ఈ సంధర్బంగా నగరపాలక సంస్థ కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ.... స్వచ్ఛ కరీంనగర్ గా నగరం మారాలంటే వ్యర్థాలు ఉత్పత్తి అయ్యే చోటనే ప్రాసెస్ చేయాలని అన్నారు. ఉత్పత్తి అయిన తడి పొడివ్యర్థాలు అక్కడే సెగ్రిగేషన్ కావాలన్నారు. నివాస గృహాలు, వివిధ సంస్థల ద్వారా జనరేట్ అయ్యే చెత్త డంపు యార్డుకు పోకుండ చర్యలు తీస్కోవాలన్నారు.

## టెన్త్ పరీక్షా కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ దివాకర



**ములుగు, మహా :** పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కాగా జిల్లాలోని ఆయా కేంద్రాలను జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ పరిశీలించి తనిఖీ చేశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పకడ్బందీగా నిర్వహించాలని అదికారులను ఆదేశించారు. శుక్రవారం ములుగుని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేసి పరీక్ష జరుగుతున్న సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్షల నిర్వహణ, విద్యార్థులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలను పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో కనీస మౌళిక సదుపాయాల కల్పన గురించి అడిగి తెలుసుకున్నారు. వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్ అనుమతి లేని కారణంగా కలెక్టర్ తన సెల్ ఫోన్ ను వాహనంలోనే ఉంచి వెళ్లారు. పరీక్షా కేంద్రాల్లో సెల్ ఫోన్ తో లోనికి ఎవ్వరిని అనుమతించవద్దని, పరీక్షా విధుల్లో ఉన్న అందరిని, వైద్య శిబిర వైద్య సిబ్బందితో సహ ప్రతి ఒక్కరినీ తనిఖీలు చేసి అనుమతించాలన్నారు. భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా, నిబంధనలను పకడ్బందీగా పాటించాలని చీఫ్ సూపర్డెంట్ వజ్జ తిరుపతి, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ యాద నాగ ఝాన్సీలకు సూచించారు. కాగా మొదటి రోజు జిల్లాలో 3134మందికి గాను పూర్తిస్థాయిలో హాజరైనట్లు అధికారులు వెల్లడించారు.

## ఫైరింగ్ లో మెలకువలు నేర్చుకోవాలి

### జిల్లా ఎస్పి కిరణ్ ఖరే

**కాటారం, మహా :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మామునూరు బెటాలియన్ సమీపంలోని ఫైరింగ్ రేంజ్ లో జయశంకర్ జిల్లాలోని పోలీసు అధికారులు ఈ ఏడాదికి సంబంధించిన ఫైరింగ్ ప్రాక్టీస్ చేశారు. శుక్రవారం సాధనలో ఎస్పీ కిరణ్ ఖరే , పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని, ఏకే47, ఎస్ఎల్ఆర్, ఇన్సాస్, వివిధ ఆటోమేటిక్ వెపన్లతో ఫైరింగ్ సాధన చేశారు. పోలీసు అధికారులు తమ విధుల్లో వినియోగిస్తున్న ఆయుధాల పనితీరుపై పరిజ్ఞానం పెంచుకోవాలని ఫైరింగ్ ప్రాక్టీస్‌లో పోలీసులు విధి నిర్వహణలో వినియోగించే ఆయుధాలతో ఫైరింగ్ చేయించారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ ఫైరింగ్ లో పోలీసు అధికారులు,సిబ్బంది పాల్గొని మంచి మెలకువలు చేర్చుకోవాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు చాలా కీలకమైనవన్నారు. అత్యవసర సమయాల్లో ప్రజల మాన, ధన, ప్రాణ రక్షణకై ఎల్లవేళలా సంసిద్ధులై ఉండాలని పిలుపునిచ్చారు. ఫైరింగ్ లో ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులను ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పి బోనాల కిషన్, ఏఆర్ అదనపు ఎస్పి వేముల శ్రీనివాస్, భూపా



లపల్లి డిఎస్పి ఏ సంపత్ రావు, డి.ఎస్.పి నారాయణ నాయక్, జిల్లా పరిధిలోని సిఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా పాలనాధికారి

**కరీంనగర్, మహా :** స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ కళాభారతిలో ఆర్గానిక్ వేస్ట్ మేనేజ్మెంట్ టెక్నాలజీస్ ప్రదర్శనను శుక్రవారం ఏర్పాటు చేశారు. ప్రతి ఇంటి నుండి వెలువడే ఆహార వ్యర్థాలు, తడి, పొడి చెత్తను ఎరువుగా మార్చే యంత్రాలు, పరికరాలను ఇక్కడ ప్రదర్శించారు. వివిధ రాష్ట్రాల నుండి, హైదరాబాద్ నుండి వచ్చిన వివిధ కంపెనీలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు చెత్తను ఎరువుగా మార్చే పరికరాల గురించి వివరించారు. జిల్లా కలెక్టర్, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి పమేలా సత్పతి ఈ ప్రదర్శనకు హాజరయ్యారు. ఇక్కడ ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. పి.పి.టి ప్రదర్శనను లైవ్ డెమోను తిలకించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఇంటి నుండి అపార్ట్మెంట్ల నుండి వెలువడే ఆహార వ్యర్థాల ద్వారా





చిన్న పరికరాలతో ఎటువంటి ఖర్చు లేకుండా చెత్తను ఎరువుగా మార్చవచ్చని అన్నారు. వచ్చిన ఎరువును మొక్కల సంరక్షణకు వినియోగించుకోవచ్చని, తద్వారా ప్రకృతిని సంరక్షించిన వారమవుతామని అన్నారు. వివిధ ప్రాంతాల్లో చెత్తను ఎరువుగా మారుస్తున్న పలు స్వచ్ఛంద సంస్థలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ వాజ్పేయి పాల్గొన్నారు.

## జిల్లాలో మొదలైన పదవ తరగతి పరీక్షలు

- సజావుగా సాగిన మొదటి రోజు పరీక్షలు.. పరీక్ష కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన ఏర్పాట్లు
- పరీక్ష కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన కనీస వసతుల.. జిల్లా విద్యాధికారి సుసింద్రారావు





**రంగారెడ్డి జిల్లా, మహా :** జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో పదవ తరగతి పరీక్షలు నిర్వహించడం జరిగింది. జిల్లాలో 51604 మంది పదవ తరగతి విద్యార్థులు ఉండగా, మొదటి పరీక్ష శుక్రవారం రోజున హాజరైన విద్యార్థుల సంఖ్య 51096 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. 508 మంది విద్యార్థులు గైహాజరయ్యారు. ప్రైవేట్ గా రాస్తున్న అభ్యర్థులు 94 మంది ఉండగా, 71 మంది హాజరయ్యారు 23 మంది విద్యార్థులు గైహాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పదవ తరగతి పరీక్షలను కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య నిర్వహించడం జరిగిందని రంగారెడ్డి జిల్లా విద్యాధికారి సుసింద్రారావు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పదవ తరగతి పరీక్ష రాస్తున్న విద్యార్థులను పరీక్ష కేంద్రాల వద్ద ఒక గంట ముందు హాజరు కావాలని తెలపడంతో, చెప్పిన సమయానికి పరీక్ష కేంద్రాల వద్దకు విద్యార్థులు చేరుకున్నారని, ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే కేంద్రంలోకి అనుమతించడం జరిగిందని అన్నారు. ఏ పరీక్ష కేంద్రంలో కూడా ఎలాంటి పొరపాట్లు కూడా జరగకుండా సజావుగా పరీక్షలు జరిగాయని ఆయన అన్నారు. జిల్లాలోని ఎంఈఓలను సమీక్షిస్తూ మండలాల్లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాల వద్ద పరీక్ష రాయడానికి వచ్చే విద్యార్థులకు కనీస వసతులను కల్పించడం జరిగిందని డీఈవో అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద అధికారుల సమీక్ష... పరీక్ష కేంద్రాల వద్ద 249 మంది సిట్టింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పాఠశాలలో ప్రిన్సిపాల్ ను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఇన్విజిలేటర్ల పనితీరును పరిశీలిస్తూ పరీక్షలు కొనసాగించడం జరిగిందన్నారు. పరీక్ష కేంద్రాలలో అవసరమైన సంఖ్యలో ఇన్విజిలేటర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు ఏ కేంద్రంలో కూడా మాస్ కాపీయింగ్ కు పాల్పడినట్లు రాలేదని, నిబద్ధతతో పరీక్షలు రాయడం జరిగింది అన్నారు. జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల్లో అందించిన CCTV కెమెరాలు అమర్చడం జరిగిందని, పని చేస్తున్నాయా లేదా రికార్డింగ్ చేస్తున్నాయా లేదా అని ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయడం జరిగిందన్నారు. ప్రతి క్లాస్ రూమ్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.


**పరీక్ష కేంద్రాల వద్ద పోలీసుల**

పరీక్షలు జరుగుతున్న కేంద్రం చుట్టుపక్కల ఎలాంటి జిరాక్స్ సెంటర్లను అనుమతించలేదని, కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా, పోలీసులు కేంద్రం వద్ద 100 మీటర్ల వరకు ఎవరు కూడా ఉండకూడదని ఆంక్షలు విధించారు.

**తల్లిదండ్రులకు తప్పని తిప్పలు**

పరీక్షలు రాయడానికి వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులకు తప్పని తిప్పలు పరీక్ష కేంద్రంలోకి వెళ్లిన విద్యార్థుల కోసం వారి తల్లిదండ్రులు కేంద్రం బయట పడిగాపులు కాశారు వేసవి కాలం కావడంతో వేడి తాపానికి తట్టుకోలేక ఇబ్బందులకు గురయ్యారు.

## ప్రోటోకాల్ పాటించలేదని స్పీకర్ కు ఫిర్యాదు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్, మహా :** ఉప్పల్లోని క్రికెట్ స్టేడియంలో ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రోటోకాల్ పాటించని అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్ కి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శుక్రవారం ఫిర్యాదు చేశారు. సానుకూలంగా స్పందించిన స్పీకర్ వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

### బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్

**కరీంనగర్, మహా :** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటుచేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మతసామరస్యానికి ప్రతీక అని బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్రప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ అన్నారు. బిజెపి మైనారిటీ మోర్చా జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ఇఫ్తార్ విందు కార్యక్రమం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మనిషి తమ జీవిత సాధాల్ని, సత్యం , ధర్మం, న్యాయం అనే పునాదుల మీద నిర్మింపజేసుకునేందుకు ఉపవాసాలు ఎంతో దోహదపడతాయని , మానవతా విలువలతో మనిషిని మహోన్నతుడుగా మార్చాలనేదే ఉపవాసాల అసలు ఉద్దేశమని, అందుకే రంజాన్ పవిత్ర మాసంలో ప్రతి ఒక్కరూ ఉపవాసంతో ఉంటారని తెలిపారు.



# ట్రంప్ హెచ్చరిక

## వారందరికీ 20 ఏళ్ల జైలు శిక్ష తప్పదు..



**సియాటెల్:** అమెరికాలో ప్రముక కుబేరుడు ఎలాన్ మస్క్ యాజమాన్యంలోని టెస్లా విద్యుత్ కార్ల సంస్థకు చెందిన ఆస్తులపై దాడులు క్రమంగా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో దాడులు చేసే వారికి అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వార్నింగ్ ఇచ్చారు. టెస్లాపై దాడులు చేస్తే 20 ఏళ్ల జైలు విధిస్తామని హెచ్చరికలు జారీ చేశారు. అధ్యక్షుడు ట్రంప్ ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తున్న ఎలాన్ మస్క్ యాజమాన్యంలోని టెస్లా కార్ల సంస్థకు చెందిన ఆస్తులపై దాడులు పెరిగిపోతున్నాయి. అమెరికా, ఇతర దేశాల్లో టెస్లా షోరూమ్‌లు, విద్యుత్ చార్జింగ్ స్టేషన్లతోపాటు కార్లపైనా ఇటీవల దాడులు చోటుచేసుకున్నాయి. ఈ నేపథ్యంలో ట్రంప్ కీలక ఆదేశాలు జారీ చేశారు. టెస్లా కార్లపై దాడికి పాల్పడేవారికి 20 సంవత్సరాలు జైలు శిక్ష పడే అవకాశం ఉందన్నారు. అలాగే, దాడులను ప్రోత్సహిస్తున్న వారికి కూడా శిక్ష తప్పదని హెచ్చరించారు. టెస్లాపై దాడులకు దిగేవారు నరకాన్ని అనుభవించబోతున్నారని వార్నింగ్ ఇచ్చారు. ఇదిలా ఉండగా.. బిలియనీర్ ఎలాన్ మస్క్‌ను ప్రభుత్వ సామర్థ్య పెంపుదల విభాగం (డోజ్) అధినేతగా ట్రంప్ నియమించినప్పటి నుంచీ టెస్లాపై దాడులు బాగా పెరిగిపోయాయి. ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించాలన్న మస్క్ సలహా మేరకు ట్రంప్ ప్రభుత్వం ఎందరో ప్రభుత్వోద్యోగులకు ఉద్వాసన పలకడంతోపాటు అనేక వివాదాస్పద నిర్ణయాలు తీసుకున్న సంగతి తెలిసిందే. మస్క్ విధానాలను వ్యతిరేకిస్తున్న వారు.. ఉత్తర అమెరికా, యూరప్‌లలోని ఆయన కార్యాలయాలు, ఫ్యాక్టరీల ఎదుట ఆందోళనలు నిర్వహించారు. మస్క్‌తో విభేదిస్తున్న పలువురు సెనేటర్లు వారికి మద్దతు పలికారు. తాము టెస్లా కార్లను అమ్మేస్తామని తెలిపారు.

- మార్చి 6వ తేదీన ఒరెగాన్(Oregon) పోర్ట్‌లాండ్ సబర్బ్ అయిన టిగార్డ్‌లోని టెస్లా డీలర్‌షిప్‌పై కాల్పులు జరిగాయి. ఈ దాడిలో పలు ఈవీ వాహనాలు ధ్వంసం అయ్యాయి.
- కొలరాడో లవ్‌ల్యాండ్‌లోని షోరూమ్‌ను ఓ మహిళ ధ్వంసం చేసింది. ఆపై మస్క్ వ్యతిరేక రాతలు రాసి.. బొమ్మలు గీసింది
- బోస్టన్‌లోని టెస్లా ఛార్జింగ్ స్టేషన్‌కు దుండగుల నిప్పు
- సియాటెల్‌లో టెస్లా వాహనాలకు మంట పెట్టిన ఆగంతకులు
- వాషింగ్టన్ లీన్‌వుడ్‌లో టెస్లా సైబర్ ట్రక్కులపై స్వస్తిక్ గుర్తులతో పాటు మస్క్ వ్యతిరేక రాతలు
- మార్చి 13వ తేదీన.. ఒరెగాన్ టిగార్డ్ షోరూంపై మరోసారి కాల్పులు.. షోరూం ధ్వంసం
- వారం వ్యవధిలో రెండుసార్లు ఒరెగాన్ షోరూంపై దాడి జరిగింది. దీంతో ఎఫ్‌బీఐ, ఇతర దర్యాప్తు సంస్థల సమన్వయంతో పని చేస్తామని పోలీసులు ప్రకటించారు.

# డొనాల్డ్ ట్రంప్ మరో సంచలన సంతకం


**వాషింగ్టన్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో సంచలన నిర్ణయం అమలు దిశగా అడుగు వేశారు. ఆ దేశ విద్యాశాఖ(Department of Education) మూసివేత ఉత్తర్వులపై సంతకం చేశారు. నాలుగు దశాబ్దాలుగా భారీగా ఖర్చు చేస్తున్నా అమెరికాలో విద్యా ప్రమాణాలు మెరుగుపడటం లేదని, ఇంకా యూరప్ దేశాలు.. చైనా కంటే వెనుకబడే ఉన్నామని, కాబట్టే ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని వెల్లడించారాయన. అయితే.. విద్యార్థులకు ఫీజుల రాయితీలు, కొన్ని ముఖ్యమైన పథకాలు మాత్రం కొనసాగిస్తామని అన్నారాయన. గురువారం వైట్‌హౌజ్‌లోని ఈస్ట్ రూమ్‌లో స్కూల్ పిల్లల మధ్య డొనాల్డ్ ట్రంప్(Donald Trump) కూర్చుని ఈ ఉత్తర్వులపై ప్రత్యేక వేడుకలో సంతకం చేయడం గమనార్హం. ఈ కార్యక్రమానికి రిపబ్లికన్ లీడర్లు, పలు రాష్ట్రాల గవర్నర్లు హాజరయ్యారు. విద్యాశాఖ విభాగాన్ని మూసివేస్తూ.. ఆ అధికారాన్ని రాష్ట్రాలకు అప్పగించండి అని విద్యాశాఖ కార్యదర్శి, డబ్ల్యూడబ్ల్యూఈ మాజీ సీఈవో లిండా మెక్ మహోన్(Linda McMahon)కు ట్రంప్ ఆదేశాలు జారీ చేశారు. అమెరికాకు లిండా మెక్ మహోన్‌నే చివరి విద్యాశాఖ కార్యదర్శి కావొచ్చని ఈ సందర్భంగా ట్రంప్ వ్యాఖ్యానించారు. మార్చి 3వ తేదీన ఆమె ఆ బాధ్యతలను స్వీకరించడం గమనార్హం.అమెరికాలో 1979 నుంచి విద్యాశాఖ విభాగాన్ని ఫెడరల్ గవర్నమెంట్ చూసుకుంటోంది. విద్యాశాఖ నిర్వహణలో పరిమితమైన పాత్రే పోషిస్తున్నప్పటికీ.. ఫండింగ్ విషయంలో మాత్రం భారీగా ఖర్చు చేయాల్సి వస్తోంది. అయితే.. తాజా ట్రంప్ ఆదేశాలతో ఇక నుంచి స్టేట్స్(రాష్ట్రాలు) ఆ బాధ్యతలను స్వీకరించాల్సి ఉంటుంది. అయితే.. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం పట్ల ఇటు డెమోక్రట్లు, అటు విద్యావేత్తలు మండిపడుతున్నారు. ఇది ట్రంప్ తీసుకున్న మరో వినాశకార నిర్ణయమని డెమోక్రట్ సెనేటర్ చుక్ షూమర్ అభిప్రాయపడ్డారు. ఇదిలా ఉంటే.. ట్రంప్ తాజా నిర్ణయం అమల్లోకి



రావడం అంత సులువు కాదు. ఎందుకంటే.. అందుకు పార్లమెంట్ అనుమతి తప్పనిసరి. కానీ, ట్రంప్ మాత్రం వీలైనంత త్వరలో ఈ ఉత్తర్వులను ఆచరణలోకి తెస్తామని చెప్తున్నారు. ఎన్నికల సమయంలో తన ప్రచారంలోనూ ట్రంప్ ఈ నిర్ణయం తప్పకుండా అమలు చేస్తానని ప్రకటించడం తెలిసిందే. అధికారంలోకి వచ్చాక.. డోజ్ (DOGE) విభాగం ద్వారా అనవసరపు ఖర్చులు తగ్గించుకునేందుకు పలు విభాగాలను ట్రంప్ ప్రభుత్వం రద్దు చేస్తోంది. ఈ క్రమంలోనే ప్రముఖ టెక్ బిలియనీర్ ఇలాన్ మస్క్ సాయం తీసుకుంటున్నారాయన.

# పవర్ కట్‌తో లండన్ హీత్రో ఎయిర్‌పోర్టు మూసివేత

**లండన్:** భారీ అగ్నిప్రమాదంతో పవర్ కట్ చోటు చేసుకోగా హీత్రో ఎయిర్‌పోర్టు మూతపడింది. రెండు రోజులపాటు విమానాశ్రయంలో రాకపోకలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించిన అధికారులు.. ప్రయాణికులెవరూ ఎయిర్‌పోర్ట్ వైపు రాకూడదని విజ్ఞప్తి జారీ చేశారు. ఎయిర్‌పోర్టుకు విద్యుత్ సరఫరా చేసే ఓ ఎలక్ట్రిక్ సబ్‌స్టేషన్‌లో అగ్నిప్రమాదం చెలరేగడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. లండన్ బరో ఆఫ్ హిల్లింగ్డన్‌లోని హయేస్‌లో ఉన్న ఓ సబ్‌స్టేషన్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. దీంతో హీత్రో ఎయిర్‌పోర్టుతో పాటు సుమారు 16 వేల నివాసాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. విదుత్ సరఫరాకు అంతరాయం కలగడంతో కార్యకలాపాలు నిలిచిపోగా.. అధికారులు ఎయిర్‌పోర్టు మూసేశారు. పలు విమానాలు దారి మళ్లగా.. తిరిగి సేవలను పునరుద్ధరించే అంశంపై నిర్వాహకులు స్పష్టమైన ప్రకటన మాత్రం చేయలేదు. దీంతో ప్రయాణికులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. పవర్ కట్‌కు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించకపోవడంపై జోకులు పేలుస్తున్నారు. మరోవైపు అగ్నిప్రమాదం కారణంగా చెలరేగిన పొగ, ధూళితో బరో ఆఫ్ హిల్లింగ్డన్ ప్రాంతమంతా ఉక్కిరి బిక్కిరి అవుతోంది. ఘటనా స్థలానికి చేరుకున్న 10 ఫైర్ ఇంజన్లను, 200 సిబ్బంది మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో.. 150 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. మరోవైపు.. దట్టమైన



పొగ అలుముకోవడంతో ఎవరూ బయటకు రావొద్దని.. తలుపులు, కిటికీలు మూసే ఉంచాలని అధికారులు స్థానికులకు సూచించారు. ప్రపంచంలోనే అత్యంత రద్దీ విమానాశ్రయాల్లో హీత్రో ఎయిర్‌పోర్టు ఒకటి. ప్రతీ ఏడాది ఇక్కడి నుంచి ప్రయాణించేవాళ్ల సంఖ్య పెరుగుతూ వస్తోంది. OAG అనే సంస్థ గణాంకాల ప్రకారం.. కిందటి ఏడాది రద్దీ ఎయిర్‌పోర్టుల జాబితాలో ఇది నాలుగో స్థానంలో నిలిచింది. అయితే తాజా అగ్ని ప్రమాదంతో సోషల్ మీడియాలో ఈ ఎయిర్‌పోర్టుపై మీమ్స్ వెల్లువెత్తుతున్నాయి.

# చైనాలో దారుణం

## కెనడా పౌరులకు ఉరిశిక్ష

**టొరంటో:** డ్రగ్స్ సంబంధిత ఆరోపణలపై తమ నలుగురు పౌరులకు చైనా ప్రభుత్వం ఇటీవల ఉరిశిక్ష అమలు చేసిందని కెనడా వెల్లడించింది. ఈ పరిణామాన్ని తీవ్రంగా ఖండించింది. ద్వంద పౌరసత్వం ఉన్న ఈ నలుగురికీ క్షమాభిక్ష ప్రకటించాలని మాజీ ప్రధాని జస్టిన్ ట్రూడో, తాను గతంలో చైనాను కోరినట్లు విదేశాంగ మంత్రి మెలనీ జోలీ గురువారం చెప్పారు. ఇక, ఈ ఘటనపై ఒట్టావాలోని చైనా ఎంబసీ స్పందించింది. ద్వంద పౌరసత్వాన్ని తమ ప్రభుత్వం గుర్తించడం లేదని, ఆ నలుగురికీ డ్రగ్ సంబంధిత నేరాలపై ఉరి శిక్ష అమలు చేసిందని వివరించింది. ఇటువంటి నేరాలపై తమ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని, నలుగురిపై ఆరోపణలకు ఆధారాలు పక్కాగా ఉన్నాయని కూడా తెలిపింది. ఈ విషయంలో బాధ్యతారహితమైన వ్యాఖ్యలు చేయవద్దని కెనడా ప్రభుత్వాన్ని కోరింది. ఇలా ఉండగా, డ్రగ్ స్మగ్లింగ్ కేసులో మరణ శిక్షను ఎదుర్కొంటున్న రాబర్ట్ షెలెన్‌బర్గ్ అనే కెనడా పౌరుడికి క్షమాభిక్ష ప్రసా



దించాలంటూ చైనాను కోరామని మంత్రి జోలీ వెల్లడించారు. చైనా తయారీ ఎలక్ట్రిక్ వాహనాలు, స్టీల్ అల్యూమినియం ఉత్పత్తులపై గతేడాది అక్టోబర్‌లో కెనడా టారిఫ్‌లు విధించింది. ప్రతిగా, కెనడా వ్యవసాయ, ఆహారోత్పత్తులపై చైనా టారిఫ్‌లు ప్రకటించింది. 2018లో హువై మాజీ చీఫ్‌ను కెనడా అధికారులు అరెస్ట్ చేసినప్పటి నుంచి కొనసాగుతున్న ఉద్రిక్తతలు టారిఫ్ యుద్ధంతో మరింత ముదిరాయి. కాగా, కెనడాకు చైనా రెండో అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉంది.

# దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL

# జియో కొత్త ప్లాన్.. 336 రోజుల వ్యాలిడిటీ

రిలయన్స్ జియో తన యూజర్ల కోసం 11 నెలల ప్లాన్ వెల్లడించింది. కేవలం 895 రూపాయలు రీఛార్జ్ చేసుకోవడం ద్వారా.. 330 రోజుల కంటే ఎక్కువ అపరిమిత కాల్స్, లిమిటెడ్ ఎస్ఎమ్ఎస్ & డేటా వంటి వాటిని పొందవచ్చు. ఈ ప్లాన్ గురించి పూర్తి వివరాలు ఇక్కడ తెలుసుకుందాం. ఒకసారి రూ. 895తో రీఛార్జ్ చేస్తే.. రోజుకు దాదాపు మూడు రూపాయల కంటే తక్కువ ఖర్చు చేసినట్లు అవుతుంది. 11 నెలలు (336 రోజులు) అపరిమిత కాల్స్ కాకుండా.. 600 ఎస్ఎమ్ఎస్‌లు, 24 జీబీ డేటా లభిస్తుంది. ఇక్కడ గుర్తుంచుకోవాల్సిన విషయం ఏమిటంటే.. ఈ ప్లాన్ కేవలం జియో ఫోన్ ఉన్నవారికి మాత్రమే. స్మార్ట్‌ఫోన్ యూజర్లు ఈ ప్లాన్‌ను ఉపయోగించుకోలేరు.




### ఎస్ఎమ్ఎస్‌లు & డేటా వివరాలు


ఈ ప్లాన్ రీఛార్జ్ చేసుకుంటే.. 28 రోజుల పాటు 50 ఉచిత ఎస్ఎమ్ఎస్‌లను అందిస్తుంది. అంటే నెలకు 50 ఎస్ఎమ్ఎస్‌లు మాత్రమే లభిస్తాయి. ఆలా 12 సార్లు 50 ఉచిత ఎస్ఎమ్ఎస్‌లను పొందవచ్చు. డేటా విషయానికి వస్తే.. ఈ ప్లాన్ మొత్తానికి 24 జీబీ డేటా మాత్రమే లభిస్తుంది. ఎక్కువ డేటా అవసరం లేదు అనుకున్నవారికి ఈ ప్లాన్ ఉపయోగపడుతుంది. సాధారణ స్మార్ట్‌ఫోన్ వినియోగదారులు 336 రోజులు యాక్టివ్‌గా ఉంచడానికి రూ.1748 ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకోవచ్చు.

### రూ.1748 ప్లాన్ ప్రయోజనాలు

జియో రూ.1748 ప్లాన్‌లో.. వినియోగదారులు అపరిమిత వాయిస్ కాలింగ్, 3600 ఎస్ఎమ్ఎస్‌లు పొందుతారు. ఈ ప్లాన్‌లో జియోటీవీ, జియోక్లౌడ్ ప్రయోజనాలు ఉన్నాయి. ఈ ప్లాన్‌లో కాలింగ్, ఎస్ఎమ్ఎస్ వంటివాటితో పాటు డేటా కూడా లభిస్తుంది.

# 2030 నాటికి రెట్టింపు ఉద్యోగాలు

వేగంగా వృద్ధి చెందుతున్న భారత మార్కెట్ తమ కార్యకలాపాలకు సంబంధించి కీలకంగా ఎదుగుతోందని జర్మన్ సెమీకండక్టర్ల సంస్థ ఇన్ఫినియోన్ టెక్నాలజీస్ సీఎంవో ఆండ్రియాస్ ఉర్షిజ్ తెలిపారు. తమకు ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 58,000 మంది, భారత్‌లో 2,500 మంది పైగా ఉద్యోగులు ఉన్నట్లు చెప్పారు. భారత్‌లో పరిశోధన, అభివృద్ధి కార్యకలాపాలను మరింతగా విస్తరిస్తున్న నేపథ్యంలో 2030 నాటికి ఉద్యోగుల సంఖ్యను రెట్టింపు చేసుకోనున్నట్లు ఆయన వివరించారు. దేశీయంగా ఇతర భాగస్వాములతో కలిసి పని చేసే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు ఆండ్రియాస్ పేర్కొన్నారు. ప్రస్తుతానికి తమ గ్రూప్ ఆదాయంలో భారత్ వాటా సింగిల్ డిజిట్ స్థాయిలోనే ఉన్నప్పటికీ, రాబోయే రోజుల్లో ఇది మరింతగా పెరగనుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అయితే, సమీప భవిష్యత్తులో ఇక్కడ తయారీ ప్లాంటు ఆలోచనేదీ లేదని వివరించారు. మరోవైపు, కొత్త ఆవిష్కరణలను వేగవంతం చేసే దిశగా ఎలక్ట్రానిక్స్, మైక్రో



ఎలక్ట్రానిక్స్ విభాగాల్లో స్టార్టప్‌లకు సహాయం అందించేందుకు వాణిజ్య, పరిశ్రమల శాఖ, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖలతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆండ్రియాస్ చెప్పారు. సెమీకండక్టర్ పరిశ్రమలో ఇన్ఫినియాన్ టెక్నాలజీస్‌తోపాటు విభిన్న కంపెనీలు యువతకు అవకాశాలు కల్పిస్తుంది. ఈ పరిశ్రమలో ప్రధానంగా హార్డ్ వేర్ డిజైన్, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, చిప్ డిజైన్, క్వాలిటీ అస్యూరెన్స్, డిజైన్ అండ్ డెవలప్‌మెంట్, సేల్స్ అండ్ మార్కెటింగ్ వంటి విభాగాల్లో ఉద్యోగాలుంటాయి. ఇంటెల్, మైక్రాన్, ఇన్ఫినియన్ టెక్నాలజీస్, గ్లోబల్‌ఫౌండ్స్.. వంటి కంపెనీలు భారత్‌లో చురుకుగా నియామకాలు చేపడుతున్నాయి.

# బీమా సలహా కమిటీలోకి కొత్త సభ్యులు..


భారత బీమా ఫ్రేమ్‌వర్క్‌ను బలోపేతం చేయడమే లక్ష్యంగా బ్యాంకింగ్, అసెట్ మేనేజ్‌మెంట్, ఇన్సూరెన్స్ రంగాలకు చెందిన ఐదుగురు కీలక వ్యక్తులను బీమా సలహా కమిటీ (ఐఏసీ)లో భారత బీమా నియంత్రణ సంస్థ నియమించింది. ఇన్సూరెన్స్ రంగంలో ఎదురవుతున్న సవాళ్లు, అవకాశాలను పరిష్కరించే బాధ్యతను కొత్తగా ఏర్పాటైన కమిటీకి అప్పగించారు. దేశంలో బీమా నియంత్రణ భవిష్యత్తును రూపొందించడానికి కార్యాచరణ సిఫార్సులను వివరిస్తూ మూడు నెలల్లో ఈ కమిటీ సమగ్ర నివేదికను సమర్పించాల్సి ఉంటుంది. కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యుల్లో ఎల్ఐసీ మాజీ ఛైర్మన్, బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రస్తుత నాన్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ ఎంఆర్ కుమార్, ఎస్‌బీఐ మాజీ ఛైర్మన్ దినేష్ కుమార్ ఖారా, ఆదిత్య బిర్లా క్యాపిటల్ సీఈవో విశాఖ ములే, కోటక్ మహీంద్రా ఏఎంసీ ఎండీ నీలేష్ షా, జీఐసీ రే మాజీ సీఎండీ, ఎయిరిండియా, టాటా ఏఐఏ లైఫ్ స్వతంత్ర డైరెక్టర్ ఆలిస్ జి వైద్యన్‌లు ఉన్నారు. పాలసీలకు సంబంధించిన నిర్ణయాల్లో ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్‌డీఏఐ)కు సలహాలు ఇచ్చే ఐఏసీ మూడు నెలల్లో తన నివేదికను సమర్పించాల్సి ఉంటుంది. ఈ సిఫార్సులను ఆర్థిక మంత్రిత్వ శాఖకు పంపుతారు. కేంద్రం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఇన్సూరెన్స్ కంపెనీల్లో ఎఫ్‌డీఐల వాటాను 100 శాతానికి పెంచుకునేలా ప్రాథమికంగా ఆమోదం తెలిపింది.

# ఈ మొబైల్ నంబర్లను డీయాక్టివేట్ చేయాలని ఆదేశాలు

యాక్టివ్‌గాలేని, రీ అసైన్ చేసిన మొబైల్ నంబర్లతో లింక్ అయిన యూపీఐ సేవలు ఏప్రిల్ 1 నుంచి పనిచేయవని నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎన్‌పీసీఐ) తెలిపింది. మోసాలు, అనధికార లావాదేవీలను నిరోధించడానికి ఇలాంటి నంబర్లను డీలింక్ చేయాలని ఎన్‌పీసీఐ బ్యాంకులు, పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్లను (పీఎస్‌పీ) ఆదేశించింది. ఈమేరకు బ్యాంకులు, గూగుల్ పే, ఫోన్ పే, పేటీఎం వంటి పేమెంట్ యాప్‌లు తమ కార్యకలాపాలను క్రమబద్ధీకరించడానికి, భద్రతను పెంచడానికి వీలవుతుందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి.

### ఎందుకీ మార్పులు..?

యూపీఐతో లింక్ చేసి ఇన్‌యాక్టివ్‌గా ఉన్న మొబైల్ నంబర్లతో సెక్యూరిటీ ప్రమాదాలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉంది. వినియోగదారులు వారి నంబర్లను మార్చినప్పుడు లేదా డీయాక్టివేట్ చేసినప్పుడు వారి యూపీఐ ఖాతాలు యాక్టివ్‌లోనే ఉంటాయి. దాంతో వీటిని దుర్వినియోగం



చేసేందుకు అవకాశం ఉంది. ఆయా ఫోన్ నంబర్లను వేరేవారికి అలాట్ చేసినప్పుడు అప్పటికే యాక్టివ్‌లో ఉన్న యూపీఐ ద్వారా ఆర్థిక మోసాలకు పాల్పడే ప్రమాదం ఉంది. దీన్ని నివారించడానికి బ్యాంకులు, గూగుల్ పే, ఫోన్ పే, పేటీఎం వంటి పేమెంట్ యాప్‌లు ఇకపై ఇన్‌యాక్టివ్‌గా ఉండే నంబర్లకు యూపీఐను డియాక్టివేట్ చేస్తారు. ఇన్‌యాక్టివ్, రీ అసైన్, డీయాక్టివేట్ చేయాలని నిర్ణయించిన మొబైల్ నంబర్లను బ్యాంకులు, పీఎస్‌పీలు సదరు వినియోగదారులకు నోటిఫికేషన్ల ద్వారా సమాచారం అందిస్తాయి. మొబైల్ నంబర్ ఇన్‌యాక్టివ్‌గా ఉంటే యూపీఐ నుంచి ఖాతాను డీలిస్ట్ చేస్తారు. నిబంధనల ప్రకారం వినియోగదారులు మొబైల్ నంబర్‌ను అప్‌డేట్ చేయడం ద్వారా తిరిగి తమ యూపీఐ యాక్సెస్‌ను పునరుద్ధరించవచ్చు.

### ఎవరిపై ప్రభావం అంటే..

- మొబైల్ నెంబర్ మార్చినప్పటికీ బ్యాంకులో అప్‌డేట్ చేయని యూజర్లు.
- చాలా కాలంగా కాల్స్, ఎస్ఎంఎస్ లేదా బ్యాంకింగ్ అలర్ట్స్ కోసం ఉపయోగించని ఇన్‌యాక్టివ్ నంబర్లు కలిగిన వినియోగదారులు.
- తమ బ్యాంకు వివరాలను అప్‌డేట్ చేయకుండానే నంబర్‌ను సరెండర్ చేసిన యూజర్లు.
- తమ పాత నంబరును వేరొకరికి కేటాయించిన యూజర్లు.

# మళ్లీ మంచి లాభాలు..

## స్టాక్ మార్కెట్‌కు ఇదే బెస్ట్ వీక్!



దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం మళ్లీ మంచి లాభాలతో ముగిశాయి. బెంచ్‌మార్క్ ఈక్విటీ సూచీలు ర్యాలీని వరుసగా ఐదో ట్రేడింగ్ సెషన్‌కు పొడిగించాయి. ఈ ప్రక్రియలో నాలుగేళ్లలో బెస్ట్ వీక్‌ను నమోదు చేశాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 77,042 వద్ద గరిష్టానికి చేరుకుంది. చివరికి 557 పాయింట్ల లాభంతో 76,906 వద్ద స్థిరపడింది. బీఎస్ఈ బెంచ్మార్క్ ఈ వారంలో 3,077 శాతం లేదా 4.17 పాయింట్లు పెరిగింది. నిఫ్టీ 160 పాయింట్ల లాభంతో 23,350 వద్ద ముగిసింది. నిఫ్టీ ఈ వారం 4.26 శాతం లేదా 953 పాయింట్లు పెరిగింది. 2021 ఫిబ్రవరి 7 తర్వాత ఇది గరిష్ట వారపు లాభం. సెన్సెక్స్ 30 షేర్లలో ఎన్టీపీసీ శుక్రవారం అత్యధికంగా 3.3 శాతం లాభపడింది. అదేసమయంలో బజాజ్ ఫైనాన్స్, సన్ ఫార్మా, లార్సెన్ అండ్ టుబ్రో, కోటక్ బ్యాంక్, నెస్లే ఇండియా, టాటా మోటార్స్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు కూడాలాభాల్లో ముగిశాయి. మరోవైపు మహీంద్రా అండ్ మహీంద్రా అత్యధికంగా 1 శాతానికి పైగా పడిపోయింది. టాటా స్టీల్, ఇన్ఫోసిస్, టైటాన్, బజాజ్ ఫిన్సర్వ్ షేర్లు కూడా నష్టాలను చూశాయి. విస్తృత మార్కెట్లో బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1 శాతానికి పైగా, స్మాల్‌క్యాప్ 2 శాతానికి పైగా లాభపడ్డాయి. రంగాలవారీగా చూస్తే బీఎస్ఈ ఆయిల్ అండ్ గ్యాస్ ఇండెక్స్ 2 శాతానికి పైగా పెరిగింది. పవర్, హెల్త్ కేర్, ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండెక్స్ లు లాభపడ్డాయి. మరోవైపు బీఎస్ఈ కన్స్యూమర్ డ్యూరబుల్స్ ఇండెక్స్ 0.8 శాతం, మెటల్ ఇండెక్స్ 0.4 శాతం నష్టపోయాయి.



# ఐటం సాంగ్స్‌కి రెడీ

**'దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలి' అనేది సామెత. చిత్ర పరిశ్రమలో ఈ సామెత బాగా వర్తిస్తుంది. ప్రత్యేకించి హీరోయిన్ల విషయంలో.. క్రేజ్ ఉన్నప్పుడే వరుసగా సినిమాలు చేసి, అటు ప్రేక్షకుల్ని అలరించడంతో పాటు ఇటు బ్యాంక్ బ్యాలెన్స్‌లు పెంచుకోవాలి. ఇందుకు కేవలం హీరోయిన్ పాత్రలకే పరిమితం కాకుండా ట్రెండ్‌కి తగ్గట్టుగా కెరీర్‌ని మలచుకుంటూ స్పెషల్ సాంగ్స్‌కి కూడా సై అంటున్నారు పలువురు కథానాయికలు. పైగా ప్రత్యేక పాటల్లో నటించే వారికి పారితోషికం కూడా భారీగా ఇస్తుండటంతో స్పెషల్ సాంగ్స్‌లో నర్తించేందుకు హీరోయిన్లు ఏమాత్రం వెనకడుగు వేయడం లేదు. ప్రస్తుతం పూజా హెగ్డే, శ్రియ, నేహా శెట్టి, కేతికా శర్మ, రెబా మోనికా జాన్, చంద్రికా రవి వంటి హీరోయిన్లు స్పెషల్ సాంగ్స్‌లో నటిస్తున్నారు. ఆ వివరాలేంటో చూద్దాం.**

### రాబిన్‌హుడ్

శ్రీలీల హీరోయిన్‌గా నటించారు. ఈ సినిమాలో 'అది దా సర్‌ప్రైజ్...' అంటూ సాగే ప్రత్యేక పాటలో కేతికా శర్మ సందడి చేశారు. జీవీ ప్రకాశ్‌కుమార్ సంగీతం అందించిన ఈ పాటని ఇటీవలే విడుదల చేశారు. చంద్రబోస్ సాహిత్యం అందించిన ఈ పాటని నీతి మోహన్, అనురాగ్ కులకర్ణి పాడగా, శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ చేశారు. మైత్రీ మూవీ మేకర్స్‌పై నవీన్ ఎర్నేని, యలమంచిలి రవిశంకర్ నిర్మించిన ఈ సినిమా ఈ నెల 28న విడుదలవుతోంది.

**రెట్రోకి హైలైట్**

'ఇష్టం' (2001) సినిమాతో హీరోయిన్‌గా పరిచయమయ్యారు శ్రియా శరణ్. చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటేశ్, ప్రభాస్, పవన్ కల్యాణ్, మహేశ్‌బాబు, ఎన్టీఆర్... ఇలా పలువురు హీరోలకి జోడీగా నటించి, స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగారు శ్రియ. ప్రస్తుతం హీరోయిన్‌గా అవకాశాలు తగ్గడంతో క్యారెక్టర్ ఆర్టిస్ట్, స్పెషల్ సాంగ్స్‌పై దృష్టి పెట్టారు శ్రియ. ప్రత్యేక పాటల్లో నర్తించడం ఆమెకు కొత్త కాదు. రామ్‌ని హీరోగా, ఇలియానాని హీరోయిన్‌గా పరిచయం చేస్తూ వైవీఎస్ చౌదరి తెరకెక్కించిన 'దేవదాసు' (2006) సినిమాలో తొలిసారి ప్రత్యేక పాటలో చిందేశారు శ్రియ. ఆ తర్వాత ప్రభాస్ హీరోగా నటించిన 'మున్నా' (2007), వెంకటేశ్ కథానాయకుడిగా నటించిన 'తులసి' (2007), పవన్ కల్యాణ్ హీరోగా చేసిన 'పులి', సందీప్ కిషన్, సాయిదుర్గా తేజ్ నటించిన 'నక్షత్రం' (2017) వంటి తెలుగు సినిమాలతో పాటు పలు తమిళ, హిందీ చిత్రాల్లో స్పెషల్ సాంగ్స్ చేసిన శ్రియ తాజాగా 'రెట్రో' సినిమాలో ప్రత్యేక పాటలో సందడి చేయనున్నారు. కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాలో సూర్యకి జంటగా పూజా హెగ్డే నటించారు. సంతోష్ నారాయణన్ సంగీతం అందించిన ఈ మూవీలో ఓ స్పెషల్ సాంగ్‌లో సూర్యతో కాలు కదిపారు శ్రియ. గోవాలో ప్రత్యేకంగా వేసిన సెట్స్‌లో సూర్య, శ్రియలపై ఈ పాట చిత్రీకరించారు మేకర్స్. సూర్య, జ్యోతిక, కార్తికేయ సంతానం నిర్మించిన ఈ మూవీ మే 1న విడుదల కానుంది. ఈ మూవీ తెలుగు రాష్ట్రాల థియేట్రికల్ రైట్స్‌ను సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ సొంతం చేసుకుంది.

**ముచ్చటగా మూడోసారి**

నాగచైతన్య హీరోగా నటించిన 'ఒక లైలా కోసం' (2014) సినిమాతో తెలుగులో ఎంట్రీ ఇచ్చారు పూజా హెగ్డే. ప్రభాస్, మహేశ్‌బాబు, అల్లు అర్జున్, ఎన్టీఆర్, రామ్‌చరణ్, వరుణ్ తేజ్, బెల్లంకొండ సాయి శ్రీనివాస్, అఖిల్ వంటి హీరోలకి జోడీగా నటించి, తెలుగులో ఓ వెలుగు వెలిగిన ఆమె ప్రస్తుతం తమిళ, హిందీ చిత్రాలతో బిజీగా ఉన్నారు. ఓ వైపు హీరోయిన్‌గా నటిస్తున్న ఈ బ్యూటీ రజనీకాంత్ హీరోగా నటిస్తున్న 'కూలీ' సినిమాలో ఓ ప్రత్యేక పాటలో నర్తించారు. రామ్‌చరణ్ హీరోగా నటించిన 'రంగస్థలం' (2018) సినిమాలోని 'జిల్ జిల్ జిగేల్ రాణి...' పూజా చేసిన తొలి స్పెషల్ సాంగ్. ఈ పాటలో రామ్‌చరణ్, పూజా హెగ్డే మాస్ డ్యాన్సులకు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఆ తర్వాత 'ఎఫ్ 3' (2022) సినిమాలో 'అధ్యక్షా... లైఫ్ అంటే మినిమం ఇట్టా ఉండాలా...' అనే సాంగ్‌లో రెండోసారి చిందేసిన పూజ ముచ్చటగా మూడోసారి 'కూలీ'లో ఓ స్పెషల్ సాంగ్ చేశారు. రజనీకాంత్ హీరోగా లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొదిన చిత్రం 'కూలీ'. అనిరు□ధ్ రవిచందర్ సంగీతం అందించిన ఈ మూవీలోని ప్రత్యేక పాట చాలా వెరీ వెరీ స్పెషల్‌గా ఉంటుందట. ఈ చిత్రంలో నాగార్జున, ఉపేంద్ర, సత్యరాజ్, శ్రుతీహాసన్ ప్రధాన పాత్రల్లో నటించారు. సన్ పిక్చర్స్ సంస్థ నిర్మించిన 'కూలీ' నిర్మాణానంతర పనులు జరుగుతున్నాయి. ఈ సినిమా విడుదల తేదీని చిత్రబృందం ప్రకటించలేదు.

**అది దా సర్‌ప్రైజ్**

అది దా సర్‌ప్రైజ్ అంటున్నారు కేతికా శర్మ. ఆకాశ్ పూరి హీరోగా నటించిన 'రొమాంటిక్' సినిమాతో తెలుగు చిత్ర పరిశ్రమకు హీరోయిన్‌గా పరిచయమయ్యారు కేతిక. 2021 అక్టోబరు 21న విడుదలైన ఈ మూవీలో ఈ అమ్మడు అందాలకు కుర్రకారు ఫిదా అయ్యారు. ఆ తర్వాత 'లక్ష్య, రంగరంగ వైభవంగా, బ్రో' వంటి చిత్రాలతో ప్రేక్షకులను అలరించిన కేతికా శర్మ తొలిసారి 'రాబిన్‌హుడ్' సినిమాలో స్పెషల్ సాంగ్ చేశారు. 'భీష్మ' (2020) వంటి హిట్ మూవీ తర్వాత హీరో నితిన్, డైరెక్టర్ వెంకీ కుడుముల కాంబినేషన్‌లో రూపొదిన ద్వితీయ చిత్రం

**నా ముద్దుపేరు స్వాతి రెడ్డి**

శ్రీవిష్ణు హీరోగా నటించిన 'సామజవర గమన' (2023) సినిమాతో టాలీవుడ్‌లో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చారు రెబా మోనికా జాన్. ఆ సినిమా సూపర్ హిట్ అవడంతో ఈ బ్యూటీ క్రేజ్ ఓ రేంజ్‌కి వెళ్లింది. ప్రస్తుతం ఆమె 'మృత్యుంజయ్' మూవీలో శ్రీవిష్ణుతో రెండోసారి జోడీగా నటిస్తున్నారు. ఓ వైపు హీరోయిన్‌గా నటిస్తున్న ఈ బ్యూటీ మరోవైపు 'మ్యాడ్ స్క్వేర్' సినిమాలో స్పెషల్ సాంగ్ చేశారు. సంగీత్ శోభన్, నార్నె నితిన్, రామ్ నితిన్ హీరోలుగా నటించిన చిత్రం 'మ్యాడ్ స్క్వేర్'. కల్యాణ్ శంకర్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో ప్రియాంకా జవాల్కర్, మురళీధర్ గౌడ్, డైరెక్టర్ కేవీ అనుదీప్ కీలక పాత్రలు పోషించారు. 'మ్యాడ్'కి (2023) సీక్వెల్‌గా రూపొదిన 'మ్యాడ్ స్క్వేర్'లో రెబా మోనికా జాన్ ప్రత్యేక గీతంలో సందడి చేయనున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించారు. 'నా ముద్దుపేరు పెట్టుకున్న స్వాతి రెడ్డి... నే ముట్టుకుంటే భగ్గుమంది పచ్చ ఎండుగడ్డి...' అంటూ సాగే ఈ పాటలో హుషారైన స్టెప్పులు వేశారు రెబా. సురేష్ గంగుల సాహిత్యం అందించిన ఈ పాటని స్వాతి రెడ్డి, భీమ్స్ ఆలపించారు. సూర్యదేవర నాగవంశీ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్స్‌పై హారిక సూర్యదేవర, సాయి సౌజన్య నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 28న రిలీజ్ కానుంది.

**మొదటి సారి...**

ఆకాశ్ పూరి హీరోగా పూరి జగన్నాథ్ దర్శకత్వం వహించిన 'మెహబూబా' (2018) సినిమా ద్వారా హీరోయిన్‌గా తెలుగుకి పరిచయం అయ్యారు కన్నడ బ్యూటీ నేహా శెట్టి. ఆ సినిమా తర్వాత 'గల్లీ రౌడీ, డీజే టిల్లు, బెదురులంక 2012, రూల్స్ రంజన్, గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' వంటి సినిమాల్లో నటించి, మెప్పించారామె. సిద్ధు జొన్నలగడ్డకి జోడీగా నటించిన 'డీజే టిల్లు' (2022) సినిమాలో రాధిక పాత్రతో కుర్రకారు మనసులు దోచేశారీ బ్యూటీ. ఈ మూవీలో ఆమె నటన, గ్లామర్‌కి ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఇదిలా ఉంటే నేహా శెట్టి తొలిసారి ఓ ప్రత్యేక పాటలో చిందేశారు. పవన్ కల్యాణ్ హీరోగా 'సాహో' మూవీ ఫేమ్ సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'ఓజీ' (ఒరిజినల్ గ్యాంగ్‌స్టర్). డీవీవీ దానయ్య నిర్మిస్తున్న ఈ సినిమాలో ప్రియాంకా మోహన్, శ్రియా రెడ్డి హీరోయిన్లుగా నటిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమాలో ఓ స్పెషల్ సాంగ్ ఉందట.

## క్రీడా వార్తలు | SPORTS NEWS

# సాహసోపేత నిర్ణయాలు

## టైటాన్స్ ఈసారి విజృంభిస్తుందా?

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (IPL) లోకి అడుగు పెట్టిన తొలి సీజన్లోనే (2022)లో టైటిల్ సాధించి తనదైన ముద్రవేసింది గుజరాత్ టైటాన్స్ (Gujarat Titans). ఆ తర్వాత సీజన్లో మళ్ళీ ఫైనల్లోకి ప్రవేశించింది. కానీ టైటిల్ పోరులో చెన్నై సూపర్ కింగ్స్ చేతిలో ఓటమితో రన్నర్ అప్ తో సరిపెట్టుకుంది. అయితే, గతేడాది గుజరాత్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ జట్టుకి స్ఫూర్తిదాయకంగా నిలిచి ముందుండి నడిపించిన భారత్ అల్ రౌండర్, జట్టు కెప్టెన్ హార్దిక్ పాండ్యాను ముంబై ఇండియన్స్‌కు బదిలీ అయ్యాడు. ఈ మార్పుతో భారత్ యువ ఓపెనర్ శుబ్‌మన్ గిల్ (Shubman Gill)కు కెప్టెన్‌గా పగ్గాలు అప్పగించారు. కానీ గత సీజన్ గుజరాత్‌కి పెద్దగా కలిసిరాలేదు.



**గుజరాత్ టైటాన్స్ జట్టులో ప్రధాన ఆటగాళ్లు**

కేవలం 5 విజయాలు, 7 ఓటములతో గుజరాత్ 8వ స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. దీనితో కొత్త సీజన్ కోసం గుజరాత్ కొన్ని సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంది. భారత్ సీనియర్ పేసర్ మహమ్మద్ షమీ, నూర్ అహ్మద్, దక్షిణాఫ్రికాకి చెందిన డేవిడ్ మిల్లర్ వంటి సీనియర్ ఆటగాళ్ళని పక్కకు పెట్టాలని నిర్ణయించారు. ఇందుకు బదులుగా కొత్త తరహా జట్టుని నిర్మించాలని నిర్ణయించారు. ప్రపంచ క్రికెట్‌లో నిలకడగా రాణిస్తున్న ఆటగాళ్ల కోసం పెద్ద మొత్తంలో ఖర్చు చేయాలని నిర్ణయించుకుంది. మాజీ ఆరెంజ్ క్యాప్ విజేత జోస్ బట్లర్, దక్షిణాఫ్రికా పేస్ స్పియర్‌హెడ్ కగిసో రబాడను దక్కించుకోవడానికి గుజరాత్ పెద్ద మొత్తంలో ఖర్చు చేసింది. ఛాంపియన్స్ ట్రోఫీ లో తన వీరోచిత ప్రదర్శనలతో అందరినీ ఆశ్చర్యపరిచిన గ్లెన్ ఫిలిప్స్‌ను కూడా తీసుకున్నారు.

**వేలంలో గుజరాత్ ఎలా రాణించింది?**

ఐపీఎల్ 2025 మెగా వేలంలో గుజరాత్ చాలా సమయస్ఫూర్తితో వ్యవహరించింది. గిల్, రాహుల్ తెవాటియా, సాయి సుదర్శన్ మరియు షారుఖ్ ఖాన్‌లతో పాటు రషీద్ ఖాన్‌ను వేలానికి ముందు రెటైన్ చేసింది. వేలంలో ఇంగ్లాండ్ కెప్టెన్ జోస్ బట్లర్‌ని రూ 15.75 కోట్లు కు కనుగోలు చేసారు. ఇంకా భారత్ పేసర్ మహమ్మద్ సిరాజ్ ( (రూ12.25 కోట్లు), రబాడ (రూ 10.75 కోట్లు) మరియు ప్రసిధ్ కృష్ణ (రూ 9.5 కోట్లు) ముగ్గురితో పేస్ బౌలింగ్ ని బలోపేతం చేశారు. గత సీజన్‌లో వారికి సమస్యగా ఉన్న రంగాల కోసం భారీగా ఖర్చు చేశారు. ఇక మిల్లర్ స్థానంలో జిటి ఫిలిప్స్ మరియు షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్‌లను జట్టులోకి తీసుకువచ్చారు

**శుబ్‌మన్ గిల్**

ఒకప్పుడు భారత టీ20ఐ జట్టులో ప్రధాన ఆటగాళ్లలో ఒకడైన గిల్ ఇప్పుడు మునుపటి రీతిలో రాణించలేక పోతున్నాడన్నది వాస్తవం. 2023 ఐపీఎల్ లో చెలరేగిపోయిన గిల్ దాదాపు 900 పరుగులు సాధించాడు. గత సీజన్‌ను ఆశాజనకంగా ప్రారంభించినప్పటికీ ఆ తర్వాత అతని ఫామ్ తగ్గింది . 2024లో తన మొదటి ఆరు మ్యాచ్‌ల్లో 151.78 స్ట్రైక్ రేట్‌తో 255 పరుగులు చేశాడు, కానీ ఆ తర్వాత 147.40 సగటుతో 426 పరుగులు చేశాడు. ఈ సీజన్లో గిల్ మళ్ళీ మునుపటి ఫామ్ ని ప్రదర్శించాలని, జట్టుని విజయ బాటలో నడిపించాలని కృత నిశ్చయంతో ఉన్నాడు.

**జోస్ బట్లర్**

జట్టులో అత్యంత ఖరీదైన ఆటగాడు కావడంతో, బట్లర్ పై అందరి దృష్టి ఉంటుందనడంలో సందేహం లేదు. 2022 ఐపిఎల్ లో ఏకంగా 863 పరుగులు చేసిన తర్వాత, బట్లర్ 2023 మరియు 2024 సీజన్లలో 400 కి మించి పరుగులు చేయలేకపోయాడు. అయితే గత సంవత్సరం ఈడెన్ గార్డెన్స్‌లో కోల్కతా పై జరిగిన ఫైనల్లో 224 పరుగుల లక్ష్యం సాధించడంలో బట్లర్ చేసిన సెంచరీ లీగ్‌లో అత్యంత ప్రజాదరణ పొందిన ఇన్నింగ్స్‌లలో ఒకటిగా నిలిచింది. బట్లర్ ఈ సీజన్‌లో గిల్ తో కలిసి గుజరాత్ ఇన్నింగ్స్ ప్రారంభించే అవకాశముంది. లేదా గత సీజన్‌లో లేని ఫైర్‌పవర్‌ను అందించడానికి 3వ స్థానంలోకి వస్తాడని భావిస్తున్నారు. అదనంగా అతన్ని స్టంప్స్ వెనుక కూడా చూడవచ్చు.

**రషీద్ ఖాన్**

గాయం నుంచి ఇప్పుడు పూర్తిగా కోలుకున్న ఆఫ్ఘన్ స్పిన్నర్ రషీద్ ఖాన్ మరోసారి గుజరాత్‌కు ట్రంప్ కార్డ్ గా భావించవచ్చు. గత సీజన్‌లో, రషీద్ శస్త్రచికిత్స నుండి కోలుకుంటున్నందున తన పూర్తి స్థాయిలో ఆడలేక పోయాడు. ఈసారి మాత్రం గుజరాత్ టైటిల్ సాధించాలన్న ఆశయాన్ని సాధించడంలో రషీద్ పెద్ద పాత్ర పోషిస్తాడని భావిస్తున్నారు.

**కగిసో రబాడ**

పంజాబ్ కింగ్స్ తరుపున ఆది కాస్త నిరాశబరిచిన కగిసో రబాడ ఇప్పుడు గుజరాత్ జట్టులో చేరడంతో కోచ్ ఆశిష్ నెహ్రా ఆధ్వర్యంలో మళ్ళీ పుంజుకోగలడని భావిస్తున్నారు.

**మహ్మద్ సిరాజ్**

ఇటీవలి కాలంలో పెద్దగా రాణించలేక పోతున్న హైదరాబాద్ పేసర్ మొహమ్మద్ సిరాజ్ కి మళ్ళీ మునుపటి వైభవం సాధించడానికి ఐపీఎల్ మంచి అవకాశం కల్పిస్తోంది. భారత్ ఛాంపియన్స్ ట్రోఫీ జట్టు లో స్థానం పొందలేకపోయిన సిరాజ్ తన విమర్శకులను సమాధానము చెప్పాలని, తన కెరీర్‌ను తిరిగి ట్రాక్‌లోకి తీసుకురావాలని పట్టుదలతో ఉన్నాడు.

**గుజరాత్ టైటాన్స్ జట్టు**

రషీద్ ఖాన్, శుబ్మాన్ గిల్, సాయి సుదర్శన్, రాహుల్ తెవాటియా, షారుఖ్ ఖాన్, కగిసో రబాడ, జోస్ బట్లర్. మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, నిషాంత్ సింధు, మహిపాల్ లోమ్రోర్, కుమార్ కుషాగ్ర, అనుజ్ రావత్, మానవ్ సుతార్, వాషింగ్టన్ సుందర్, జెరాల్డ్ కోట్జీ, అర్షద్ ఖాన్, గుర్నూర్ బ్రార్, షెర్ఫాన్ రూథర్‌ఫోర్డ్, సాయి కిషోర్, ఇషాంత్ శర్మ, జయంత్ యాదవ్, గ్లెన్ ఫిలిప్స్, కరీం జనత్, కుల్వంత్ ఖేజ్రోలియా.

# మెగా వేలంలో ఎవరూ పట్టించుకోలేదు

## అయినా ఐపీఎల్‌ను వదలని కేన్ మామ

ఐపీఎల్ 2025 మెగా వేలంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ మాజీ కెప్టెన్ కేన్ విలియమ్సన్‌ను ఎవరూ పట్టించుకోని విషయం తెలిసిందే. 34 ఏళ్ల కేన్ మామ నిదానంగా ఆడతాడన్న కారణంగా ఐపీఎల్ ఫ్రాంచైజీలు అతన్ని చిన్న చూపు చూశాయి. ఆటగాడిగా ఎంపిక కాకపోయినా ఏ మాత్రం నిరాశ చెందని విలియమ్సన్.. ఐపీఎల్‌లో కొత్త అవతారంలో దర్శనమివ్వబోతున్నాడు. రేపటి నుంచి ప్రారంభం కాబోయే ఐపీఎల్ 18వ ఎడిషన్‌లో కేన్ కామెంటేటర్‌గా వ్యవహరించనున్నాడు. స్టార్లతో నిండిన కామెంటేటర్ల ప్యానెల్‌ను ఐపీఎల్ ఇవాళ (మార్చి 21) విడుదల చేసింది. ఇందులో కేన్‌తో పాటు హర్ష భోగ్లే, రవిశాస్త్రి, సునీల్ గవాస్కర్, ఇయాన్ బిషప్, నవజ్యోత్ సింగ్ సిద్ధూ లాంటి ప్రముఖ వ్యాఖ్యాతల పేర్లు ఉన్నాయి. ఈ ఐపీఎల్ సీజన్‌తో కామెంటేటర్‌గా అరంగేట్రం చేస్తున్న కేన్ మామ నేషనల్ ఫీడ్‌ను అందిస్తాడు. ఐపీఎల్ విడుదల చేసిన వ్యాఖ్యాతల జాబితాలో రెండు విభాగాలు ఉన్నాయి. ఒకటి నేషనల్ ఫీడ్ కాగా.. రెండోది వరల్డ్ ఫీడ్. నేషనల్ ఫీడ్‌లో దేశీయ వ్యాఖ్యాతలతో పాటు విదేశీ వ్యాఖ్యాతలు ఉండగా.. వరల్డ్ ఫీడ్‌లో ఎక్కువ శాతం విదేశీ వ్యాఖ్యాతలే ఉన్నారు.



**ఐపీఎల్ జాతీయ ఫీడ్ వ్యాఖ్యాతల జాబితా..**

సునీల్ గవాస్కర్, నవజ్యోత్ సింగ్ సిద్ధూ, ఆకాశ్ చోప్రా, సంజయ్ మంజ్రేకర్, మైకేల్ క్లార్క్, మాథ్యూ హేడెన్, మార్క్ బౌచర్, ఆర్పీ సింగ్, షేన్ వాట్సన్, సంజయ్ బంగర్, వరుణ్ ఆరోన్, ప్రజ్ఞాన్ ఓజా, అజయ్ జడేజా, వీరేంద్ర సెహ్వాగ్, హర్భజన్ సింగ్, శిఖర్ ధావన్, అనిల్ కుంబ్లే, సురేశ్ రైనా, కేన్ విలియమ్సన్, ఏబీ డివిలియర్స్, ఆరోన్ ఫించ్, రాబిన్ ఉతప్ప, అంబటి రాయుడు, మహ్మద్ కైఫ్, పీయూష్ చావ్లా.

**ఐపీఎల్ ప్రపంచ ఫీడ్ వ్యాఖ్యాతల జాబితా..**

ఇయాన్ మోర్గాన్, గ్రేమ్ స్వాన్, హర్ష భోగ్లే, సైమన్ డౌల్, ఎంపుమలెలో ఎంబాంగ్వా, నిక్ నైట్, డానీ మారిసన్, ఇయాన్ బిషప్, అలన్ విల్కిన్స్, డారెన్ గంగా, కేటీ మార్టిన్, నటాలీ జర్మానోస్, రవిశాస్త్రి, సునీల్ గవాస్కర్, మాథ్యూ హేడెన్, దీప్దాస్ గుప్తా, షేన్ వాట్సన్, మైకేల్ క్లార్క్, ఆరోన్ ఫించ్, వరుణ్ ఆరోన్, అంజుమ్ చోప్రా, డబ్ల్యూవీ రామన్, మురళీ కార్తీక్. కాగా, 79 మ్యాచ్‌ల ఐపీఎల్ అనుభవం ఉండటంతో అంతర్జాతీయ స్థాయిలో అన్ని ఫార్మాట్లలో విశేషంగా రాణిస్తున్న కేన్ విలియమ్సన్‌ను గతేడాది జరిగిన ఐపీఎల్ 2025 మెగా వేలంలో ఏ ఫ్రాంచైజీ పట్టించుకోకపోవడం బాధాకరం. కేన్ మామను గత సీజన్‌లో ఆడిన గుజరాత్ టైటాన్స్ సహా అతని మాజీ ఫ్రాంచైజీ సన్‌రైజర్స్ హైదరాబాద్ కూడా లైట్‌గా తీసుకుంది. అంతర్జాతీయ వేదికపై కేన్ తన సొంత జట్టు న్యూజిలాండ్‌కు ఆడుతుండటంతో పాటు సౌతాఫ్రికా టీ20 లీగ్‌లో డర్బన్ సూపర్ జెయింట్స్‌కు.. ద హండ్రెడ్ లీగ్‌లో లండన్ స్పిరిట్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. ఇదిలా ఉంటే, ఐపీఎల్ 2025 సీజన్ రేపటి నుంచి ప్రారంభం కానుంది. సీజన్ తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్స్ కేకేఆర్ ఆర్సీబీతో తలపడనుంది. ఈ మ్యాచ్ కేకేఆర్ సొంత మైదానమైన ఈడెన్ గార్డెన్స్‌లో జరుగనుంది.

# తొలి రెండు మ్యాచ్‌ల్లో డకౌట్లు..

## కట్ చేస్తే టీ20ల్లో ఫాస్టెస్ట్ సెంచరీ.. పాక్ ప్లేయర్ సంచలనం

పాకిస్తాన్ యువ ఓపెనర్ హసన్ నవాజ్ సంచలన ప్రదర్శనతో వార్తల్లో నిలిచాడు. న్యూజిలాండ్‌తో ఇవాళ (మార్చి 21) జరిగిన టీ20లో 44 బంతుల్లోనే శతక్కొట్టి.. పొట్టి ఫార్మాట్‌లో పాక్ తరఫున వేగవంతమైన సెంచరీ చేసిన ఆటగాడిగా రికార్డు నెలకొల్పాడు. నవాజ్ అంతర్జాతీయ క్రికెట్‌లో తన మూడో మ్యాచ్‌లోనే ఈ ఘనత సాధించడం విశేషం. కెరీర్‌లో తొలి రెండు మ్యాచ్‌ల్లో ఖాతా కూడా తెరవలేకపోయిన నవాజ్.. మూడో మ్యాచ్‌లో ఏకంగా సెంచరీ చేసి తన జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు. ఈ సెంచరీతో నవాజ్ పలు రికార్డులు తన ఖాతాలో వేసుకున్నాడు.

**టీ20ల్లో ఫాస్టెస్ట్ సెంచరీ**

ఈ మ్యాచ్‌లో నవాజ్ చేసిన సెంచరీ (44 బంతుల్లో) పాక్ తరఫున టీ20ల్లో ఫాస్టెస్ట్ సెంచరీ. గతంలో



ఈ రికార్డు పాక్ మాజీ కెప్టెన్ బాబర్ ఆజమ్ (49 బంతుల్లో) పేరిట ఉండేది. తాజాగా బాబర్ రికార్డును నవాజ్ బద్దలు కొట్టాడు.

**టీ20ల్లో పాక్ తరఫున ఫాస్టెస్ట్ సెంచరీలు**

హసన్ నవాజ్ 44 బంతులు, బాబర్ ఆజమ్ 49, బాబర్ ఆజమ్ 58, అహ్మద్ షెహజాద్ 58, బాబర్ ఆజమ్ 62,మహ్మద్ రిజ్వాన్ 63

**మూడో అత్యధిక వ్యక్తిగత స్కోర్**

ఈ మ్యాచ్‌లో మొత్తంగా 45 బంతులు ఎదుర్కొన్న నవాజ్ 10 ఫోర్లు, 7 సిక్సర్ల సాయంతో 105 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. నవాజ్ చేసిన ఈ స్కోర్ టీ20ల్లో పాక్ తరఫున మూడో అత్యధిక వ్యక్తిగత స్కోర్‌గా రికార్డైంది. టీ20ల్లో పాక్ తరఫున అత్యధిక వ్యక్తిగత స్కోర్ రికార్డు బాబర్ ఆజమ్ పేరిట ఉంది. 2021లో సౌతాఫ్రికాపై బాబర్ 122 పరుగులు చేశాడు. బాబర్ తర్వాత టీ20ల్లో పాక్ తరఫున అత్యధిక వ్యక్తిగత స్కోర్ రికార్డు అహ్మద్ షెహజాద్ పేరిట ఉంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com

## విద్యుత్తు సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలి



**మహబూబాద్, మహా :** డోర్నకల్ మండల పరిధిలోని తోడేళ్ళగూడెం 33/ 11 కెవి విద్యుత్ ఉప కేంద్రాన్ని ఎన్ పి డి సీఎల్ చీఫ్ ఇంజనీర్ రాజు చౌహన్ శుక్రవారం తనిఖీ చేశారు. ఓల్టేజ్ హెచ్చుతగ్గుల గురించి తెలుసుకొని డోర్నకల్ ఏఈ మరియు కురవి ఏడీఈకి వోల్టేజ్ ప్రాబ్లమ్స్ లేకుండా రైతులకు నాణ్యమైన విద్యుత్తు అందించాలని ఆదేశించారు. వేసవికాలంలో యాక్షన్ ప్లాన్లో భాగంగా 11కెవి ముల్కలపల్లి మరియు 11కెవి తోడేళ్లగూడెం రూరల్ ఫీడర్లను వేరు చేయడానికి ఏర్పాటు చేసిన 11 కెవి ములకలపల్లి కొత్త బ్రేకర్ ను ప్రారంభించారు. అందులో భాగంగానే ములకలపల్లి గ్రామంలో సమ్మర్లో ఓవర్ లోడ్ సమస్య తలెత్తకుండా ఏర్పాటు చేసినటువంటి ఐదు సింగిల్ ఫేస్ 25 కేవీఏ ట్రాన్స్ఫార్మర్లను చార్జ్ చేయడం వలన వినియోగదారులు హర్షం వ్యక్తం చేశారు. విద్యుత్ వినియోగదారులు ముఖ్యంగా రైతులతో సమావేశం నిర్వహించి వారికి ఉన్నటువంటి విద్యుత్ సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేలా ఏఈ మరియు ఏడీఈకి సూచనలు అందించారు. రైతులందరూ విద్యుత్ మోటార్లకు తప్పనిసరిగా కెపాసిటర్లు బిగించుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా ఆటో స్టార్టర్లు తొలగించాలని సూచించారు. ములకలపల్లి గ్రామంలోని మహిళా విద్యుత్ వినియోగదారులతో విద్యుత్ సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. డోర్నకల్ సెక్షన్లో పనిచేస్తున్న ఇంజనీర్లకు మరియు విద్యుత్తు సిబ్బందికి విద్యుత్ అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్తు అందించేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ అన్నారు .ఈవేసవిలో వినియోగదారులకు , విద్యుత్ సరఫరా అందించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని , ఎటువంటి అంతరాయాలు ఉండవని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా అధికారి ఎస్ఈ ఆపరేషన్ శ్రీ జె.నరేష్ ,డిఈ ఆపరేషన్ విజయ్,డిఈ సునీత ఎడిఇ ఎ.రమేష్ లు పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



**నేరేడుచర్ల, మహా :** హుజూర్నగర్ నియోజకవర్గం నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో గల పెద్ద మజీద్ లో జనసేన పార్టీ హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి సరికొప్పుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రంజాన్ పవిత్ర మాసంలో ఎంతో నియమ నిష్ఠలతో ఉపవాసం చేస్తున్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ ముస్లింలు ఐక్యతతో సోదర భావంతో కలిసిమెలిసి ముందుకు సాగాలని ఇలాంటి ఇఫ్తార్ వల్ల హిందూ ముస్లిం ల సంబంధ బాంధవ్యాలు మెరుగుపడతాయని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో జనసైనికులు దాసరివాసు నాయుడు. సాయి చరణ్. రాకేష్ నాయుడు, అంజి , మధు కొమ్రాజు, శ్రీను మత పెద్దలు షేక్ ఇబ్రహీం , ఖదీర్, హనిఫ్ ముక్తి సోయంబ , ఖలీం, ఇస్హాక్,ముస్లిం సోదరులు,పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ స్టేడియంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి





**ఉప్పల్, మహా :** ఉప్పల్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం ఆవరణలో వీహెచ్ హనుమంతరావు ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,విహెచ్ హనుమంతరావు మాజీ ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథ్, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, క్రికెట్ హైదరాబాద్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్మోహన్రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ,మంత్రి శ్రీధర్ బాబు,విహెచ్ హనుమంతరావు మాట్లాడుతూ 18 సంవత్సరాలకే ఓటు హక్కు రావాలి అనే చట్టాన్ని తీసుకువచ్చి యువతరానికి స్ఫూర్తిగా నిలిచారు రాజీవ్ గాంధీ అన్నారు, దేశ సమగ్రత గురించి ప్రాణాలు కోల్పోయిన నేత రాజీవ్ గాంధీ అని అన్నారు,తెలంగాణ రాష్ట్రంలో క్రీడాకారులకు టాలెంట్ కు కొదవలేదు, క్రీడాకారులుకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడాకారుల కోసం స్పోర్ట్స్ పాలసీని తీసుకువచ్చింది,క్రీడల్లో మనం మెడల్స్ సాధించాలని దేశ స్థాయిలో ఆడుతున్న సిరాజ్ లాంటి క్రీడాకారులు ఎంతో మందికి ఆదర్శం అన్నారు,రాజీవ్ గాంధీ ముందు తరం కోసం ఆలోచన చేసినా వ్యక్తి,రాబోయే కాలం కాప్యూటర్ కాలం అని చెప్పి ఆలోచన చేసినా మహోన్నత నేత రాజీవ్ గాంధీ,క్రీడాకారులు ముందుకు తీసుకొని పోవాలని ప్రోత్సహం అందించినా నేత,దేశానికి దశ దిశ అందించినా నేత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథ్ తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, క్రికెట్ హైదరాబాద్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్మోహన్రావు విహెచ్ హనుమంతరావు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ కార్యాలయ విధులకు ఆటంకం కలిగించిన విలేకరులపై కేసు నమోదు

**హుజూర్ నగర్, మహా :** మఠంపల్లి తాసిల్దార్ కార్యాలయం నందు కార్యాలయం సిబ్బంది వారి విధులు నిర్వహిస్తుండగా మఠంపల్లి గ్రామానికి చెందిన కాంపాటి సందీప్ అను వ్యక్తి ఎలాంటి అక్రిడేషన్ కార్డు లేకుండా రాజ్ న్యూస్ విలేఖరి ని అని చెప్పి తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది అనుమతి లేకుండా కార్యాలయం లోకి వెళ్లి సిబ్బంది తో దురుసుగా మాట్లాడి వారి విధులకు ఆటంకం కలిగించి ఫోటోలు మరియు వీడియోలు తీసి వాటిని హుజూర్ నగర్ కు చెందిన మరొక విలేఖరి అయిన నిఘా న్యూస్ కు వెంకట్ యాదవ్ అను వ్యక్తి ఆ ఫోటోలను సోషల్ మీడియా లో పెట్టి సిబ్బందిని బెదిరిస్తున్నారు అని మట్టంపల్లి తాసిల్దార్ అయిన శ్రీమతి మంగా పోలీస్ స్టేషన్లో దరకాస్తు ఇవ్వగా కాంపాటి సందీప్ మరియు వెంకట్ యాదవ్ అను ఇరువురిపైన మట్టంపల్లి ఎస్సై పి. బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయుచున్నారు.


## యూకేలో చిరంజీవి

- అభిమానులతో సమావేశం
- మీ ఇళ్లకు రావాలని ఉందంటూ ఆకాంక్ష
- పవన్ ప్రమాణ స్వీకారం రోజు మోదీ ఏమన్నారో వివరించిన మెగాస్టార్

**మహా :** ప్రముఖ నటుడు చిరంజీవి ప్రస్తుతం యూకేలో పర్యటిస్తున్నారు. ఆయనకు నిన్న యూకే పార్లమెంటులో ఘనసన్మానం జరగడం తెలిసిందే. బ్రిడ్జ్ ఇండియా సంస్థ లైఫ్ టైమ్ అచీవ్మెంట్ పురస్కారంతో చిరును గౌరవించింది. తన పర్యటనలో భాగంగా చిరంజీవి అక్కడి అభిమానులతో సమావేశమై ముచ్చటించారు. మీ ఇళ్లకు వచ్చి మీ ఆతిథ్యం స్వీకరించాలని ఉందంటూ కోరికను వ్యక్తం చేశారు. "మీరంతా నా తమ్ముళ్లు, చెల్లెళ్లు. మీరు సాధించే ప్రతి విజయం నా విజయంగానే భావిస్తాను. ఏదో ఒక సందర్భంలో నా సినిమా చూసి స్పందించిన వారే మీరంతా. మీ అభిమానానికి నేను ఎంతో రుణపడి ఉంటాను. మీ ఇళ్లకు వచ్చి మీతో మాట్లాడాలని, మీ చేతి వంట తినాలని ఉంది. అవకాశం వస్తే తప్పకుండా వస్తాను" అని ఈ సందర్భంగా చిరంజీవి అన్నారు. ఇక, ఏపీ మంత్రివర్గం ప్రమాణస్వీకారం సందర్భంగా ప్రధాని మోదీ ఏమన్నారో చిరంజీవి అభిమానులకు వివరించారు. "పవన్ ప్రమాణ స్వీకారం సందర్భంగా ప్రధాని మోదీ నాతో మాట్లాడారు. పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత చిరంజీవి ఆయన్ని ఇంటికి పిలిచి ఆశీర్వదించిన తీరు చూసి కన్నీళ్లు వచ్చాయని, అన్నదమ్ములు ఎలా ఉండాలో చిరంజీవి చూపించారని మోదీ కొనియాడారు" అని చిరంజీవి వివరించారు.

## ప్రజా ప్రతినిధులపై 309 కేసులు

**కేసుల విచారణ పురోగతిపై హైకోర్టులో విచారణ**



**మహా :** ప్రజాప్రతినిధులపై కేసుల విచారణ పురోగతిపై శుక్రవారం తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈ అంశంపై హైకోర్టు ప్రత్యేక ధర్మాసనం విచారించింది. మాజీ ఎంపీ హరిరామజోగయ్య దాఖలు చేసిన ప్రయోప్రయోజన వ్యాజ్యాన్ని కలిపి విచారణ జరిపింది. జగన్పై నమోదైన సీబీఐ, ఈడీ కేసులను వేగంగా విచారించాలని హరిరామజోగయ్య గతంలో ఫిర్యాదు చేశారు. రాష్ట్రంలోని వివిధ కోర్టుల్లో ప్రజాప్రతినిధులపై 309కి పైగా కేసులున్నాయని ఏఏజీ కోర్టుకు తెలిపారు. విచారణలో పురోగతిపై కౌంటర్ దాఖలకు సమయం కోరారు. విచారణ వేగవంతం చేయాలని హైకోర్టు ఆదేశించిందని హరిరామజోగయ్య తరపు న్యాయవాది తెలిపారు. మార్చి 31వరకు ఉన్న కేసుల పురోగతి తెలపాలని ఏఏజీకి ఆదేశించిన ప్రత్యేక ధర్మాసనం.. అందుకు నాలుగు వారాల సమయం ఇచ్చింది.

## నాలుగుసార్లు గెలిచి ఏం లాభం?

- బడ్జెట్ కాపీలు చదివి మాట్లాడాలి.. జిల్లాకు కేటాయింపులు తెలుసుకో గంగులకు కాంగ్రెస్ నేత పురుమల్ల సూచన



**కరీంనగర్, మహా :** రాష్ట్ర బడ్జెట్ పై కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ చేసిన విమర్శలను ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో తిప్పికొడుతూ బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత మరుసటి రోజు సెలవు దినం బడ్జెట్ కాపీలను పూర్తిగా చదివి అవగాహన చేసుకోవడానికేనని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పదేళ్ళ పాలనలో రాష్ట్రం అవినీతి మయంగా మారిందన్న విషయం మరిచిపోవద్దన్నారు. అన్ని రంగాలకు తగిన ప్రాధాన్యతనిస్తూ సీఎం రేవంత్ రెడ్డి నిధులను కేటాయించారని అన్నారు. బడ్జెట్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు నిధులు కేటాయించారని.. కావాలంటే మరోసారి చదువుకోవాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు 2685 కోట్ల కేటాయించారని... శ్రీపాద ఎల్లంపల్లి, ఎస్సారెస్పీ ఫ్లడ్ కెనాల్ కు రూ.548 కోట్లు కేటాయించారని.. ఉమ్మడి జిల్లాకు సంబంధించినవి కావా అని ప్రశ్నించారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ కింద 101 కోట్లు కేటాయించారని... శాతవాహన యూనివర్సిటీకి 35 కోట్లు కేటాయించారని.. ఇవి కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో లేవా అని ఆయన సూటిగా ప్రశ్నించారు. బడ్జెట్ లో రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు విద్య, సాగునీటి ప్రాజెక్టులకు పెద్దపీట వేసిందన్నారు. పెండింగ్ ప్రాజెక్టులను సత్వరమే పూర్తిచేసేందుకు బడ్జెట్లో అధిక నిధులు కేటాయించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని వివరించారు. గత ప్రభుత్వం లక్ష కోట్ల రూపాయలతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు అక్కరకు రాకుండా పోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం దాని మరమ్మత్తుల కోసం 2685 కోట్లు బడ్జెట్లో కేటాయించిన సంగతి తెలుసుకోవాలని ఆయన సూచించారు. ప్రపంచంలోనే అద్భుత ప్రాజెక్టు కట్టామని గొప్పలు చెప్పుకున్న టిఆర్ఎస్ నాయకుల అవినీతి వల్లే కాళేశ్వరం నిరుపయోగంగా మారిందన్నారు. శ్రీపాద ఎల్లంపల్లి రూ.249 కోట్లు, ఎస్సారెస్పీ వరద కాల్వకు రూ.299 కోట్లు కేటాయించిందన్నారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు కేటాయించిన నిధులతో పెండింగ్ లో ఉన్న స్టేజీ 2 పనులు పూర్తయ్యే అవకాశ ముందన్నారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు స్టేజ్ టు ఫేజ్ వన్ పనులు త్వరితగతిన పూర్తిచేసి కరీంనగర్, జగిత్యాల, సిరిసిల్ల జిల్లాల్లో 1.51,400 ఎకరాలకు నీరందించే లక్ష్యంతో ఈ నిధులు కేటాయించారని పురుమల్ల శ్రీనివాస్ వివరించారు. గత సర్కార్ హయాంలో నిధుల్లేక నిర్లక్ష్యానికి గురైన శాతవాహన యూనివర్సిటీకి రాష్ట్ర ప్రభుత్వం రూ.35 కోట్లు కేటాయించిందని...ఇప్పటికే ఈ యూనివర్సిటీకి ఇంజనీరింగ్ కాలేజీ, లా కాలేజీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంజూరు చేశారన్న విషయం తెలుసుకోవాలన్నారు. యూనివర్సిటీ పరిధిలో ఎంఫార్మసీ కోర్సుకు కూడా అనుమతులు లభించాయన్నారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ ప్రాజెక్టు ఈ నెలాఖరుతో ముగియనున్నదని... ఈ ప్రాజెక్టుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ గా 101 కోట్లు కేటాయించిందన్నారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ ప్రాజెక్టు పరిధిలో ఇంకా 14పనులు నిర్మాణంలో ఉన్నందున వాటిని పూర్తి చేసేందుకు ఈ నిధులు వినియోగిస్తారన్నారు. అలాగే స్పోర్ట్స్ స్కూల్ కు 20 కోట్లు కేటాయించారన్నారు. కనీస సౌకర్యాలు లేక అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్న స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థులకు బడ్జెట్ ఊరట నిస్తున్న విషయం తెలియదా అని ఆయన నిలదీశారు.

## ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఎక్కడ సియం గారు ?



బిఆర్ఎస్ నేత రాపోలు నవీన్ కుమార్

**హుజూర్ నగర్, మహా :** నేరేడుచర్ల మండల కేంద్రం జానల్ దీన్న గ్రామ పంచాయతీ పరిదిలో శుక్రవారం నాడు ఉపాధి హామీ కింద పనిచేస్తున్న కూలీల ప్రదేశానికి బిఆర్ యస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ వెళ్లి మాట్లాడుతూ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కోసం రైతు కూలీలు ఎదురుచూస్తున్నారు అని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాల్లో భాగంగా రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఏడాదికి పన్నెండు వేల రూపాయల చొప్పున ఇస్తామని ప్రకటించింది. పథకాన్ని ఆరంభించి నెలలు గడుస్తున్నప్పటికీ ఖాతాల్లో డబ్బులు జమ కాకపోవడంతో రైతు కూలీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించడంలో ఎలాంటి మెలికలు పెట్టకుండా అందరికీ అందించాలని ఎన్నికల సందర్భంగా భూమిలేని కూలీలకు ఆత్మీయ భరోసా కింద సంవత్సరానికి 12 వేల రూపాయలు అందిస్తామని ఇచ్చిన హామీ మేరకు అందరికీ ఆత్మీయ భరోసా అందేలా చర్యలు తీసుకోవాలని, వ్యవసాయం యాంత్రీకరణ అయిన నేపథ్యంలో అనేకమంది వ్యవసాయ కూలీలు గ్రామాల్లో ఉపాధి దొరకక, అలాగే పిల్లల చదువుల నిమిత్తం దగ్గరలో ఉన్న పట్టణ ప్రాంతాలకు వలస వెళ్లి స్లమ్ ఏరియాలో నివసిస్తూ అత్యంత దుర్భర జీవితం గడుపుతూ ఆటో డ్రైవర్లుగా హోటలలో సర్వర్లుగా అపార్ట్మెంట్ల ముందు సెక్యూరిటీ గార్డ్ గా జీవనం వెళ్ళదీస్తున్నారని పట్టణ ప్రాంతంలో ఉపాధి హామీ పథకం లేకపోవడం వల్ల వారికి జాబు కార్డులు లేకుండా పోయాయని, కేవలం జాబ్ కార్డులు ఉన్నవారికి మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలని ప్రభుత్వం సూచాయగా నిర్ణయించినట్లు తెలుస్తోందని దానివల్ల పట్టణ ప్రాంతంలో నివాసం ఉంటున్న వ్యవసాయ కూలీలకు తీరని అన్యాయం జరిగే ప్రమాదం ఉన్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు జీలకర్ర రామస్వామి, మాజీ ఎస్ఎంసి డైరెక్టర్ రామావత్ అశోక్ నాయక్ సోషల్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులు లంకెపల్లి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిరోధానికి కలిసికట్టుగా కృషి చేయాలి

- మత్తు పదార్థాల వినయోగంపై 1908 నెంబర్ కు సమాచారం ఇవ్వండి.. కలెక్టర్ దివాకర టీఎస్



**ములుగు, మహా :** మత్తుపదార్థాలు, మాదకద్రవ్యాల నిరోధానికి ఆయా శాఖల అధికారులు కలిసికట్టుగా కృషి చేయాలని, ఎవరైన మత్తు పదార్థాలు వినియోగిస్తే 1908 నెంబరుకు సమాచారం ఇవ్వాలని, వివరాలు గోప్యంగా ఉంచుతామని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర తన ఛాంబర్ లో జిల్లా స్థాయి మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, రవాణా తదితర అంశాలపై సమావేశంలో చర్చించి, వాటి నియంత్రణకు చేపట్టాల్సిన చర్యల గురించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు అధికారులు సమన్వయంతో మరింత గట్టిగా పని చేయాలని అన్నారు. మాదకద్రవ్యాల వినియోగం, రవాణాపై గట్టి నిఘా పెడుతూ, వాటిని పూర్తి స్థాయిలో అరికట్టేందుకు అంకితభావంతో కృషి చేయాలని హితవు పలికారు. ముఖ్యంగా ఇతర రాష్ట్రం సరిహద్దు మార్గం ద్వారా వీటిని రవాణా చేసే అవకాశాలు ఉన్నందున అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని, తనిఖీ కేంద్రాల వద్ద గట్టి నిఘా ఉంచాలని అన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు ఎక్కడి నుండి జిల్లాకు చేరుతున్నాయి, ఏయే ప్రాంతాల్లో ఎవరు వీటిని విక్రయిస్తున్నారు, ఏ ప్రాంతాలకు జిల్లా మీదుగా రవాణా జరుగుతోంది, స్థానికంగా ఎక్కడైనా గంజాయిని అంతర పంటగా సాగు చేస్తున్నారా అనే వివరాలను పక్కాగా గుర్తిస్తూ, వాటి మూలాలను అడ్డుకోగలిగితే చాలా వరకు మత్తు పదార్థాల వినియోగాన్ని నియంత్రించవచ్చని సూచించారు. ఈ దిశగా పోలీస్, ఎక్సయిజ్, రవాణా తదితర శాఖలు సమన్వయంతో ముందుకెళ్లాలని కలెక్టర్ హితవు పలికారు. ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్, డీసీఆర్బీ డీఎస్పీ కిషోర్ కుమార్, అసిస్టెంట్ కమిషనర్ పోలీస్ (నార్కోటిక్స్) సైదులు, ఎక్సయిజ్, ప్రోబేషన్ అధికారి శ్రీనివాస్, వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, వాణిజ్య పన్నుల శాఖ అధికారి దుగ్నేశ్వర్, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ లక్ష్మన్, బీసి, మైనార్టీ సంక్షేమ శాఖ ల అధికారి రవీందర్, జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి చంద్రకళ, విద్యాశాఖ కోఆర్డినేటర్ సాంబయ్య, ట్రైబల్ వెల్ఫేర్ డి డి పోచం, కలెక్టరేట్ పర్యవేక్షకులు మహేష్ బాబు, నార్కోటిక్ విభాగం ఎస్సై కె.శ్రీకాంత్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలి : కలెక్టర్




జిల్లాలో పండించిన ప్రతీ నాణ్యమైన గింజను ప్రభుత్వ నిబంధనల ప్రకారం పక్కాగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్లో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) సీహెచ్.మహేందర్ జీ తో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు శిక్షణ, అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రబీ(యాసంగి) ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయిలో నిబంధనల ప్రకారం కట్టుదిట్టంగా జరగాలని, జిల్లాలో సుమారు 92,113 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా 145 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రం పరిధిలో ఉన్న రైతుల వివరాలు, రైతులు సాగు చేసిన భూ విస్తీర్ణం వివరాలు, వచ్చే పంట దిగుబడి వివరాలు ముందస్తుగా తెలుసుకోవాలని, షెడ్యూల్ ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వచ్చే విధంగా చూడాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా పూర్తిస్థాయిలో 145 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకొని 17 కంటే తక్కువ తేమ శాతంతో కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలని, ధాన్యం నాణ్యతను వ్యవసాయ విస్తరణ అధికారులు పరిశీలించి ధ్రువీకరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో అవసరమైన మేర ప్యాడీ క్లీనర్ లను ఏర్పాటు చేశామని, ధాన్యాన్ని తప్పనిసరిగా ప్యాడి క్లీనర్లతో శుభ్రం చేసిన తర్వాత మాత్రమే కొనుగోలు చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలోనే రైతులకు ట్రక్ షీట్ అందించాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కటింగ్ విధించడానికి వీలులేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో డిజిటల్ వేయింగ్ యంత్రాలను మాత్రమే వినియోగిస్తున్నామని, వాటి పనితీరును జిల్లా తూనికలు, కొలతల శాఖ అధికారి తనిఖీ చేయాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీల కొరత ఏర్పడితే వెంటనే సమాచారం అందించాలని, సకాలంలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చే గన్ని బ్యాగుల నాణ్యతను ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు పరిశీలించాలని, ఎం.ఎల్.ఎస్ పాయింట్ వద్ద సైతం గని బ్యాగుల నాణ్యత పరిశీలించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

## యూత్ కాంగ్రెస్ నాయకులకు దిశా నిర్దేశం చేసిన

- యాదాద్రి జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్
- సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు కందుకూరి



**మోత్కూర్, మహా:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని ఇటీవల యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపొందిన యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మంగ ప్రవీణ్ మరియు సూర్యాపేట జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, కందుకూరి అంబేద్కర్ రోజుకు ఒక మండలం చొప్పున వెళ్లి ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఆన్లైన్ ఎన్నికల్లో గెలుపొందిన మండల అధ్యక్షులను కలిసి వారికి హితబోధ చేస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపులో కీలక పాత్ర పోషించాలని తెలియజేస్తూ మోత్కూర్ మండలానికి వచ్చిన జిల్లా నాయకులకు మోత్కూర్ మండలంలో పార్టీ స్థితిగతులను వారికి వివరించి తదుపరి వారినీ ఘనంగా సన్మానించి తన కోరిక మేరకు మండలానికి విచ్చేసిన వారికి కృతజ్ఞతలు తెలియజేసిన మోత్కూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఏరసానిపల్లి సందీప్, ఈ కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ నాయకులు కారుపోతుల వెంకన్న గౌడ్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్, నిమ్మల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో భారీ వర్షం

- ఉరుములు, మెరుపులతో జల్లులు
- నగర వాసులకు ఉపశమనం

**హైదరాబాద్, మహా :** గత కొద్దిరోజులుగా ఉక్కపోతలతో ఉక్కిరిబిక్కిరైన హైదరాబాద్ నగరవాసులకు ఊరట కలిగించేలా వాతావరణ మార్పులొచ్చాయి. హైదరాబాద్లో పలుచోట్ల శుక్రవారం రాత్రి భారీ వర్షం కురిసింది. వాతావరణంలో మార్పుల కారణంగా నగరంతో పాటు తెలంగాణలో కొన్ని ప్రాంతాల్లోనూ ఉరుములు, మెరుపులతో వర్షం కురిసింది. హైదరాబాద్ పరిధిలో కూకట్ పల్లి, హైదర్ నగర్, ఆల్విన్ కాలనీ, నిజాంపేట, ప్రగతి నగర్, బాచుపల్లి, మూసాపేట, సికింద్రాబాద్, బోయిన్ పల్లి, తిరుమలగిరి ఏరియాలతో పాటు మరికొన్ని ప్రాంతాల్లోనూ వర్షం పడింది. ఎండలు కొన్నిరోజులుగా దంచి కొడుతున్నాయి. ఉదయం నుంచే భానుడు ప్రతాపం చూపుతున్నారు. దీంతో నగర వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఓ వైపు ఉక్కపోత.. మరోవైపు చెమటతో అవస్థలు పడుతున్నారు. ఇలాంటి సమయంలో హైదరాబాద్లో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. దీంతో నగర వాసులు ఉపశపనం పొందుతున్నారు. పలుచోట్ల చెట్ల కొమ్మలు విరిగి రోడ్లపై పడ్డాయి. కొన్ని ప్రాంతాల్లో డ్రైనేజీలు పొంగి మురుగు నీళ్లు రోడ్లపై పారాయి.

## టెన్త్ పరీక్షా కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ దివాకర



**ములుగు, మహా :** పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కాగా జిల్లాలోని ఆయా కేంద్రాలను జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ పరిశీలించి తనిఖీ చేశారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పకడ్బందీగా నిర్వహించాలని అదికారులను ఆదేశించారు. శుక్రవారం ములుగుని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేసి పరీక్ష జరుగుతున్న సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్షల నిర్వహణ, విద్యార్థులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలను పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో కనీస మౌళిక సదుపాయాల కల్పన గురించి అడిగి తెలుసుకున్నారు. వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్ అనుమతి లేని కారణంగా కలెక్టర్ తన సెల్ ఫోన్ ను వాహనంలోనే ఉంచి వెళ్లారు. పరీక్షా కేంద్రాల్లో సెల్ ఫోన్ తో లోనికి ఎవ్వరిని అనుమతించవద్దని, పరీక్షా విధుల్లో ఉన్న అందరిని, వైద్య శిబిర వైద్య సిబ్బందితో సహా ప్రతి ఒక్కరినీ తనిఖీలు చేసి అనుమతించాలన్నారు.